ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
బుధవారం 13, నవంబర్ 2024 | 16 పేజీలు

## ఇంటింటి కుటుంబ సర్వేను పగడ్బందీగా నిర్వహించాలి



16లో.. కుటుంబసర్వేను పరిశీలించిన ఐటిడిఏ పీవో

# రైతుల పెట్టుబడి, పత్తి సేద్యం...
# వ్యాపారులకు నైవేద్యం.



పత్తి దోపిడిపై ఆగ్రహం వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్.

వ్యవసాయ శాఖ మంత్రి ఉన్నా... రైతుల గోస వినేవారు లేకపాయే...!

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త: రైతుల పెట్టుబడి... రైతు కుటుంబాల సేద్యం,శ్రమ... వ్యాపారులకు నైవేద్యంగా మారింది. ఇది ఖమ్మం జిల్లాలోని పత్తి రైతుల గోడు... పత్తి రైతులను కొందరు వ్యాపారులు దళారుల అవతరమెత్తి దోచుకుంటున్నప్పటికీ అన్నదాతలను ఆదుకునేనాధులే కరువయ్యారు. జిల్లాలో వ్యవసాయశాఖ మంత్రిగా తుమ్మల నాగేశ్వరరావు ఉన్నప్పటికీ పత్తి రైతుల దోపిడీని కట్టడి చేయలేకపోతున్నారు.

2 లో..



# సేవ్ భద్రాద్రి ...
# అంతర్మధనం

వరుస వార్త కథనాలపై సమావేశమైన కమిటీ సభ్యులు

సేవ్‌భద్రాద్రి కమిటీపై వచ్చిన ఆరోపణలపై చర్చ

ఆర్థిక వ్యవహారాలపై ఏకాభిప్రాయానికి రాని కమిటీ సభ్యులు

సాగదీత దోరణిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న భద్రాద్రి వాసులు

భద్రాచలం, ప్రభాతవార్త : ప్రతి సంవత్సరం భద్రాచలం పరిసర ప్రాంతాలపై ప్రకృతి కన్నెర్ర చేస్తూ సంబవించే వరదల నుండి ఆదుకుంటామని, దయాగుణం ఉన్న సభ్యులందరూ సహకరించాలని, భద్రాచలం పట్టణంలోని కొందరు ప్రముఖులు ఒక కమిటీగా ఏర్పడి దానికి "సేవ్ భద్రాద్రి" అనే నామకరణంతో రిజ్ట్రేసేషన్ చేయించారు.



2 లో..

## ఎస్సీ ఎస్టీ కేసుల పరిష్కారంలో
# సత్వర చర్యలు చేపట్టాలి...

నెలరోజుల్లో పరిష్కరించి నివేదికలను అందజేయాలి

మూడు నెలలకు ఒకసారి జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశాలు నిర్వహించాలి

రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య



3లో..

కొత్తగూడెం కలెక్టరేట్, ప్రభాతవార్త : ఎస్సీ ఎస్టీ కేసుల పరిష్కారంలో అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని, నెల రోజుల్లో పరిష్కరించి వాటి నివేదిక అందజేయాలని తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు.

# అసలేం జరుగుతోంది..!!

అనధికారికంగా సబ్‌స్టేషన్ భవనం కూల్చివేత

బయటపడనున్న అసలు సూత్రధారులు

విచారణకు వచ్చిన ఎన్‌పీడీసీఎల్ సీఎండీ.?

వివరాలు బయటికి రానీయకుండా గోప్యంగా ఉంచుతున్న అధికారులు

'వార్తా' కథనంతో కదులుతున్న డొంక...



11లో..

పాల్వంచ, ప్రభాతవార్త: పాల్వంచలోని జెన్కో కాలనీ వద్ద ఉన్న ట్రాన్స్‌కోకు సంబంధించిన సబ్‌స్టేషన్ భవనాలుకూల్చివేతతో పాటు లక్షలు విలువ చేసే స్క్రాబ్ మొత్తం తరలించారన్న విషయాన్ని బట్టబయలు చేస్తూ 'వార్తా' పత్రికలో గత రెండు రోజులుగా వస్తున్న వరుస కథనాలతో ఉన్నతాధికారులు అప్రమత్తమయ్యారు. అసలు భవనం కూల్చివేతకు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని ఉన్నతాధికారులు స్పష్టం చేసిన నేపధ్యంలో ...

2 లో..

# రైతుల పెట్టుబడి, పత్తి సేద్యం... వ్యాపారులకు నైవేద్యం

(మొదటి పేజీ తరువాయి..)

మార్కెటింగ్ శాఖ అధికారులు కొందరూ దళారుల అవతారమెత్తిన వ్యాపారులతో కుమ్మక్కవ్వడంతో పత్తి రైతుల దోపిడీ నానాటికి యథేచ్ఛగా సాగుతోంది. మంగళవారం సాక్షాత్తు జిల్లా కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్ ఖమ్మం పత్తి మార్కెట్ యార్డ్‌ను పరిశీలించిన మీదట పత్తి రైతుల దోపిడీని తన కళ్లారా చూసి చలించిపోయారు. కట్టలు తెంచుకున్న ఆగ్రహంతో అధికారులను తీవ్రస్థాయిలో మందలించారు. మీకు ప్రభుత్వం జీతం ఇస్తోంది, రైతులను దోపిడీ నుంచి కాపాడమని...కానీ దళారులతో కుమ్మకయ్యి రైతులను నిలువునా ముంచడానికి కాదన్నారు. మీ ఉద్యోగాలు ఉడతాయి జాగ్రత్త....రైతులను దోపిడీ చేస్తే, వ్యాపారుల లైసెన్స్‌లను రద్దు చేస్తామని కలెక్టర్ వార్నింగ్ ఇచ్చారు. అలాగే రైతులను దోపిడీ చేస్తున్న వ్యాపారులకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. మనం అందరం ఉండి, ప్రభుత్వం నిర్ణయించిన క్వింటా పత్తి కి మద్దతు ధర రూ.7,521 వ్యాపారుల నుంచి ఇప్పించడానికే. గ్రామీణ మండలానికి చెందిన ఓ రైతు మార్కెట్‌కు పత్తి విక్రయానికి తీసుకురాగా, పత్తిలో తేమ15శాతం ఉందని ఆ రైతుకు వ్యాపారులు క్వింటాకు రూ.6వేలధర మాత్రమే ఖరారు చేశారు. 9 నుంచి 12 శాతంలోపు పత్తిలో తేమ శాతం ఉంటే క్వింటాకు రూ.7,521 మద్దతు ధర చెల్లించాలి. కానీ ఆ రైతుకు పత్తిలో తేమ శాతం అధికంగా ఉంటే, అంతా పెద్ద మొత్తంలో ధర ఎందుకు తగ్గించి కొనుగోలు చేశారని మార్కెటింగ్ శాఖ డిఎంఓ అలీం, సెక్రెటరీ ప్రవీణ్ కుమార్‌లను తీవ్రంగా హెచ్చరించారు.

**– సీసీఐ కేంద్రాలు ఉన్నా నిరుపయోగం –**

జిల్లా వ్యాప్తంగా 2.10 లక్షల ఎకరాలలో పత్తి పంటను రైతులు సాగు చేస్తున్నారు. రైతులకు మద్దతు ధర కల్పించడం కోసమని, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) జిల్లాలో 9 సిసిఐ కేంద్రాలను ఏర్పాటు చేసిన ఫలితం లభించడం లేదు. తేమను సాకుగా చూపుతూ ఒకవైపు వ్యాపారులు మరోవైపు దళారులు అడ్డగోలు ధరలకు కొనుగోలు చేస్తుండటంతో పెట్టుబడి వచ్చే పరిస్థితి లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఖమ్మం మార్కెట్‌కు సరాసరిన రోజుకు 20 నుంచి 30 వేల బస్తాల పత్తిని మార్కెట్లో రైతులు విక్రయించడానికి వస్తున్నారు. వ్యాపారులు మాత్రం కొన్ని బస్తాలకు మాత్రమే ఆన్లైన్ బిడ్డింగ్ ధరకు కొనుగోలు చేసి, 90 శాతం పత్తి బస్తాలను రూ.4 వేల నుంచి రూ.6వేలలోపు కొనుగోలు చేస్తున్నారు. మరో వైపు సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికీ తేమ శాతం పేరుతో కొర్రీలు పెట్టడంతో, రైతులు అక్కడికి వెళ్ళడానికి ఇష్టపడటం లేదు. గత ఏడాది పత్తికి మార్కెట్‌లో క్వింటాకు గరిష్టంగా రూ.13వేల వరకు ధర పలికింది. ఈ ఏడాది పత్తికి కనీస మద్దతు ధర లక్ష్యంతో రైతులు పత్తి సాగుపై అధికంగా మొగ్గు చూపారు. అకాల వర్షాలు, వాతావరణంలో తేమశాతం అధికంగా ఉండటం, పత్తికి తెగుళ్ల సోకడంతో పాటు తీవ్రంగా నష్టపోయారు. ఎకరానికి 3 నుంచి 4 క్వింటాలకు మించి దిగుబడి రావడం లేదు. దీంతో ఒకవైపు దిగుబడి తగ్గడం, మరోవైపు మార్కెట్లో పత్తికి రేటు లేకపోవడంతో జిల్లాలోని పత్తి రైతులు కన్నీంటి పర్యంతం చెందుతున్నారు. పరిస్థితిని గమనించిన జిల్లా కలెక్టర్ పత్తి మార్కెట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి, రైతులను దోచుకుంటున్న దళారులు, వ్యాపారులపై కన్నెర్ర చేయడంతో పాటు చర్యలకు సిద్ధమవ్వడంతో రైతులను దోచుకుంటున్న వ్యాపారులు, అధికారులలో అలజడి స్టార్టయ్యింది.

# సేవ్ భద్రాద్రి ... అంతర్మధనం







(మొదటి పేజీ తరువాయి..)

ఇట్టి సంస్థ ద్వారా సేకరించిన సుమారు రూ.40లక్షలనిధులకు చట్టనిబద్ధత చూపించలేదని, ఆ నిధులను ఎటువంటి గోదావరి వరద బాదితులకు ఉపయోగించలేదని ప్రజల నుండి పెల్లుబుక్కుతున్న ఆరోపణలపై వార్త పత్రిక వరుస కథనాలు ప్రచురించిన సంగతి పాఠకులకు విధితమే. అయితే ఇట్టి కథనాలు వెలువడి సుమారు 9 రోజుల తరువాత సోమవారం భద్రాద్రి సేవ్ కమిటీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్ అధ్యక్షతన వారి ఇంటి వద్ద కమిటీ సభ్యులందరూ సమావేశం నిర్వహించినట్లు సమాచారం.

**సేవ్ భద్రాద్రి ... అంతర్మధనం**

సేవ్ భద్రాద్రి సంస్థ ద్వారా వసూలు చేసిన విరాళాలు సుమారు రూ.40లక్షల నగదును ఏ విదంగా వినియోగిద్దాం ... వార్త కథనాల్లో వచ్చిన ఆరోపణలకు ఏ విధంగా సమాధానం చెపుదాం ... ప్రజలలో ఉన్న ఆరోపణలను ఏ విధంగా నివృత్తి చేద్దాం ... సంస్థ విధి నిర్వహణ ముందుకు తీసుకెళ్దామా ..? లేక ఆపేద్దామా ..? అనే అనేక అంశాలపై కమిటీ సభ్యులు సూచనలు, సలహాలతో “సేవ్ భద్రాద్రి” సభ్యులు అంతర్మధనంలో పడినట్లు సమాచారం.

**ఆర్థిక వ్యవహారాలపై ఏకాభిప్రాయానికి రాని కమిటీ సభ్యులు**

సేవ్ భద్రాద్రి సంస్థ సేకరించిన విరాళాలను బహిర్గతం చేయకుండా ఎటువంటి అకౌంటుబులిటీ చూపించకుండా వ్యక్తిగతంగా ఇద్దరు, ముగ్గురు సభ్యుల వద్ద నగదు ఉండడంపై కమిటీ సభ్యుల్లో ఏకాభిప్రాయం లేనట్లు తేటతెల్లమవుతుంది. సేవ్ భద్రాద్రి కమిటీకు సంబంధించిన ఒక సభ్యుడు అధ్యక్షుడి సలహా మేరకు ప్రభాతవార్తతో అనేక అంశాలను చర్చించారు. అందులో ముఖ్యంగా సేవ్ భద్రాద్రి సంస్థ ద్వారా సేకరించిన విరాళాలు రాబోయే 10 నుంచి 15 రోజుల వ్యవధిలో ఒక జాతీయ బ్యాంకులో జాయింట్ ఖాతా తెరిచి నగదును జమ చేస్తామని అన్నారు. అంతేకాకుండా ఇందులో కొంత నగదును ప్రస్తుతం గోదావరి వరదల్లో నష్టపోయిన ప్రాంతంలో ఖర్చు చేస్తామని అన్నారు. అంతేకాకుండా ఈ నగదుకు చట్టబద్ధత కల్పించిన తరువాత పత్రికాముఖంగా ప్రకటన ఇస్తామని, సేవ్ భద్రాద్రి సేకరించిన విరాళాలు సంస్థ అధ్యక్షుడు అయిన దుర్గాప్రసాద్ వద్ద భద్రంగా ఉన్నాయని, ఇది అధ్యక్షుడు తెలియజేమన్న సమాచారమని తెలియజేశారు. అయితే ఇట్టి నిధులను కొంతమంది సభ్యులు నేరుగా జిల్లా కలెక్టర్‌ను కలిసి కలెక్టర్ సహాయ నిధికి అందజేద్దామని, మరికొంతమంది సభ్యులు సేవ్ భద్రాద్రి పేరు మీద ప్రజల అవసరాల రీత్యా ఒక పక్క భవనం నిర్మిద్దామని, మరికొంతమంది సేవ్ భద్రాద్రి సంస్థ ఏర్పాటు చేసిన నిబంధనలకు కట్టుబడి వరద బాధితులను ఆదుకోవడానికే నిధులు ఖర్చు చేద్దామని అన్నారు. దీనిపై ఇప్పటికి ఒక ఏకాభిప్రాయానికి కమిటీ సభ్యులు రాలేదనేది సమాచారం.

**సాగదీత దోరణిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న భద్రాద్రి వాసులు**

సేవ్‌భద్రాద్రి పేరు మీద సేకరించిన విరాళాలు సుమారు మూడు సంవత్సరాల నుండి వ్యక్తిగతంగా సభ్యుల వద్ద ఉంచుకుని సొంత అవసరాలకు ఉపయోగించుకుంటున్నారని ప్రజల నుంచి ఆరోపణలు వస్తున్నప్పటికి ఏ ఒక్క సభ్యుడు బయటకు వచ్చి నిధులు గురించి తెలియజేయకపోవడంపై మహిళా సంఘాలు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఎన్ని సంవత్సరాలు ఎవరి దగ్గర ఉంచారు ..? దీనికి నామమాత్రపు వడ్డీతో అయినా బ్యాంకులో జమ చేసి ప్రజలకు తెలియజేస్తారా లేదా అని, తక్షణమే ఈ నిధులకు సమాధానం చెప్పి తీరాలని, ఇప్పటికి ఆర్థిక వ్యవహారాలపై సాగదీత దోరణి పద్దతి కాదని భద్రాద్రి మహిళా సంఘం అధ్యక్షుడు నండూరి అనురాధ పేర్కొన్నారు.

## నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే పల్లా

*బచ్చన్నపేట, నవంబరు 12 ప్రభాతవార్త :*

పక్షవాతం వచ్చి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటు తన కుమార్తె వివాహానికి సాయంకోసం ఎదురుచూస్తున్న నిరుపేద కుటుంబానికి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అండగా నిలిచారని చల్ల ఇండస్ట్రీస్ అధినేత, సామాజికవేత్త చల్ల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. పడమటికేశ్వాపూర్ గ్రామంలో రావుల ఆనందం అనారోగ్యం కారణంగా ఆర్థికంగా ఇబ్బందులకు గురై కుమార్తె వివాహానికి సాయంకోసం ఎదురుచూస్తున్నాడని చల్ల శ్రీనివాస్‌రెడ్డి జనగామ ఎమ్మెల్యేకు తెలియచేయడంతో మానవతా ధృకృథంతో స్పందించిన ఎమ్మెల్యే రూ.25వేలు వెంటనే అందచేయగా, ఆ డబ్బులను చల్ల శ్రీనివాస్‌రెడ్డి బాధితుడు ఆనందం ఇంటికి వెళ్లి అందచేశారు. ఆ కుటుంబం ఉన్న పరిస్థితుల్లో ఎమ్మెల్యే సాయం అందించడంపట్ల ఎమ్మెల్యేకు రుణపడి ఉంటామని వారు ఈసందర్భంగా తెలియచేశారు.



## సొసైటీ కేంద్రాల్లో జిల్లా అధనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

*బయ్యారం,నవంబర్12,ప్రభాతవార్త:*

మండలంలోని కొత్తపేట, బయ్యారం రైతు వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల సెంటర్లను మంగళవారం జిల్లా



అధనపు కలెక్టర్ లేనిన్ వత్సవ్‌టోప్పో ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల సెంటర్లలో రైతులకు మౌలిక వసతులు కల్పించాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో గన్నిబ్యాగులు, టార్పలిన్‌లు, అందుబాటులో ఉంచుకోవాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం కొనుగోలు చేయాలని సూచించారు. వారి వెంట బయ్యారం తహశీల్దారు బి.విజయ, వ్యవసాయశాఖ అధికారి రాంజీ, ఎంపిడివో విజయలక్ష్మి, రైతుసహకార సంఘం సిబ్బంది సీఈవో, అపర్ణ, సతీష్, సురేష్, రైతులు ఉన్నారు.

## వ్యాపారులు మార్కెట్ చెస్ కట్టకుండా సరుకు తరలిస్తే చర్యలు

**-వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి సుచిత్ర**

*బయ్యారం,నవంబర్12,ప్రభాతవార్త:*

ఇల్లందు వ్యవసాయ మార్కెట్ పరిధిలో వ్యాపారం చేసే వారు మార్కెట్ చెస్ ఫీజు చెల్లింపు లేకుండా ధాన్యం సరుకు అక్రమ రవాణా చేస్తే చర్యలు



తప్పవని మార్కెట్‌శాఖ కార్యదర్శి సుచిత్ర అన్నారు. మంగళవారం బయ్యారం మండలంలోని వ్యవసాయ మార్కెట్ చెక్‌పోస్టును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి చెస్ చెల్లించకుండా అక్రమమార్గంలో రవాణా చేస్తూ పట్టుబడితే వారిపై మార్కెట్‌శాఖ చట్టపరమైన చర్యలు తీసుకుంటుందన్నారు. లైసెన్స్ వ్యాపారులకు విషయం తెలియజేసినప్పటికీ వారు వక్రమార్గంలో సరుకును తరలిస్తున్నట్లు మాదృష్టికి వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో చెక్‌పోస్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అఖండ జ్యోతి ప్రజ్వలనకు రావాలని కలెక్టర్‌కు ఆహ్వానం

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జిల్లాలోని పాలకుర్తి నియోజకవర్గ పరిధిలోగల శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో ఈనెల 15న (తత్కాల) కార్తీక పౌర్ణమి సందర్భంగా సాయంత్రం 5గంటలకు అఖండ జ్యోతి దర్శనం, గిరిప్రదక్షిణ, లక్షదిపోత్సవం నిర్వహిస్తున్నందున ఆలయ అర్చకులు డీవీఆర్ శర్మ, సూపరింటెండెంట్ వెంకటయ్య జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషాను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా కలెక్టర్‌ను శాలువాతో సత్కరించి కార్తీక మాసోత్సవ ఆహ్వాన పత్రికను అందించి అఖండ జ్యోతి ప్రజ్వలనకు రావాలని ఆయనను కోరారు.



# కళా బృందాలచే సంక్షేమ పథకాల ప్రచారం..

### అన్ని హామీలు అమలవుతున్నాయి..
### ఎమ్మెల్యే కోరం కనకయ్య

ఇల్లందు, ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలను ప్రభుత్వం అమలు చేస్తున్నదని ఎమ్మెల్యే కోరం కనకయ్య స్పష్టం చేశారు. తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో కళాకారులు సోమవారం పట్టణంలోని జెకె కాలనీ నందు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధినాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలు నాడు ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అమలుకు పూనుకున్నామన్నారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్ సర్వీసు, 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్తును అందిస్తూ పేదల కళ్ళలో ఆనందం చూస్తున్నామన్నారు. 500 రూపాయలకే సబ్సిడీపై గ్యాస్, భారతదేశంలో ఏ రాష్ట్రంలో చెయ్యని విధంగా 2 లక్షల వరకు రైతులకు రుణమాఫీ చేస్తున్నామన్నారు. అతి త్వరలోనే అర్హులైన



పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేయనున్నమన్నారు. ఇదే కాకుండా రానున్న అతి కొద్ది కాలంలోనే రైతులకు భరోసా కల్పిస్తామన్నారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో చేను విధంగా కులగణనను చేపట్టిన చరిత్ర కాంగ్రెస్ కాంగ్రెస్ ప్రభుత్వానిది అన్నారు. ఈ సర్వే అనంతరం అనేక మంది పేదలకు రానున్న కాలంలో ఇంకా మంచి జరగనుందని తెలిపారు. జరుగుతున్న కులగణన సర్వేపై ఎవరు అపోలకు గురికా వద్దన్నారు. ప్రజలు చెప్పిన వివరాలను గోప్యంగా ఉంచుతామని ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించే విషయాన్ని గుర్తు చేశారు. ఇష్టం లేకపోతే సర్వే అధికారులకు తమ వ్యక్తిగత వివరాలను వెల్లడించొద్దని తెలిపారు. గత పది సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో పేదలు అనేక ఇబ్బందులు పడ్డ విషయం మర్చిపోవద్దు అన్నారు .ఆ పాలనను వద్దనుకునే కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టిన విషయాన్ని మరిచిన టిఆర్ఎస్ నాయకులు ప్రభుత్వంపై అడ్డగోలుగా ఆరోపణలు చేయడం మానుకోవాలని సూచించారు. ఇప్పటికైనా ప్రతిపక్ష పాత్రను నిర్మాణాత్మకంగా పోషించాలని హితవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులకు ప్రజలు అండగా నిలిచి రానున్న కాలంలో ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో జిల్లా కళాకారులు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై తమ కళారూపాల ద్వారా ప్రచారం చేయడం అభినందనీయమన్నారు. అంతకు ముందు సాంస్కృతి సారథి కళాకారులు ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీ లపై పాటలు పాడి ప్రజలను చైతన్యపరిచారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు బొమ్మెర ముత్యం, పాగి వెంకన్న, పమ్మి రవి, వెంకటేశ్వర్లు, గోవింద గురువయ్య, హుస్సేన్ ,వెంగళ కుమారి, ఎస్కె కౌసర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దొడ్డ డానియల్, చిట్టిబాబు, తాటివిక్రం, మండల రాము, కిరణ్, అలీ తదితరులున్నారు.

# ఎస్సీ ఎస్టీ కేసుల పరిష్కారంలో సత్వర చర్యలు చేపట్టాలి..

### - నెలరోజుల్లో పరిష్కరించి నివేదికలను అందజేయాలి - రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

కొత్తగూడెం కలెక్టరేట్, - ప్రభాతవార్త: ఎస్సీ ఎస్టీ కేసుల పరిష్కారంలో అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని, నెల రోజుల్లో పరిష్కరించి వాటి నివేదిక అందజేయాలని తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు.మంగళవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశం మందిరం లో భూ, అట్రాసిటీ సమస్యలపై రెవెన్యూ, పోలీస్, సాంఘిక సంక్షేమ, ఇతర శాఖల అధికారులతో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి



వెంకటయ్య, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్,జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, ఐటీడీఏ పీవో రాహుల్, అటవీశాఖ అధికారి కృష్ణ గౌడ్, అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు తో కలిసి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిధిలో నమోదైన అట్రాసిటీ కేసులు, వాటి పురోగతి వివరాలను డీఎస్పీలు రెహమాన్, సతీష్, కమిషన్ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన పలు భూ సమస్యలు, అట్రాసిటీ కేసుల గురించిన వివరాలను కమిషన్ చైర్మన్ దృష్టికి తీసుకువెళ్లారు. భూ సమస్యలు, అట్రాసిటీ కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కమిటీ సభ్యులు చైర్మన్ ను కోరారు. ఈ సందర్భంగా భూ వివాదాలకు సంబంధించిన కేసులు, అట్రాసిటీ కేసుల పరిష్కారం ఎన్ని రోజుల్లో జరుగుతుందని కలెక్టర్, పోలీస్ అధికారులను చైర్మన్ అడిగి తెలుసుకున్నారు. ఎస్సీ ఎస్టీ కేసుల్లో ఎంతమంది బాధితులకు పరిహారం అందించని



వివరాలను జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ని అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ.... ఎస్సీ ఎస్టీ కేసుల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలన్నారు. త్వరితగతిన కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు.ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాలను తప్పనిసరిగా నిర్వహించాలని అన్నారు. అదేవిధంగా ప్రతి నెల చివరి వారంలో సివిల్ రైట్స్ డే తప్పకుండా నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ కు సూచించారు. గ్రామాలలో నిర్వహించే సివిల్ రైట్స్ డే కు అన్ని కులాలు హాజరయ్యేలా అధికారులు చూడాలన్నారు. సివిల్ రైట్స్ డే నిర్వహణ కు సంబంధించి సంవత్సర కాలానికి తహసీల్దార్, ఎస్సై కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. సివిల్ రైట్స్ డే అవగాహన కార్యక్రమాల్లో భాగంగా భూ సమస్యలు, మూఢనమ్మకాలు, తదితర సామాజిక అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సివిల్ రైట్స్ డే ను నిర్వహించకపోతే చర్యలు ఉంటాయన్నారు. ఎస్సీ ఎస్టీ కేసుల బాధితులకు పరిహారం అందే విధంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని అన్నారు. భూముల సమస్యలపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుని ఎస్సీ ఎస్టీలకు న్యాయం చేయాలన్నారు. బాధిత ఎస్సీ ఎస్టీలకు కమిషన్ అండగా నిలుస్తుందన్నారు. మెస్ చార్జీలు పెంచినందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో ఎస్టి, ఎస్సీ లకు ప్రత్యేక కోర్టు మంజూరుకు కృషి చేస్తానన్నారు. భద్రాచలం మొబైల్ కోర్టు న్యాయమూర్తి నియామకానికి తగిన చర్యలు తీసుకున్నట్లు త్వరలోనే అన్నారు. అదేవిధంగా గురుకుల పాఠశాలలో, కస్తూరిబా విద్యాలయాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి నెలకొన్న సమస్యలను గుర్తించాలని, వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని కమిషనర్ బక్కి వెంకటయ్య అన్నారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ... జిల్లాలో నమోదైన మొత్తం కేసులపై తహసీల్దారుల నుండి ప్రాథమిక నివేదికలు అందాయని, వాటిపై 30 రోజులలో పరిష్కరించి సమగ్ర నివేదికను కమిషన్ కు అందజేస్తామని తెలిపారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ మాట్లాడుతూ... జిల్లాలో గడిచిన 10 సంవత్సరాలలో 893 ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదయాయని, వాటిలో 31 కేసులు పెండింగ్లో ఉన్నాయని 30 రోజుల్లో పరిష్కరించి సమగ్ర నివేదికలు కమిషన్ కు అందిస్తామని



తెలియజేశారు. భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ... ఎస్సీ ఎస్టీలు జిల్లాలో అధికంగా ఉన్నారని, వారి యొక్క సమస్యలు మరియు భూ తగాదాలు త్వరితగతిన పరిష్కరించడానికి అధికారులు తగిన చర్యలు చేపట్టాలని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వ కంపెనీలు మాత్రమే కాకుండా ప్రైవేటు సంస్థలలో కూడా ఎస్సీ ఎస్టీలకు ఉపాధి కల్పనలో రిజర్వేషన్ కల్పించాలని దానికి గాను చర్యలు చేపట్టాలని కమిషనర్ ను కోరారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, రాష్ట్ర ఎస్ టి ఎస్ సి కమిటీ సభ్యులు రాంబాబు నాయక్, నారాయణ, ప్రవీణ్,ఆర్డీవోలు మధు, దామోదర్ రావు, షెడ్యూల్ తెగల అభివృద్ధి శాఖ అధికారి అనసూయ, జిల్లా అధికారులు, తాసిల్దారులు ఎస్సీ ఎస్టీ కమిటీ సభ్యులు ఏనుమూరి లక్ష్మీబాయి, రవికుమార్, లావుడియా సామ్య, లకావత్ వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులు తదితరు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

### పూరిగుడిసె బాధితులకు సహాయం అందజేత...

టేకులపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 12: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,టేకులపల్లి మండలం తొమ్మిదో మైలు తండ గ్రామానికి చెందిన అజ్మీర గణేష్, అజ్మీర బాస్య రెండు కుటుంబాలు నివాసం ఉంటున్న పూరిగుడిసె ఇండ్లు మంగళవారం ఉదయం ప్రమాదవు శాత్తు పూర్తిగా దగ్ధమయ్యాయి. దీంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ ఆ రెండు కుటుంబాలకు 15వేల రూపాయలు,నిత్య అవసర సరుకులు, వంట సామాన్లు తక్షణమే సహాయం చేశారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడి, ఆ రెండు కుటుంబాలకు భరోసా ఇచ్చారు . మాజీ సర్పంచ్ బానోత్ భద్రు నాయక్, మండల నాయకులు ఈది గణేష్, బోడ మంగీలాల్ నాయక్ ఇస్లావత్ రెడ్డి నాయక్, రామారావు, సర్దార్, రవి శివాజీ సాయి పాల్గొన్నారు.

### తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడిగా దుర్గారావు

టేకులపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 12: ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులుగా తనను ఎన్నుకున్నారని దుర్గారావు వీరభద్రం మంగళవారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య వట్టం ఉపేందర్, రాష్ట్ర అధ్యక్షులు జిల్లా కమిటీ అధ్యక్షులుగా, ఏకగ్రీవంగా ఎన్నిక చేశారని తెలిపారు. జిల్లా కమిటీ సభ్యులను 21 మందిని ఎన్నిక చేశారని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి సమస్యల పైన చర్చించి అన్ని మండల కేంద్రాలు జిల్లా కేంద్రాలలో డిసెంబర్ లో 20 తారీకు వరకు రాష్ట్ర మహాసభను ఏర్పాటు చేయాలని రాష్ట్ర కమిటీ తెలిపారని అన్నారు.

### కేటీసీలో టార్పాలిన్ వర్కర్లకు కూలి రేటు పెంపు..



. టేకులపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 12: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు ఏరియా టేకులపల్లి మండలంలోని కోయగూడెం ఉపరితల గనిలో లారీలలో బొగ్గు లోడింగ్ చేసిన తర్వాత టార్పాలిన్ కప్పే వర్కర్ల కూలి రేట్లు పెంచినట్లు మంగళవారం టార్పాలిన్ కప్పే వర్కర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య లారీ ఓనర్స్ తో చర్చలు జరిపి వర్కర్ల కూలీలట్లు పెంచేందుకు కృషి చేశారని తెలిపారు. లారీని బట్టి 100 రూ. పెంచారని, టిప్పర్లకు టార్పాలిన్ కట్టినందుకు రోజుకి 20 రూపాయలు పెంచారని వర్కర్స్ అన్ తెలిపారు. ముఠా వర్కర్లు చింతా రాంబాబు, రామయ్య, భద్రయ్య, రాజేందర్, లక్ష్మణస్వామి, వీరస్వామి, పూనెం బుచ్చయ్య , లారీ ఓనర్స్ పాల్గొన్నారు.

### కేటీసీలో జాగ్రత్తలు పాటించాలి



టేకులపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 12: ఏరియాలోని కోయగూడెం ఉపరితల గనిలో జాగ్రత్తలతో కూడిన ఉత్పత్తి సాధించాలని కో ల్ కంట్రో ల్ అధి కారులు డివి సుబ్రహ్మణ్యం, కొత్తగూడెం రీజియన్, సతీష్ బాజ్పేయ్, కింగ్షుక్ ముఖర్జీ సూచనలు అన్ ఇచ్చారు.మంగళవారం కోయగూడెం ఉపరితల గని సందర్శించి వారు మాట్లాడుతూ.... కేటిసిలో మూతబడిన గని కార్యకలాపాల యొక్క పురోగతిని తనిఖీ చేసి తగు సలహాలు సూచనలు అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిజిఎం ఫారెస్ట్ ఆదినారాయణ, ప్రాజెక్ట్ అధికార్ని గోవిందరావు, మేనేజర్ సౌరబ్ సుమన్, ఎన్విరాన్మెంట్ అధికారి ధనుంజయ రెడ్డి మరియు ఏరియా అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.




# బేషరతుగా అందరికీ కుటుంబ సర్వే చేపట్టాలి

## -ఆంధ్ర, తెలంగాణ అంటూ ఇబ్బంది పెట్టవద్దు

భద్రాచలం అర్బన్, (ప్రభాతవార్త) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుటుంబ సర్వే అధికారుల అవగాహన లేని నిర్ణయాల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, బే షరతుగా ప్రజలందరికీ కుటుంబ సర్వే చేయాలని భద్రాచలం మండల బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ మంగళవారం ఒక పత్రిక ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. భద్రాచలం పట్టణం జగదీష్ కాలనీలో 19 వార్డులో గత 40 సంవత్సరాలుగా ఆ ప్రాంతంలో ఉన్నప్పటికీ రాష్ట్ర విభజన జరిగిన తర్వాత అన్ని పథకాలు, అన్ని రకాల కార్డులు, ప్రభుత్వ సంక్షేమ



పథకాలు, తెలంగాణలో ఉన్నప్పటికీ తెలంగాణ ఆరోగ్యశ్రీ కార్డులు, తెలంగాణలో ఓటరుగా ఉన్న తెలంగాణలో గృహ జ్యోతి పథకం అమలు అవుతున్నప్పటికీ వీరు తెలంగాణ వాళ్లు కాదు అనే ఉద్దేశంతో అధికారులు ఆంధ్ర వారిగా చిత్రీకరించి కుటుంబ సర్వే చేయకపోవడం వల్ల ప్రజలు మానసిక ఆందోళనకు గురవుతున్నారని వాపోయారు. అదేవిధంగా అప్పటి అధికారులు అట్టి కుటుంబాల ఇంటి వెనక కాలువ తవ్వి అట్టి కాలువ గట్టు నుంచి ఆంధ్ర అని అప్పటి అధికారులు గుర్తించారని అన్నారు. తెలంగాణ వారని ఆంధ్ర అధికారులు చెప్పడం జరిగిందని, ఇప్పుడు తెలంగాణ అధికారులు వీరు ఆంధ్రా వారని చెప్పటం వల్ల ప్రజలు ఏమి చేయాలో దిక్కు తోచని స్థితి లో ఉన్నారని తెలియజేశారు. తక్షణమే అధికారులు ఆలోచించి వారికి న్యాయం చేయాలని లేని పక్షంలో బిఆర్ఎస్ పార్టీగా ప్రజల పక్షాన ఆందోళనకు సిద్ధమవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ 19వ వార్డు నాయకులు రాజుదేవర నాగరాజు, గుంజ ఏడుకొండలు, బత్తుల నరసింహులు, మండల నాయకులు అయినాల రామకృష్ణ, కాలనీవాసులు ఉన్నారు.

## శ్రీ అభయాంజనేయస్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు

### -అన్నదానంలో పాల్గొన్న ఆర్డీవో దామోదర్‌రావు దంపతులు

భద్రాచలంటౌన్, (ప్రభాతవార్త) :



భద్రాచలం గోదావరి వంతెనకు సమీపంలో గల శ్రీఅభయాంజనేయ స్వామి వారి సన్నిధిలో కార్తీక మంగళవారాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం శ్రీసుందరాకాండ, మన్యుసూక్త సహిత శ్రీహనుమద్ మూల మంత్రం, శ్రీహనుమద్ హోమ కార్యక్రమాన్ని అర్చకస్వాములు రవికిరణ్‌ఆచార్యులు వైభవోపేతంగా నిర్వహించారు. ఈ హోమంలో అనేకమంది దంపతులు పాల్గొని పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం దేవస్థానం ఆవరణంలో ఆర్డీవో కార్యాలయంలో అటెండర్‌గా విధులు నిర్వహించే ముదిగొండ రాంబాబు ఆధ్వర్యంలో అయ్యప్పమాలాదారులకు అన్నదానాన్ని నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని ఆర్డీవో దామోదర్‌రావు దంపతులు హాజరయ్యారు. ముందుగా దేవస్థానం వద్దకు చేరుకున్న ఆర్డీవోకు దేవస్థాన కార్యనిర్వహణాధికారి జి.సుదర్శన్ మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వామి వారి అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి స్వాములతో కలిసి అన్నదానాన్ని స్వీకరించారు. ఆర్డీవో వెంట ఆర్డీవో కార్యాలయ సిబ్బంది పాల్గొనగా, అన్నదానంలో రామభక్తులు, ఆంజనేయస్వామి భక్తులు పాల్గొని తరించారు.

## నేడు భద్రాద్రిలో రాష్ట్ర ఎస్టీ కమీషన్ చైర్మన్ పర్యటన

భద్రాచలం, (ప్రభాతవార్త) :



తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య భద్రాచలం పర్యటనకు రానున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దర్శనం చేసుకొని మహబూబాబాద్ జిల్లాకు బయలుదేరుతారని ఆయన అన్నారు. సంబంధిత ఐటీడీఏ యూనిట్ అధికారులు తమకు అప్పగించిన పనులను బాధ్యతగా నిర్వహించి ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ పర్యటన విజయవంతం అయ్యేలా కృషి చేయాలని ఆయన ఆదేశించారు.

## నేటి నుంచి భద్రాద్రి దేవస్థానంలో డిజిటల్ సేవలు

భద్రాచలంటౌన్, (ప్రభాతవార్త) : భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భక్తులకు మరో అనువైన సేవలను దేవస్థాన కార్యనిర్వహణాధికారి(ఈ వో) ఎల్.రమాదేవి కల్పించనున్నారు. ఈ మేరకు మంగళవారం విడుదల చేసిన పత్రిక ద్వారా తెలియజేశారు. ఉదయం 10 గంటలకు నూతనంగా డిజిటల్ సేవల ద్వారా అన్నదానం, ప్రోటోకాల్, వస్త్ర సమర్పణ) ప్రారంభోత్సవం జరుగుతుందని తెలియజేశారు. శ్రీస్వామి వారి సేవలో పాల్గొనే భక్తులకు వారి ఫోటో ద్వారా అన్నదానం స్వీకరించు నిమిత్తం ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు టోకెన్ పొంది శ్రీస్వామి వారి అన్నప్రసాద సౌకర్యం కల్పించడం కొరకు ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. అదేవిధంగా ప్రోటోకాల్ దర్శనం కావాల్సిన భక్తులు, ప్రోటోకాల్ కార్యాలయంలో డిజిటల్ సేవ ద్వారా వివరాలను నమోదు చేయించుకుని దేవస్థానం ఇచ్చే టోకెన్ ద్వారా స్వామివారిని దర్శించుకునే వీలును కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. శ్రీస్వామివారికి భక్తులు సమర్పించే వివిధ వస్త్రాలను బార్‌కోడ్ ద్వారా డిజిటలైజేషన్ చేయబడునని వివరించారు. కావున ఇట్టి నూతన సేవలను భక్తులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నేత్ర చికిత్స కొరకు బస్సులో బాధితులను హైద్రాబాద్ తరలింపు

### -జెండా ఊపి బస్సు ప్రయాణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డా.తెల్లం

భద్రాచలంటౌన్, (ప్రభాతవార్త) :



భద్రాచలం నియోజకవర్గ పరిధిలోని వయస్సు పైబడిన వృద్దులు కంటి సంబంధిత అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న తరుణంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మారుతి నర్సింగ్ కాలేజ్,లయన్స్ క్లబ్ భద్రాచలం వారి సమన్వయ సహకారంతో ఉచిత నేత్ర శస్త్రచికిత్స శిబిరము ఏర్పాటుచేసి పరీక్షలు నిర్వహించారు. తక్కువ కంటిచూపు కలిగిన వృద్దులను, పెద్దలను మెరుగైన వైద్యంకోసం హైదరాబాద్ లోని ప్రముఖ పుష్పగిరి నేత్ర వైద్యశాలకు పంపించేందుకు సహాయసహకారాలు అందిస్తూ మానవత్వాన్ని చాటుకుంటున్నారు. ఈ సందర్భంగా మంగళవారం భద్రాచలం నుంచి ప్రారంభమైన బస్సును స్థానిక శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా సంస్థల ప్రతినిధుల కృషిపట్ల హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు. అనంతరం ఆయా సంస్థల ప్రతినిధులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి,దేవుని ప్రతికతో కూడిన మెమెంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా కో.ఆర్డినేటర్ డా.కాంతారావు, డాక్టర్ సంజీవరావు, భీమవరపు వెంకటరెడ్డి , ఆయా స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులునర్సింగ్ కాలేజి విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు అయ్యప్పకాలనీవాసుల వినతి

భద్రాచలంక్రైం, (ప్రభాతవార్త) :




భద్రాచలం పట్టణ పరిధిలోని శ్రీ అయ్యప్ప దేవాలయ సమీపంలోని అయ్యప్ప కాలనీ ప్రజలు మంగళవారం క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు డా.తెల్లం వెంకటరావును మర్యాదపూర్వకంగా కలిసి, కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా కాలనీలోని రోడ్లు,డ్రైనేజీ వ్యవస్థ,వీధి దీపాలు తదితర అభివృద్ధి విషయాలపై చొరవచూపి అభివృద్ధికి సహకరించగలరని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ .. తప్పకుండా కాలనీ అభివృద్ధి, ప్రజాసంక్షేమానికి కట్టుబడి ఉంటామని త్వరలోనే పరిష్కారం అందేలా కృషిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం మండల నాయకులు రత్నం రమాకాంత్, బొంబోతుల రాజీవ్, భోగాల శ్రీనివాస్‌రెడ్డి, అరికెల తిరుపతిరావు, నర్రా రాము, భీమవరపు వెంకటరెడ్డి, చేగుండి శ్రీనివాస్, ఆకుల వెంకట్, పిట్టల లక్ష్మీకాంతం పార్టీ కార్యకర్తలు, అయ్యప్ప కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పాఠశాలకు బెంచీలు వితరణ

### -ముఖ్య అతిదిగా పాల్గొన్న ఎమ్మెల్యే డా.తెల్లం

భద్రాచలంటౌన్, (ప్రభాతవార్త) :




భద్రాచలం పట్టణంలోని నన్నపనేని మోహన్ జిల్లా పరిషత్ హై స్కూల్ నందు రోటరీ క్లబ్ ఆఫ్ కోకాపేట్ ఏకం,రోటరీ క్లబ్ భద్రాచలంల సంయుక్తంగా నూజివీడు సీడ్స్ ఆర్థిక సౌజన్యంతో స్కూలు విద్యార్థులకు సుమారు రూ.2,50,000/ విలువచేసే స్కూల్ బెంచీలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే డా.తెల్లం వెంకటరావు హాజరయ్యారు. విశిష్ట అతిథులుగా ఎంఈఓ రమాదేవి, స్కూల్ హెడ్మాస్టర్ పులిపాటి రామకృష్ణ,నూజివీడు సీడ్స్ సేల్స్ హెడ్ కృష్ణ కిలారు హాజరయ్యారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే డా.తెల్లం మాట్లాడుతూ ... పేద విద్యార్థులకు విలువైన బెంచీలను అందించడం అభినందనీయమని కొనియాడారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం అధ్యక్షుడు దారా బాలాజీ, కార్యదర్శి విద్యాసాగర్, కోశాధికారి శ్రీనివాస్, పూర్వ అధ్యక్షులు ప్రభాకర్ గుప్త ,రఫీ, మధుసూదన్ రావు, నాగేశ్వర రావు ,వీరయ్య, చైతన్య రెడ్డి ,వైస్ ప్రెసిడెంట్ అజీమ్, సభ్యులు చలపతి, శ్రీధర్ రెడ్డి, బందు నరసింహారావు, ఎల్.వెంకటేశ్వర్లు, రామకృష్ణ , ఇన్నర్ విల్ సభ్యులు దారా నలిని నూకల రజని,పాఠశాల అధ్యాపకులు, అధ్యాకేతర సిబ్బంది,విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

దుమ్ముగూడెం, (ప్రభాతవార్త) :



దుమ్ము గూడెం మండల పరిధిలోని తూరుబాక గ్రామ సమీపంలో మంగళవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో పాత మారేడుబాక గ్రామానికి చెందిన తెల్లం అర్జున్ (50) అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడు అర్జున్ టీవీఎస్ ద్విచక్రవాహనంపై భద్రాచలం వైపు వెళ్తుండగా ... భద్రాచలం నుంచి చర్ల వైపువెళ్తున్న లారీ తూరుబాక గ్రామ సమీపంలో అతడిని ఢీ కొట్టింది. దీంతో అతని తలకు తీవ్ర గాయాలై రక్తస్రావం అవ్వగా అక్కడికక్కడే మృతిచెందాడు. ద్విచక్రవాహనాన్ని ఢీ కొట్టి లారీను ఆపకుండా చర్ల వైపు వెళ్తున్న లారీని సంఘటన స్థలం ఉన్న చూసిన వ్యక్తులను లారీని వెంబడించి ఆపి దుమ్ముగూడెం పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రేపటి నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

*కొత్తగూడెం ఎడ్యుఏకషన్, నవంబర్ 12 - ప్రభాతవార్త:*

ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు గ్రంథాలయ వారోత్స వాలను జిల్లా కేంద్ర గ్రంథాలయం ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు కార్యదర్శి వి అర్జున్ తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం నందు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాల సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు, పాటకులకు వివిధ కార్యక్రమాలను నిర్వహించటం జరుగుతుందన్నారు. 14వ తేదీన ప్రారంభోత్స వ వేడుక చిన్నారులకు చాచా నెహ్రూ జయంతి సందర్భంగా సాంస్క ృతిక కార్యక్రమాలు, 15వ తారీఖున భావంతో కూడిన పద్యాల పోటీ 16వ తారీఖున వకృత్వపు పోటీ 17వ తారీఖున పుస్తక ప్రదర్శన 18వ తారీఖున వ్యాసరచన 19వ తారీఖున మహిళా దినోత్స వ కార్యక్రమం సందర్భంగా మహిళలకు విభిన్న కార్యక్రమాలు, 20వ తారీఖున ముగింపు కార్యక్రమం, బహుమతి ప్రధానోత్స వం ఉంటుందని చెప్పారు. పూర్తి వివరాల కోసం గ్రంథ పాలకురాలు జి మణి మృదుల (9346382604 ,9642600978 )ను సంప్రదించాలని సూచించారు.

## ఫార్మాకంపెనీల పేరుతో లంబాడీల భూములను లాక్కోవడం సరికాదు



*కొత్తగూడెం టౌన్, నవంబర్ 12 - ప్రభాతవార్త:*

కొడంగల్ నియోజకవర్గం ఫార్మా కంపెనీల పేరుతో లంబాడి సామాజిక వర్గానికి చెందిన భూములను లాక్కోవడం సీఎం రేవంత్ రెడ్డి ఉపసంహరించుకోవాలని,ఫార్మా కంపెనీ పేరుతో అమాయక రైతులు వద్ద భూములను గ్రామ సభ పేరుతో ప్రభుత్వ యంత్రాంగాన్ని తండాలలో పంపించి భయభ్రాంతులకు వాతావరణం కల్పించి అమాయక రైతుల పైన అక్రమంగా కేసులను నమోదు చేసి వాటిని భేషరతుగా ఉపసంహరించుకోవాలని లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ రాజేష్ నాయక్ డిమాండ్ చేరశారు. మంగళవారం కొత్తగూడెం బస్టాండ్ సెంటర్ ప్రాంగణంలో జరిగిన ఆ సంఘ సమావేశంలో మాట్లాడుతూ...కొడంగల్ నియోజకవర్గంలోని గిరిజన గ్రామాలైన లగచర్ల రోటిబండ తండా గ్రామపంచాయతీ పరిధిలో సుమారు 4 తండాలు 4 గ్రామాల రైతుల కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నారు. ఎన్నో సంవత్స రాలుగా భూములను నమ్ముకుని వ్యవసాయం చేస్తూ పంటలు పండించుకుని కుటుంబాలను పోషిస్తున్నారు అమాయక గిరిజన లంబాడి సామాజిక వర్గం భూములను లాక్కోవడం చాలా బాధాకరమని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో లంబాడి సామాజిక వర్గ భూములను పరిశ్రమలతో పేరుతో లాక్కోవడం వెనుక ప్రభుత్వం ఆంతర్యం ఏమిటి..?గౌరవ ముఖ్యమంత్రి గారు రేవంత్ రెడ్డి గారు దీనికి సమాధానం చెప్పాలిసమాధానం చెప్పని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా రైతుల పక్షాన లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్‌పీఎస్) ప్రభుత్వంతో లడాయికి సిద్ధం..? ఎల్ వి ఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య కుమార్ నాయక్, కుశ నాయక్. సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శిలచ్చు నాయక్. ఉపాధ్యక్షుడు హుస్సేన్ నాయక్, గిరిజన నాయకులు శీను, నాగ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో పంచాయతీ కార్మికుడు మృతి

### చింతల్ తండాలో నెలకొన్న విషాదం

*జూలూరుపాడు ప్రభాతవార్త:*

మండల పరిధిలోని చింతల్ తండా గ్రామంలో మంగళవారం ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్కు గురై మల్టీపర్పస్ వర్కర్ గా పనిచేస్తున్న బానోతు తరుణ్(23) మృతి చెందాడు చింతల్ తండాలో గత నాలుగు సంవత్స రాలుగా మల్టీ పర్పస్ వర్కర్ గా పని



చేస్తున్న తరుణ్ మంగళవారం ఆంజనేయస్వామి టెంపుల్ వద్ద చెట్టుకొమ్మలు నరుకుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు కొమ్మలు లెవెన్ కె.వి వైర్ కు తగిలి విద్యుత్ షాక్ కి గురయ్యాడు తీవ్ర గాయాలతో ఉన్న అతని కుటుంబ సభ్యులు చికిత్స కోసం కొత్తగూడెం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు దీంతో చింతల్ తండాలో విషాదఛాయలు అలుముకున్నాయి మృతునికి ఆరు నెలల క్రితం వివాహమైంది తండ్రి భానోత్ వీరన్న ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ దయానంద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు

## హమాలీల సమస్యల పరిష్కారానికై కృషి చేస్తాం

*పాల్వంచ టౌన్, నవంబర్ 12 - ప్రభాతవార్త:*



పాల్వంచలో పనిచేసే హమాలీ కార్మికుల సమస్యల పరిష్కారానికై కృషి చేస్తామని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం ఐఎన్‌టీయూసీ హమాలీ సంఘం సభ్యులతో సమావేశం నిర్వహించారు. స్థానిక వర్తక సంఘం భవనంలో సోమవారం రాత్రి జరిగిన సమావేశంలో కొత్వాల మాట్లాడుతూ హమాలీలు వినియోగదారులతో, వ్యాపారస్తులతో సఖ్యతతో ఉండి, వారికి సహకరించాలన్నారు. హమాలీ సంఘ పరమైన సమస్యలే కాకుండా, వారి వ్యక్తిగత సమస్యల పరిష్కారానికై కృషి చేస్తామని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహీపతి రామలింగం, ఎస్వీఆర్కే ఆచార్యులు, మాలోత్ కోటి, ధర్మసోత్ ఉపేందర్, హమాలీ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## గుడిపాడు యు.పిహెచ్.సి ని తనిఖీ చేసిన డిఎం.హెచ్.ఓ డా. భాస్కర్ నాయక్

*పాల్వంచ, నవంబర్ 12 - ప్రభాతవార్త:*



ప్రభుత్వం అందిస్తున్న అన్ని రకాల వైద్య సేవలను ప్రజలకు అందించాల్సి న బాధ్యత వైద్యులు,సిబ్బంది పై ఉందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ భాస్కర్ నాయక్ పేర్కొన్నారు. మంగళవారం పాల్వంచ మండలం గుడిపాడు గ్రామంలోని యు.పిహెచ్.సి ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ భాస్కర్ తనిఖీ చేశారు. ముందుగా అక్కడి సిబ్బంది హాజరు శాతాన్ని పరిశీలించారు. ఈసందర్భగా ఆయన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఆసుపత్రుల్లో మందులు వాటి నిల్వల స్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. యు.పిహెచ్.సి లో సిబ్బంది కొరత ఉందని, ఇక్కడి బోరు పనిచేయక పోవడంతో నీటి కొరత ఉందని డాక్టర్ ప్రతాప్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించిన డిఎం.హెచ్.ఓ త్వరలో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఆయన వెంట మెడికల్ ఆఫీసర్ డా. ప్రతాప్ ఉన్నారు.

## మణుగూరులో ప్రభుత్వ అధికారులను కలిసిన డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల

*పాల్వంచ టౌన్, నవంబర్ 12 - ప్రభాతవార్త:*



జిల్లాలోని మణుగూరు మండలం పగిడేరులో డీసీఎంఎస్ ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్స వం సందర్భంగా పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు తో కలిసి రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ పర్యటనలో భాగంగా కొత్వాల మణుగూరు తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాఘవరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీవో వెంకటేశ్వర్లు ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కొత్వాల ను అధికారులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొత్వాల వెంట పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు దారా చిరంజీవి, పాకలపాటి రోశయ్య చౌదరి, భరద్వాజ్, తదితరులు పాల్గొన్నారు.

## బెండలపాడులో పశు వైద్య శిబిరం

*చంద్రుగొండ ప్రభాతవార్త*

పశుగణాభివృద్ధి సంస్థ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో




వ ు ం గ ళ వా ర ం గోపాలమిత్ర పరిధిలోగల బెండల పాడు లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరం ను మండల పశు వైద్యాధికారి డాక్టర్ వేమూరి సంతోష్ ప్రారంభిం చారు ఈ కార్యక్రమం లో గర్భకోశ వ్యాధి గ్రస్థ పశువులకు చికిత్స అందించారు దూడలకు నివారణ మందులు అందించారు ఈ కార్యక్రమానికి ఎర్రగుంట పశు వైద్యులు డాక్టర్ బుచ్చిబాబు గోపాలమిత్ర సూపర్వైజర్ సాయి ప్రకాష్ గోపాల్ మిత్రు లు రాము, శ్రీనివాసరావు, వెంకట దాసు, నరేష్ పాల్గొన్నారు




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## శిదిలావస్తలో ఉన్న సూపర్‌బజార్‌ను తొలగించి షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలి



*రుద్రంపూర్, నవంబర్ 12 - ప్రభాతవార్త:*

కొత్తగూడెం ఏరియా పరిధిలోని రామవరం నందు శిథిలవస్థలో ఉన్న సూపర్ బజార్ ను షాపింగ్ కాంప్లెక్స్, మరియు బ్యాంక్, పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయాలని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్‌కు మెమరాండం ఐఎన్‌టీయూసీ ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ విన్నవించారు. మంగళవారం రోజున కొత్తగూడెం ఏరియాలోని జి.ఎం ఆఫీస్‌లో జీఎంను కలిసి వీకే 7 మైన్ ఓ.సి.పి, త్వరగా ప్రారంభించాలని, అలాగే సత్తుపల్లి లో మరియు రామవరం లో ఉన్న సమస్యలపై ఐఎన్టియుసి నాయకులతో కలిసి మెమొరండం ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా రామవరం లో శిథిలావస్థలో ఉన్న సూపర్ బజార్ ను డిస్మెంటల్ చేసి షాపింగ్ కాంప్లెక్స్ మరియు బ్యాంకు,సూపర్ బజార్ ను నిర్మించ వలసిందిగా అలాగే పెట్రోల్ బంకును కూడా ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా వారిని కోరడం జరిగింది, దీనికీ జీ.యం గారు సానుకూలంగా స్పందించడం జరిగింది,ఈ కార్యక్రమంలో ఫిట్ కార్యదర్శిలు యం.డి. సత్తార్ పాషా,శనిగరపు కుమార్,సి హెచ్ సాగర్, బ్రాంచ్ కార్యదర్శి సకినాల సమ్మయ్య,నాయకులు గౌస్,రమాకాంత్, ఈశ్వర్, మహేష్,మిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు

## మూగజీవాలకు క్షేత్రస్థాయిలో మరింత మెరుగైన వైద్యం అందించాలి

*కొత్తగూడెం టౌన్, నవంబర్ 12 - ప్రభాతవార్త:*



తెలంగాణ ప్రభుత్వం మూగజీవాల కోసం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 1962 పశువైద్య సంచార వాహనాల సేవల ద్వారా మూగజీవాలకు క్షేత్రస్థాయిలో మరింత మెరుగైన వైద్యం అందించాలని 1962 తెలంగాణ స్టేట్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బగేష్ మిశ్రా అన్నారు ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రోగ్రాం మేనేజర్ భూమా నాగేందర్, జిల్లా కోఆర్డినేటర్ ప్రణయ్ తో కలిసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నందు గల కొత్తగూడెం,ఇల్లందు, అశ్వారావుపేట, భద్రాచలం, మణుగూరు 1962 వాహనాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు ఈ సందర్భంగా పశువుల వైద్యానికి ఉపయోగించే అత్యవసర ఔషధాలు, పలు రికార్డులను, వైద్య పరికరాల పనితీరును పరిశీలించారు. పశువులకు అందిస్తున్న చికిత్స ల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకుని సిబ్బంది పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు అనంతరం సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో 1962 సిబ్బంది పాల్గొన్నారు .

## ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు స్వాగతం పలికిన కలెక్టర్

*కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 12 - ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మరియు కమిటీ సభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా ఐడిఓసి కార్యాలయంలో చైర్మన్ మరియు సభ్యులకు స్వాగతం పలుకుతున్న జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటిడిఏ ప్రాజెక్టు బి రాహుల్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఇంటి పట్టాలు వెంటనే ఇవ్వాలి: యెర్రా కామేష్

కొత్తగూడెం టౌన్, - ప్రభాతవార్త:

జీ.ఓ.నెం 76 ద్వారా ఇంటి పట్టాల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతీ ఒక్కరికీ ఇంటి పట్టాలు ఇవ్వాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్తగూడెం పట్టణంలో ఎన్నో ఏళ్ళుగా నివాసముంటున్న వారికి యాజమాన్య హక్కులు కల్పించాలనే ఉద్దేశంతో గత ప్రభుత్వం జీ.ఓ.76 ప్రవేశ పెట్టగా సుమారు 2 వేల మందికి పైగా దరఖాస్తులు చేసుకున్నారని



దరఖాస్తుతో పాటు డబ్బులు కూడా కట్టారని ఎన్నికల కోడ్ అమలులోకి రాగానే పట్టాల పంపిణీ ప్రక్రియను నిలిపివేశారని ఎన్నికలు జరిగి 11 నెలలు దాటినా నేటికీ పట్టాల పంపిణీ ప్రక్రియ ప్రారంభికపోవడంతో ఇల్లులు కొనుగోలు,అమ్మకాలు జరగక ప్రజలు ఆర్థికంగా నానా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం వెంటనే స్పందించి ఇంటి పట్టాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు,బహుజన కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు సాయి,వంగా రవిశంకర్,పోతే కనకరాజు,ఇసం మురళి తదితరులు పాల్గొన్నారు.

# మునగ సాగు సన్న చిన్నకారు రైతులకు ఒక వరం :కలెక్టర్

చంద్రుగొండ ప్రభాతవార్త



రైతులు ఏళ్లనాటి వ్యవసాయం చేస్తూ ఆర్థికంగా ఎదగలేకపోతున్నారని. అందుకనే రైతులు ఆధునిక వ్యవసాయం వైపు మొగ్గుచూపి ఉద్యాన పంటలు సాగు చేసి అధిక లాభాలు పొందాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ రైతులకు సూచించారు. మంగళవారం చంద్రుగొండ రైతు వేదికలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారిని, జిల్లా అడిషనల్ కలెక్టర్ విద్యా చందన ఆధ్వర్యంలో చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి, మండలాల రైతులకు మునగ సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొని రైతులకు మునగ సాగు వల్ల జరిగే లాభాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నో ఏళ్ల నుండి మన తరతరాలుగా మన తాతలు, ముత్తాతలు, చూపించిన బాటలోనే వ్యవసాయం చేసుకుంటూ జీవన ఉపాధి పొందుతున్నామని. కానీ నేటికీ కూడా రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందటం లేదన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని రైతులు వాణిజ్య పంటలే కాకుండా ఉద్యాన పంటలు కూడా తక్కువ ఖర్చులో సాగు చేసి అధిక లాభాలు పొందే అవకాశాలు ఉన్నాయన్నారు. అందులో ప్రధానంగా మునగ సాగు ద్వారా దేశవ్యాప్తంగా మంచి డిమాండ్ తో పాటు ఆరోగ్యాన్ని పెంపొందించే మంచి ఔషధ గుణాలు కలిగిన పంటగా పేరుపొందిందన్నారు. ఈ మునగసాగు కేవలం మునగ కాయలతోనే కాకుండా మునగ ఆకులు, మునగ గింజలు, కూడా అమ్ముకునే అవకాశం ఉందన్నారు. ఈ సాగు ద్వారా తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, రాష్ట్రా ల్లోని రైతులు అధిక లాభాలు పొందుతు న్నారన్నారు. భద్రాద్రి జిల్లాలో మునగసాగుకు అనువైన వ్యవసాయ భూమి ఉందన్నారు. ఈ ఎండాకాలం లో పొలాలను ఖాళీగా వదిలేయకుండా తక్కువ నీటి ఖర్చుతో మునగ సాగు చేయొచ్చుయని. మునగ సాగుతో ఇతర పంటల కంటే ఎక్కువ లాభాలు పొందవచ్చు అన్నారు. ఈ మునగ సాగుకు మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం (ఎన్.ఆర్.ఈ.జి.ఎస్) ద్వారా చిన్న, సన్న, కారు రైతులకు గుంటలు తీయడం, మొక్కలు నాటడం, ఎరువులు వేయడం, మొక్కల పరిశీలన సంరక్షణ, కూలీల ఖర్చులు, మొత్తం ఈ పథకం ద్వారా ఉచితంగా పొందవచ్చు అన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఒక ఎకరానికి కూలీల ఖాతాలకు రూ 76, 866 రూపాయలు, పంట మెటీరియల్ ఖర్చుల కింద రూ 34,500 రైతుల ఖాతాల్లో జమ అవుతాయన్నారు. ఎకరం మునగ సాగుకు కేవలం రైతులకు అయ్యే ఖర్చు రూ 17,874 రూపాయలు మాత్రమేనన్నారు. ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా 200 ఎకరాల్లో మునగసాగు చేపట్టడం జరిగిందన్నారు. అలాగే ఈ మునగ సాగు పామాయిల్, పత్తి, కొబ్బరి, తోటల్లో కూడా అంతర్ పంటగా సాగు చేసుకోవచ్చున్నారు. ఇప్పటివరకు ఏ పంటలపై కూడా ప్రభుత్వం ఇవ్వని వెసులుబాటు మునగ సాగుపై ఇవ్వటం జరిగిందని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మునగ సాగు చేసి అధిక దిగుబడులు, లాభాలు పొంది ఆర్థికంగా రైతులు ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బి సంధ్యారాణి, ఎంపీడీవో బయ్యారపు అశోక్, అగ్రికల్చర్ ఏడిఏ పి రవికుమార్, ఏవోలు జి వినయ్, జి అనూష, ఇరు మండలాల ఏపీఎంలు, ఏపీవోలు, ఉపాధి హామీసిబ్బంది, వ్యవసాయ విస్తరణ శాఖ అధికారులు, ఇరు మండలాల రైతులు పాల్గొన్నారు.

## ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్‌ను కలిసిన మాధవ్ నాయక్

కొత్తగూడెం టౌన్, నవంబర్ 12 - ప్రభాతవార్త:



సింగరేణి హెడ్ ఆఫీస్ లో ఎస్సీ, ఎస్టీ లైజన్ సెల్ ఆఫీస్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ,ఎస్టీ కమిషన్ చైర్మన్ శ్రీ బక్కి వెంకటయ్యను సింగరేణి లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై జె బి సి సి ఐ సభ్యులు , ఏ బి కే ఎం ఎస్ కార్యదర్శి పి మాధవ నాయక్ వివరించినారు. ..సింగరేణి కాలరీస్ కంపెనీలో పని చేస్తున్న వారు సుమారు 80 శాతం ఎస్సీ ,ఎస్టీ సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులే ,వీరు గత 25 సంవత్సరాల నుండి సుమారు 30 వేల మంది సింగరేణిలోని వివిధ డిపార్టుమెంటులలో కాంట్రాక్టు కార్మికులుగా పని చేస్తున్నార.. కోల్ ఇండియా లో అమలు చేస్తున్న హై పవర్ కమిటీ వేతనాలను లేదా జీవోనంబర్ 22 ను అమలు చెయ్యాలని అదేవిధంగా సెప్టెంబర్ 9 నుండి 26 వరకు 18 రోజులు సుదీర్ఘమైన సమ్మె 2022 సంవత్సరంలో చేసినారని 26 9 2022 నాడు డిప్యూటీ సెంట్రల్ లేబర్ కమిషనర్ హైదరాబాద్ సమక్షంలో జరిగిన ఒప్పందాన్ని వెంటనే అమలు చేయుటకు చర్యలు తీసుకోవాలని కాంట్రాక్ట్ కార్మికుల కుటుంబ సభ్యులకు సింగరేణి హాస్పిటల్ లో మెడికల్ సౌకర్యం కల్పించాలని వారిని కోరినారు ఈ విషయంపై తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య గారు సానుకూలంగా స్పందించినారు. ఈ కార్యక్రమంలో ఇనపనూరి నాగేశ్వరరావు , దొడ్డి నిర్మల, ఎడ్ల రాకేష్ ,లావడియ సంతోష్, గుర్రం సృజన్, మందా అజయ్, తదితరులు పాల్గొన్నారు

## మొక్కలు నాటిన సీఐ నాగరాజు

కొత్తగూడెం టౌన్, నవంబర్ 12 - ప్రభాతవార్త:



పర్యావరణ పరిరక్షణకై గత రెండు సంవత్సరాలుగా ప్రతిరోజు మొక్కలు నాటుతున్న చిన్నారి మూడ్ విశ్వామిత్ర చౌహాన్ మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలంలో ఉన్న షీటీం ఏ హెచ్ టి యు ఆఫీస్ ఆవరణంలో సీఐ నాగరాజుతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కొమరయ్య, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్స్ పాల్గొని ఎర్రచందనం మొక్కను నాటారు.

## మాతృస్వామ్య వ్యవస్థ నిర్మాణంతో సమస్యలు పరిష్కారం

కురవి,నవంబర్12,ప్రభాతవార్త:

మాతృస్వామ్య వ్యవస్థ నిర్మాణంతో మహిళల సమస్యలు పరిష్కారం అవుతాయని భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో పద్మ అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సమావేశానికి ఏపూరి లతాదేవితో కలసి పాల్గొని మాట్లాడుతూ స్త్రీ విముక్తి పోరాటాలు విజయవంతం కావాలని అందుకు మహిళలు క్రీయాశీల పోరాటాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మహిళా సాధికారిత దిశగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మద్యాన్ని నిషేదించి అశ్లీల సాహిత్యాన్ని, సమాచార వ్యవస్థను అరికట్టి స్త్రీ రక్షణకు పాటుపడాలన్నారు. ఈ సమావేశంలో నల్లు సుధాకర్‌రెడ్డి, మామిండ్ల సాంబలక్ష్మి, కరణ రాజన్న, ఫాతిమా, యాకమ్మ, పద్మ, లక్ష్మి, రాణి, మాలి, హలిమ, మాదవి, భాగ్యమ్మ, రాజన్న, ఉపేంద్ర, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ**

## తరుణ్ కుటుంబానికి 25 లక్షలు ఎక్స్గ్రేషియా ప్రకటించాలి



జూలూరుపాడు ప్రభాతవార్త:

చింతల్ తండాలో విద్యుత్ షాక్కు గురై మృతి చెందిన గ్రామపంచాయతీ మల్టీపర్పస్ కార్మికుడు తరుణ్ కుటుంబానికి 25 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని కుటుంబాల వారికి ఉద్యోగాన్ని ఇవ్వాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ( టి యు సి ఐ అనుబంధం) కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏదులాపురం గోపాలరావు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాప్రంద మండల కార్యదర్శి బానోత్ ధర్మాలు డిమాండ్ చేశారు గత ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల పట్ల మొండివైఖరితో నిర్లక్ష్యంగా వ్యవహరించిందని నేడు అధికారులు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులకు మేలు చేసేందుకు కృషి చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు ప్రభుత్వం తక్షణమే మృతుని కుటుంబాన్ని ఆదుకోవాలని లేని యెడల ఆందోళన చేపడతామని హెచ్చరించారు ఇరువెంట టి యు సి ఐ జిల్లా కోశాధికారి పెద్ద బోయిన సతీష్ ఎం రాజశేఖర్ పంచాయతీ కార్మికులు ధనవంతురావ్ వీర్య రాము సేవియా తదితరులు పాల్గొన్నారు

## ఉద్యోగుల ఆర్థిక హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వం : టిపిటిఎఫ్

పాల్వంచ టౌన్, నవంబర్ 12 - ప్రభాతవార్త:

ప్రభుత్వంలో భాగమై ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేసే గురుతర బాధ్యతలను నిర్వహిస్తూ, ప్రభుత్వ అభివృద్ధిలో సహకారాన్ని అందిస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయుల ఆర్థిక హక్కులను, న్యాయమైన ఆర్థిక రాబడిపై ఆంక్షలు విధించడం ప్రభుత్వాలకు సరికాదని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.నాగిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.తిరుపతి లు అన్నారు. పాల్వంచ పట్టణంలోని కేటీపీఎస్ ఏ కాలనీలో గల ఓసి ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు బి.రాజు అధ్యక్షతన ఆదివారం జరిగిన తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనరల్ కౌన్సిల్ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎన్నికల నిర్వహకులుగా హాజరై వారు మాట్లాడుతూ... ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ఇవ్వాల్సిన నూతన పిఆర్సి అమలు, ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఇవ్వాల్సిన నాలుగు పెండింగ్ డిఏలు మంజూరు, సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ పునరుద్ధరణ, జీవో 317 లో స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులను స్థానికత ఆధారంగా బదిలీ చేస్తామని అధికారంలోకి రావడానికి ఇచ్చిన హామీల అమలును రాష్ట్ర ఆర్థిక పరిస్థితులకు ముడి పెట్టడం పాలకులకు తగదని, ఉద్యోగ ఉపాధ్యాయుల విషయానికి వచ్చినప్పుడు మాత్రమే రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు గుర్తుకు రావడం తగదని వారన్నారు. ఉద్యోగులను ద్వితీయ శ్రేణి పౌరులుగా చూడటం సరైనది కాదన, ప్రభుత్వంలో ఒక భాగంగా చూడాలని గత రెండున్నర సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని, ప్రాథమిక పాఠశాలలకు ప్రధానోపాధ్యాయుల పోస్టులు మంజూరు చేయాలని, పెండింగ్లో ఉన్న గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల సమస్యలన్నింటిని వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం జరిగిన ఎన్నికలలో జిల్లా అధ్యక్షులుగా జి.హరిలాల్, ప్రధాన కార్యదర్శిగా బి.రాజు, ఉపాధ్యక్షులుగా జె.రాంబాబు, జె.స రళ, టి.సత్తిబాబు, పి.గంగరాజు, వి.సరియా, జె.మహేష్ కార్య దర్శు లుగా బి.రమేష్, డి.ఉమాదేవి, జి.కిషన్, జి.భాగ్యరావు, మహమ్మద్ ఆసియా బేగం, బి.హనుమంతు రాష్ట్ర కౌన్సిలర్లుగా బి.ప్రసాదరావు, కె.ముత్తమ్మ కె.మాధవరెడ్డి జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ గా ఏ.రామ్ చంద్ లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు వారు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో వివిధ మండలాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు జిల్లా కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# వాతావరణంలో మార్పులను రైతులు గమనించాలి

*చింతకాని నవంబర్ 12 (ప్రభాత వార్త)*

మండల పరిధిలోని చింతకాని ,పందిలపల్లి గ్రామాలలో మిర్చి, వరి, పత్తి పంటలను మధిర ఏ డి ఏ స్వర్ణ విజయ చంద్ర , వైరా కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ శాస్త్రవేత్త కె.రవికుమార్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... జిల్లాలో చాలా ప్రాంతాల్లో గత కొద్ది రోజులుగా మారుతున్న వాతావరణ మార్పుల దృష్ట్యా, వర్షాలు కురవడం పగటిపూట ఉబ్బ వాతావరణం ఉండడంతో వరిలో బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు సుడిదోమ ఆశిస్తున్నట్లు గమనించడం జరిగిందన్నారు వాతావరణంలో వస్తున్న మార్పులను రైతులు ఎప్పటికప్పుడు పంటలను పరిశీలిస్తూ యాజమాన్య పద్ధతులు చ ే ఎ ్ ట ా ల న ా ్ ం ్ ం వరిలో: బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు... ..వరిలో ఆకు ఎండు తెగులు ఆశించినప్పుడు ఆకుల పైన పసుపు రంగు మచ్చలు ఏర్పడి, అంచుల వెంబడి అలల మాదిరిగా ఎండిపోవడం జరుగుతుందనీ,చాలా పొలాల్లో బ్యాక్టీరియా ఎండాకు తెగులు వ్యాపిస్తుందని ఆయన అన్నారు తెగులు లక్షణాలు గమనించిన వెంటనే పైపాటుగా నత్రజని ఎరువును వేయడం తాత్కాలికంగా నిలిపివేయాలనీ ..ఈ తెగులును పూర్తిగా నివారించడానికి ఎలాంటి మందులు లేవని రైతులు దీనిని గమనించాలనీ తెలిపారు ఈ తెగులు లక్షణాలు తొలిదశలో గమనించినట్లైతే కొంతవరకు వ్యాప్తిని నివారించడానికి ప్లాంటమైసిన్ లేదా పోషమైసిన్ 0.2 గ్రా లేదా అగ్రిమైసిన్ 0.4 గ్రా లీటరు నీటికి కలిపి పిచికారి



చేయాలనీ అలాగే వరి పంట పూతదశలో ఉన్నప్పుడు కాపర్ శిలీంధ్రనాశినులను పిచికారి చేయరాదన్నారు ముఖ్యంగా ఈ తెగులు సమగ్ర యాజమాన్య చర్యలలో భాగంగా అఖరి దఫాగా పొటాష్ ఎరువును (1520 కిలోలు/ ఎకరానికి) వర్షాలు తగ్గిన తర్వాత వేయాలనీ పొలంలో పాత నీరు తీసి కొత్తనీరు పెట్టడం చేయాలన్నారు..సుడిదో మ..అలాగే వరిలో సుడిదోమ ఆశిస్తున్నట్లు గమనించడం జరిగిందనీ విస్తారంగా వర్షాలు కురిసి, గాలిలో అధిక తేమ శాతం, ఉక్కపోత వాతావరణం ఉండటం లాంటి పరిస్థితులలో సుడిదోమ ఉదృతిని గమనించడం జరిగిందన్నారు చివరి దఫా నత్రజని ఎరువులు వేసే రైతులు సుడిదోమ ఉధృతిని బట్టి నత్రజనిని 2025 కిలోలు మించి వేయకూడదని అన్నారు దోమ ఉధృతిని బట్టి పొలాన్ని అడపా దడపా గా అరగట్టాలనీ వారు తెలిపారు ఈ పురుగు పిల్ల దశలో (తెల్లని దోమలు మొక్కల మొదళ్ళ వద్ద) గమనిస్తే బ్యుప్రోఫెజిన్ 1.6 మి.లీ. లేదా ఎసిఫేట్ + ఇమిడాక్లోప్రిడ్ మిశ్రమ మందు 1.5గ్రా లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలనీ . ..పిల్ల , పెద్ద పురుగులు కలిపి దుబ్బుకి 2025 దోమలు ఉన్న దశలో డైనోటెఫ్యూరాన్ 0.4గ్రా లేదా పైమెట్రోజైన్ 0.6గ్రా. లేదా ట్రైఫ్లూమెజోఫైరిమ్ 0.485 మి.లీ. లేదా ఎథిప్రోల్ + ఇమిడాక్లోప్రిడ్ 0.25 గ్రా. ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలనీ పొలంలో నీటిని తగ్గించి పాయలు తీసి మొక్కల మొదళ్ళు తడిచేలా పిచికారి చేస్తే దోమ ఉధృతి బాగా తగ్గుతుందన్నారు మిరపలో ఆశిస్తున్న కొమ్మకుళ్ళు తెగులు... ప్రస్తుతం మిరప పూత పిందె దశలో ఉందనీ.. ఈ దశలో ఉన్న మిరపలో ప్రస్తుతం మారుతున్న వాతావరణ మార్పుల దృష్ట్యా మిరప పంటలో "కొమ్మ కుళ్ళు తెగులు"ఆశించటం జరుగుతుందని ఈ తెగులును తొలి దశలో గుర్తించి, సకాలంలో సస్యరక్షణ చర్యలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులు కి వివరించడం జరిగిందన్నారు కొమ్మ కుళ్ళు తెగులుముఖ్య గుర్తింపు లక్షణాలు..మొదట గోధుమ రంగు నీటి మచ్చలు కొమ్మల భాగాల మీద ఏర్పడి కొమ్మలు, కాండం భాగాలు కుళ్ళి, వడలి ఎండి పోతాయి. ..కుళ్ళిన కొమ్మల భాగాల మీద శిలీంధ్ర బీజాలు కనిపిస్తాయి. అనుకూల వాతావరణ పరిస్థితులు ..చిరుజల్లులు , మంచు వాతావరణం అనుకూలంగా వుంటుందన్నారు నివారణ చర్యలు నివారణకు గాను కాపర్ ఆక్సీ క్లోరైడ్ 30గ్రా. + (స్ట్రెప్టోసైక్లిన్ 1 గ్రా. 10 లీటర్ల నీటికి లేదా పైరాక్లోస్ట్రోబిన్ + మెటిరామ్ 3 గ్రా. లేదా క్రిసాక్సి మిథైల్ 44.3 ఎస్.సి 1 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు అనంతరం చింతకాని రైతువేధికలో ఏర్పాటు చేసిన రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ పాల్గొన్నారుఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీ. మానస వ్యవసాయ విస్తరణ అధికారులు రాము,ఆయేషా, సుప్రజ, కార్తీక్, కల్యాణి ,తేజ , రైతులు పాల్గొన్నారు.

# వందేళ్ల పోరాట చరిత్ర సిపిఐది.సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు

*బోనకల్: ప్రభాతవార్త*

అనునిత్యం ప్రజా, కార్మిక, కర్షక సమస్యల పరిష్కారానికి పోరాడిన సిపిఐకి వందేళ్ల పోరాట చరిత్రను కలిగి ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ అన్నారు. మండలంలోని రాపల్లి గ్రామంలో సిపిఐ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రైతాంగసాయుధపోరాట యోధులు నల్లమల్ల సత్యనారాయణ, చింతపట్ల గోపయ్యలు సిపిఐ అభివృద్ధి కోసం కీలక భూమిక పోషించరన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదులను ఈ దేశం నుండి తరిమిసేందుకు సాగిన స్వాతంత్ర సమరశీల పోరాటంలో సిపిఐ అశేష త్యాగాలను



చేసిందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని నడిపించి 4 వేల గ్రామాలకు పైగా విముక్తి చేసి పదిలక్షల ఎకరాల భూములను పేదలకు పంచిన ఘనత ఒక్క సిపిఐకే దక్కిందని అన్నారు. వందేళ్ల సిపిఐ సుదీర్ఘ పోరాటాలలో అనేక హక్కులను, చట్టాలను సాధించిందని అన్నారు. సిపిఐ 100 యేళ్ల పోరాట చరిత్రను ఇంటి ఇంటికి తెలిసేలా ప్రచార కార్యక్రమాలను చేయాలని సిపిఐ శ్రేణులకు సూచించారు. 2025 సభ్యత్వం చేర్పింపు, పునరుద్దరణ లక్ష్యాలను పూర్తి చేసి గ్రామస్థాయి నుండి మండల స్థాయి, ప్రజా సంఘాల మహాసభలను నిర్వహించేందుకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, జిల్లా సమితి సభ్యులు ఏనుగు గాంధీ, రాపల్లి సిపిఐ శాఖ కార్యదర్శి ఏనుగు రామకృష్ణ, మండల నాయకులు ఏనుగు రవికుమార్, కొంగర రామారావు, ఏనుగు వేణు, మడుపల్లి నరేష్, ఏనుగు జయప్రద, ఏనుగు ప్రవీణ, ఉపేందరావు, తోట అయోధ్య పాల్గొన్నారు.

## మండల వ్యవసాయ శాఖ అధికారిగా వినయ్ కుమార్

*బోనకల్. ప్రభాతవార్త*

మండల వ్యవసాయ శాఖ నూతన అధికారిగా పసునూరి వినయ్ కుమార్ మంగళవారం అధికార భాధ్యతలను స్వీకరించారు. రైతు వేదిక కం వ్యవసాయ కార్యాలయంలో అధికార బాధ్యతలను స్వీకరించారు. పసునూరి విజయ్ కుమార్ 2022 మండల వ్యవసాయ శాఖ అధికారి బ్యాచ్ కి చెందినవారు. ఆనాటి కెసిఆర్ ప్రభుత్వం మండల వ్యవసాయ శాఖ అధికారుల నియామకం కోసం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఫలితాలను కూడా ప్రకటించింది. కానీ నియామక పత్రాలను మాత్రం ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వంఅధికారంలోకి వచ్చిన తర్వాత నూతన మండల వ్యవసాయ శాఖ అధికారులకునియామకపత్రాలను అందజేసింది. హైదరాబాదులో ముఖ్యమంత్రి నుంచి పసునూరి వినయ్ కుమార్ నియామక పత్రాన్ని అందుకున్నారు. ఇంతకుముందు ఇక్కడ మండల వ్యవసాయ శాఖ అధికారిగా పనిచేసిన కొండూరి విజయభాస్కర్ రెడ్డి భద్రాచలం బదిలీపై వెళ్లారు. మండల వ్యవసాయ శాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించి నపసునూరి వినయ్ కుమార్ ను వ్యవసాయ విస్తరణ అధికారులు నాగినేని నాగసాయి, బంధం త్రివేణి, గోగుల హరికృష్ణ, బంధం రజిత, పండగ అనూష, షేక్ హుస్సేన్ సాహెబ్ శాలువా కప్పి స్వాగతం పలికారు.

## నిబంధనలు సడలించి పత్తి కొనుగోలు చేయాలి

*(మధిర ప్రభాతవార్త)*

ప్రత్తి కొనుగోలు నిబంధనలను సిసిఐ సడలించాలని సిసిఐ కొనుగోలు చేపట్టాలని సిపిఎం పార్టీ, అనుబంధ తెలంగాణ రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మధిర తాసిల్దార్ కార్యాలయం వద్ద సీసీఐ కొనుగోలు ప్రక్రియ పట్ల నిరసన వ్యక్తం చేసిన నాయకులు కార్యాలయ అధికారికి వినతిపత్రాన్ని అందజేశారు. రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు పాపినేని రామ నరసయ్య మందా సైదులు శీలం నరసింహారావు మాట్లాడుతూ, సి సి ఐ అమలు చేస్తున్న నిబంధనలు రైతులకు ప్రతిబంధకాలుగా మారాయన్నారు. సి సి ఐ ప్రస్తుతం అమలు చేస్తున్న తేమశాతాన్ని 12 శాతం నుండి 20 శాతానికి పెంచాలని, క్వింటాపత్తి ధర రూ. 15 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో అమ్మకానికి సిద్ధంగా ఉన్న పత్తిని ఏఈవోలు సందర్శించి తేమ శాతాన్ని పరీక్షించి రైతులకు సహకరించాలనీ కోరారు. తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతుల పక్షాన చేస్తున్న డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా పరిగణలోకి తీసుకొని పత్తి కొనుగోలుకు ఏర్పాట్లతో పాటు అధికారులు కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెల్లప్రోలు రాధాకృష్ణ పల్లికంటి విల్సన్ వడ్రానపు మధు తదితరులు పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## ఏవోగా సాయిశివ

*ఎర్రుపాలెం, నవంబర్ 12, ప్రభాతవార్త:*



ఎర్రుపాలెం మండల వ్యవసాయశాఖ అధికారిగా బోయినపల్లి సాయిశివ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో పనిచేసిన ఏవో బదిలీ కాగా ఆయన స్థానంలో సాయిశివ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమకు ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారానికి కృషిచేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఏఈవోలు ఏవో సాయిశివకు స్వాగతం పలికారు.

## నూతన సభ్యులకు రూ.25.29లక్షల చెక్కుల పంపిణీ



*ఎర్రుపాలెం, నవంబర్ 12, ప్రభాతవార్త:*

అయ్యవారిగూడెం సొసైటీ ఆధ్వర్యంలో 29మంది నూతన సభ్యులకు రూ.25.29లక్షల చెక్కులను సొసైటీ చైర్మన్ అనుమోలు సాంబశివరావు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు సంఘం అభివృద్ధికి కృషిచేయాలని సూచించారు. రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ దివ్య, అసిస్టెంట్ మేనేజర్ సుధాకర్, క్యాషియర్ మౌనిక, జానీ, సంఘం సెక్రటరీ మోహన్‌రావు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఎర్రుపాలెం గ్రామాభివృద్ధికి రూ.18కోట్లు మంజూరు చేయటం పట్ల హర్షం

*ఎర్రుపాలెం, నవంబర్ 12, ప్రభాతవార్త:*

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఎర్రుపాలెం గ్రామాభివృద్ధికి రూ.18కోట్లు మంజూరు చేయటం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ఎర్రుపాలెంలో జరిగిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో భాగంగా రింగ్‌సెంటర్‌ను పూర్తి అధునాతన సౌకర్యాలతో డివైడర్స్, సెంట్రల్ లైటింగ్, ఉద్యానవనాలతో సుందరంగా ఆధునీకరించటం కోసం భట్టి విక్రమార్క నిధులు విడుదల చేయటం హర్షణీయమన్నారు. నిధులు విడుదల చేయటం పట్ల భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మల్లెల లక్ష్మణ్‌రావు, కడియం శ్రీనివాసరావు, సూరంశెట్టి భాస్కర్‌రావు, కోటపాటి తిరుమలరావు, మొగిలి అప్పారావు, గుర్రాల పుల్లారెడ్డి, బుర్రా నారాయణ, సూరంశెట్టి రాజేష్, మెట్టు కృష్ణ, దేవరకొండ వెంకటరత్నం, గూడేటి బాబూరావు, నంద్రు జనార్ధన్, దేవరకొండ ఏసు, కోలకంటి వీరవసంతరావు, వేములపల్లి వాసు పాల్గొన్నారు.

## విధుల్లో చేరిన వ్యవసాయ అధికారి

*(మధిరరూరల్ ప్రభాతవార్త)*



మధిర మండల వ్యవసాయ అధికారిగా కే సాయి దీక్షిత్ మంగళవారం విధుల్లో చేరారు. ఇటీవలే జరిగిన బదిలీలలో భాగంగా ఇక్కడ పనిచేస్తున్న డీఎన్ కే శ్రీనివాస్ కు బదిలీ అయిన సంగతి తెలిసిందే.

# మొక్కా..మొక్కా ఎందుకు ఎండినవ్...?

**నీళ్లు లేక అఘోరిస్తున్న మొక్కలు**

**పట్టించుకునే నాథుడు లేక**

**నిట్టనిలువున ప్రాణాలు వదులుతున్న వైనం**

**అలంకార ప్రాయంగా డ్రిప్ సిస్టం**

**దుర్వినియోగం అవుతున్న ప్రజాధనం**

**కూసుమంచి మండలకేంద్రంలోని**

**డివైడర్‌లలో మొక్కల దుస్థితికి**

**కారకులెవరు..??**

**విపరీతంగా పెరిగిన కలుపుమొక్కలు**

**నిర్వహణ లోపంతో ఎండిపోతున్నా**

**పట్టించుకోని మండల, గ్రామాధికారులు**

మొక్కామొక్కా ఎందుకెండినవ్ అని మండల ప్రజలు మొక్కను అడిగితే...నాకేం తెలుసు ఎంపీడీవో, తహసీల్దార్‌ను అడుగు అన్నదంట. ఎంపీడీవో, తహసీల్దార్‌ను అదేమాట అడిగితే..మాకేం తెలుసు ఎంపీవోను అడుగండి అన్నరంట...అయ్యో మొక్కలు అఘోరిస్తున్నాయే అని ఎంపీవోను అడిగితే..నాకేం తెలుసు ఉపాధి హామీ ఏపీవోను అడగండి అన్నరంట..ఏపీవో సార్ మొక్కలు ఎందుకు ఎండుతున్నాయంటే... నాకు తెలియదు ఏడీఏ, ఏవో, ఏపీఎం ఇంకా ఎందరో అధికారులు ఉన్నారు వాళ్లనడగండి అన్నరంట...అప్పుడు మండల ప్రజలు మరలా మొక్క దగ్గరికే వచ్చి ఎవరూ సరైన సమాధానం చెప్పడంలేదని విన్నవించగా మొక్క ఫక్కున నవ్వి..ఓ అమాయక జనులారా వీళ్లంతా నన్ను నాటేనాడు హడావిడి చేసేవారే..అసలు పంచాయతీ కార్యదర్శి పట్టించుకోకుంటే ఎండిపోనా ఏంటి...అని మొక్క సమాధానం చెప్పింది..

**కూసుమంచి, నవంబర్ 12 (ప్రభాతవార్త) :** ఏడుగురు రాజులు వేటకెళ్లి ఏడు చేపలు తెచ్చిన కథలో చేప ఎందుకు ఎండలేదో ఇతివృత్తం కథ సారాంశం అయితే.. ఏడుగురికంటే ఎక్కువ మంది అధికారులు ఉండి కూడా కూసుమంచి మండలకేంద్రంలో నాలుగు వరుసల రహదారి మధ్యలో నిర్మించిన డివైడర్‌లో నాటిన మొక్కలు ఎందుకు ఎండిపోతున్నాయో ఇక్కడ ఈ కథనంలో సారాంశం..ఆ కథలో ఏడుగురు రాజులు ఉండికూడా చేప ఎందుకు ఎండలేదో కారణం ఉన్నట్లుగానే... ఈ కథనంలో ఇంతమంది అధికారులు ఉన్నా మొక్క ఎండిపోవడం సారంశం. వారి చిత్తశుద్ధికి, కార్యదక్షతకు పరాకాష్ట. నిత్యం మండలకేంద్రానికి ఇదే మార్గంలో ఎమ్మార్వో, ఎంపీడీవో, ఎంపీవో, ఏపీవో, ఏపీఎం, ఎంఈవో, ఏడీఏ, ఏవో ఒక్కరేమిటి ప్రభుత్వ అధికారులంతా కార్యాలయాలకు వచ్చే రాజమార్గం. అయినా వారికి ఈ డివైడర్‌లో మొక్కలు కనిపించవు. వాటి సంరక్షణ అంతకంటే పట్టదు.





**పనిచేయని డ్రిప్ సిస్టం..:** డివైడర్‌లో నాటిన మొక్కలకు నీరు అందించేందుకు గతంలో డ్రిప్ సిస్టం ఏర్పాటు చేశారు. అవి ప్రస్తుతం పనిచేయక చుక్క నీరు అందక మొక్కలు మొత్తం అంపశయ్యపై ఉన్నాయి. అయినా మండల అధికారులు, గ్రామాపంచాయతీ సెక్రటరీ నిమ్మకు నీరెత్తినట్లు ఉండడంతో మొక్కలు నిట్టనిలువున ఎండిపోతున్నాయని మండలకేంద్రానికి వచ్చే పలు గ్రామాల ప్రజలు ముక్కున వేలు వేసుకుంటున్నారు. మండల అధికారులంతా ప్రయాణించే మార్గంలో నాటిన మొక్కల పరిస్థితే ఇంత దీనావస్థలో ఉంటే ఎలా అని ప్రశ్నిస్తున్నారు.

**ప్రభుత్వ కార్యక్రమాలలోనే హడావిడి..:** ప్రభుత్వ కార్యక్రమాలలోనే హడావిడి చేసి, అక్కడక్కడ మొక్కలు నాటే అధికారులు నాటిన మొక్కలను ఎన్నిటంటిని సంరక్షించారు. ఎన్నిమొక్కలు నేడు జీవంతో ఉన్నాయనేది ఇక్కడ ఉత్పన్నమవుతున్న ప్రశ్న. అసలు నాటిన మొక్కలపై చిత్తశుద్ధి ఉంటే వాటి సంరక్షణ ఎందుకు మరుస్తారు. ఏదో మొక్క నాటామా, ఫోటో దిగామా వెళ్లామా అన్నట్లుగేనే వ్యవహరిస్తున్నారు తప్ప అధికారులు ఎవరూ బాధ్యతగా మొక్కల సంరక్షణ చేపట్టడంలేదనేది కూసుమంచి డివైడర్‌లోని మొక్కల దుస్థితి చూస్తేనే అర్థం అవుతుంది. మొక్క నాటి ఫోటో దిగే అధికారులున్నంత కాలం పరిస్థితి ఇలానే ఉంటుందని మండల వాసులు ఆరోపిస్తున్నారు.

**ఇప్పటికైనా మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలి..**

మండలకేంద్రంలోని డివైడర్‌లో నాటిన మొక్కల సంరక్షణకు తహసీల్దార్, ఎంపీడీవో, ఎంపీవో, ఏపీవో, ఏపీఎం, ఎంఈవో, ఏడీఏ, ఏవో తదితర అధికారులంతా ఒకరికొకరు సమన్వయం చేసుకుని లోపం ఎక్కడ జరిగిందో వెంటనే చర్యలు తీసుకుని మొక్కలకు ప్రాణం పోయాల్సిందిగా మండలవాసులు కోరుతున్నారు.

**గుండా ఉపేందర్‌రెడ్డి..**
**బీజేపీ జిల్లా నాయకులు..**

డివైడర్‌లో నాటిన మొక్కలు ఎండిపోవడానికి అధికారుల నిర్లక్ష్యమే కారణం. ఏ ఒక్కరు వాటి సంరక్షణ పట్టించుకోకపోవడంతో, ప్రధానంగా పంచాయతీ అధికారులు ఉదాసీన వైఖరితో నేడు ఈ మొక్కలకు ఈ స్థితి వచ్చింది. పంచాయతీ అధికారులు పట్టించుకోకపోవడాన్ని మండల అధికారులకు మొక్కల స్థితి కనిపించక పోవడం దురదృష్టం. వెంటనే వాటికి నీరు అందించి కాపాడాలి..

**కనకం మైసయ్య**
**కాంగ్రెస్ సీనియర్ నాయకులు**

డివైడర్‌లో నాటిన మొక్కల సంరక్షణకు ఏర్పాటు చేసిన డ్రిప్ సిస్టం ఎందుకు పనిచేయడంలేదో అధికారులు వివరణ ఇవ్వాలి. వెంటనే మరమ్మతులు చేపట్టి నీరు అందించాలి. అక్కడక్కడ డ్రిప్ పైలులు కూడా రహదారిపై పడడంతో వాహనాలు తొక్కి ధ్వంసం అయినాయి. వాటిని వెంటనే పునరుద్ధరించాలి. డివైడర్‌లో నాటిన మొక్కల కంటే వాటి చుట్టూ పెరిగిన కలుపు మొక్కలే అధికంగా ఉన్నాయి వాటిని తొలగించాలి.

## ఏకలవ్య పాఠశాలలో విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**పొదెం వీరయ్య**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



దుమ్ము గూడెం మండలంలోని లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న ఏకలవ్య మోడల్ స్కూల్‌లో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులపై సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకుని విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య ఏకలవ్య సిబ్బందిని ఆదేశించారు. ఇటీవల ఏకలవ్య పాఠశాలలోని పలు సమస్యలు, సంఘటనలు జరగడంతో మంగళవారం ఆయన ఏకలవ్య పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాల గురించి విద్య గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఇటీవల ఏకలవ్యలో చదువుతున్న ఇంటర్ విద్యార్థిని గడ్డి మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటనపై సిబ్బందిని వివరాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల నిర్వహణ తీరులో మార్పు రావాలని, ఏజెన్సీలో ఉన్న పాఠశాలలో విద్యార్థుల విద్యాభివృద్ధి, క్రమశిక్షణ మెరుగు పరిచే విధంగా విద్యాబోధన చేయాలని ఆర్సీవో నాగార్జునరావును ఆదేశించారు.

**-తహసిల్దార్ కార్యాలయంలో పొదెం వీరయ్యకు సన్మానం**

ఏకలవ్య పాఠశాల సందర్శన అనంతరం దుమ్ముగూడెం తహసిల్దార్ కార్యాలయాన్ని పొదెం వీరయ్య సందర్శించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్, సిబ్బందితో ఆయన మాట్లాడారు. కార్యాలయానికి వచ్చిన పొదెం వీరయ్యను తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్, సిబ్బంది శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో సున్నం సమ్మయ్య, గిర్ధావర్ కల్లూరి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వీరమాచినేని వినీల్, పూజారి సూర్యచంద్రరావు, జిల్లా సోషల్ మీడియా అధ్యక్షుడు కనుబుద్ధి దేవా, గడ్డం బాలాజీ, కెల్లా శేఖర్, హరికృష్ణ, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, రెవెన్యూ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణిలో ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తాం

**- హెడ్డాఫీస్‌లో లైజన్ సెల్‌ను ఏర్పాటు చేయడం హర్షణీయం**

**- ప్రారంభోత్సవంలో రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**



**కొత్తగూడెం, నవంబర్ 12 - ప్రభాతవార్త:** సింగరేణి ప్రధాన కార్యాలయము నందు సింగరేణి సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్ ఆదేశాల మేరకు మంగళవారం నాడు సింగరేణి సంస్థ నందు పని చేసే ఎస్‌సి, ఎస్‌టి ఉద్యోగుల సమస్యల పరిష్కారము కోసం లైసన్ సెల్ ఆఫీస్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గౌరవ తెలంగాణ రాష్ట్ర ఎస్‌సి, ఎస్‌టి కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, విశిష్ట అతిథి గా డైరక్టర్ (పి పి, పా) జి.వేంకటేశ్వర రెడ్డిలు హాజరై శిలాఫలకాన్ని ఆవిష్కరించి లైసన్ సెల్ ఆఫీస్ ను ప్రారంభించారు. ఈ సంధర్భముగా రాష్ట్ర ఎస్‌సి ఎస్‌టి కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ... సింగరేణి సంస్థ లో పని చేసే ఎస్‌సి, ఎస్‌టి ఉదోగస్తుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు వీలుగా ఈ రోజు మనం సింగరేణి ప్రధాన కార్యాలయము నుందు ఎస్‌సి ఎస్‌టి లైసన్ సెల్ ను ప్రారంభించుకోవటం చాలా సంతోషాదయకమని, గత నెలలో సింగరేణి భవన్ నందు నిర్వహించిన ఎస్‌సి ఎస్‌టి యూనియన్ నాయకుల సమావేశం లో సింగరేణి సంస్థ సి ఎండితో ఎస్‌సి ఎస్‌టి లైసన్ సెల్ గురించి మాట్లాడిన వెంటనే కార్యాలయ ప్రారంభానికి ఆఫీస్ ను కేటాయించి అన్ని ఏర్పాట్లు చేపించారని, డాక్టర్ బిఆర్.అంబేడ్కర్ చెప్పినట్లు బోధించు, సమీకరించు, పోరాడు అనే సిద్దాంతలను పాటిస్తూ మన ఎస్‌సి ఎస్‌టి ఉద్యోగులు అందరూ ఐకమత్యముగా ఉండి సమస్యలపై ప్రశ్నించి సాధించుకోవాలని తెలిపారు. విశిష్ట అతిథి డైరక్టర్ (పి పి) పా జి.వేంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ... సింగరేణి సంస్థ ఎస్‌సి, ఎస్‌టి ఉదోగస్తుల చిరకాల కోరిక అయిన లైసన్ సెల్ ప్రారంభించుకోవటం చాలా సంతోషం అని ఈ యొక్క ఎస్‌సి ఎస్‌టి లైసన్ సెల్ యొక్క ముఖ్య ఉద్దేశం సింగరేణి సంస్థ లో ఎస్‌సి ఎస్‌టి ఉద్యోగులకు ఏదయినా సమస్యలు ఉంటే సంబంధిత లైసన్ సెల్ ఇంచార్జ్ గారికి వ్రాతపూర్వకముగా ఇస్తే సమస్యను త్వరితగతిన పరిష్కరించుకో వచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర ఎస్‌సి ఎస్‌టి కమిషన్ సభ్యులు కే.నీలా దేవి, రాంబాబు నాయక్, కొంకటి లక్ష్మీనారాయణ, జిల్లా శంకర్, రేణికుంట్ల ప్రవీణ్, జిఎం(పర్స నల్) ఐఆర్ పిఎం కవితా నాయుడు, జిఎం మణుగూరు ఎస్‌సి చీఫ్ లైసన్ ఆఫీసర్ దుర్గం రామ్ చందర్, ఓఎస్‌డి జిఎం వీ/్న ఇల్లందు ఎస్‌టి చీఫ్ లైసన్ ఆఫీసర్ వీసం కృష్ణయ్య, సింగరేణి ఎస్‌సి ఎస్‌టి ఉద్యోగస్తుల వెల్ఫేర్ సంఘం ప్రెసిడెంట్ డాక్టర్ ఈ రాజేశ్వర్, జనరల్ సెక్రటరీ అంతోటి నాగేశ్వర రావు, సింగరేణి ఎస్‌టి ఉద్యోగస్తుల వెల్ఫేర్ సంఘం ప్రెసిడెంట్ ఏ.భాస్కర్ రావు, జనరల్ సెక్రటరీ బి.నాగేశ్వర రావు, సిఎంఓఏఐ ప్రెసిడెంట్ శ్రీ టి.లక్ష్మీ పతి గౌడ్, డిజిఎం (పర్స నల్) ఐఆర్ వింగ్ లైసన్ సెల్ ఇంచార్జ్ కే.అజయ్ కుమార్, గుర్తింపు సంఘం ఏఐటియూసి బ్రాంచ్ సెక్రటరీ రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం ఐఎన్‌టియూసి జనరల్ సెక్రటరీ సి.త్యాగరాజన్ మరియు ఎస్‌సి ఎస్‌టి యూనియన్ నాయకులు , అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.



# రోడ్లపై గుంటలు పూడ్చిన కార్పొరేటర్

*ఖమ్మం కార్పొరేషన్, నవంబర్ 12, ప్రభాతవార్త:-*

నగరంలో 19డివిజన్‌లో మమత హాస్పిటల్ రోడ్డు, సిద్ధార్థ నగర్‌లోని రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. దీంతో 19వ డివిజన్ సిపిఐ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ స్పందించి ప్రజల రాకపోకలకు ఇబ్బందిగా ఉన్న రోడ్లపై ఉన్న గుంటలను జెసిపి సాయంతో పూడిపించి, రోడ్లకు అడ్డంగా ఉన్న కొమ్మలను, చెత్తను తొలగించడం జరిగింది. డివిజన్ ప్రజలు ఎప్పటికప్పుడు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ జవాన్ నాగరాజు, తిగుళ్ల వెంకన్న, దుర్గ, పాషా, బాలు, శివరాం, మల కొండయ్య, కాట్ల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



# ఖాజీపుర హైస్కూల్‌నకు ఇండియన్ బ్యాంక్ వారి సౌజన్యంతో కూల్‌వాటర్ డిస్పెన్సరీ అందజేత

*ఖమ్మం కార్పొరేషన్, నవంబర్ 12, ప్రభాతవార్త:-*

ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 26వ డివిజన్ ఖాజీపుర హై స్కూల్‌నకు ఇండియన్ బ్యాంక్ వారి సౌజన్యంతో కూల్ వాటర్ డిస్పెన్సరీని ఖమ్మం నగర మేయర్ శ్రీమతి పునుకోలు నీరజ చేతుల మీదుగా నారాయణరావుకి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారితోపాటు సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మేయర్

*ఖమ్మం కార్పొరేషన్, నవంబర్ 12, ప్రభాతవార్త:-*

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 8వ డివిజన్ వెలుగుమట్ల నందు చందమామ సమైక్య గోపాలపురం ఆధ్వర్యంలో దొడ్డురకం, వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఖమ్మం నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతన్నలకు మద్దతు ధరను ప్రకటిస్తూ క్వింటాకు 500 రూపాయల బోనస్ ప్రకటించింది. రైతులు పండించిన దొడ్డు రకము ధాన్యం ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ధాన్యానికి మంచి గిట్టుబాటు ధర రావాలని ఉద్దేశంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని ప్రతి ఒక్క రైతు ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని మేయర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు స్థానిక కార్పొరేటర్ లాకావత్ సైదులు, మెప్మా అధికారిణి పి.సుజాత, ఏవో.కిషోర్ బాబు, ఏఈవో దివ్యమనీషా, వెంకటశ్వర్లు, సెంటర్ ఇంచార్జి, డి.లావణ్య తదితరులు పాల్గొన్నారు.



# అండర్ 14 వాలీబాల్ జట్టులో న్యూవిజన్ విద్యార్థికి స్థానం

*ఖమ్మం విద్యావిభాగం, నవంబర్ 12, ప్రభాతవార్త:*

జిల్లా స్థాయి పాఠశాల క్రీడల అండర్ 14 వాలీబాల్ బాలుర జట్టులో స్థానిక న్యూవిజన్ పాఠశాల విద్యార్థి ఎం.సాయి అక్షయ్ కుమార్ (8వ తరగతి) జిల్లా జట్టులో స్థానాన్ని కైవసం చేసుకున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ ఎం.డి అబాద్ అలీ తెలిపారు. ఖమ్మం పటేల్ స్టేడియంలో సోమవారం నిర్వహించిన ఈ పోటీలకు ఉమ్మడి జిల్లా నుంచి క్రీడాకారులు హాజరయ్యారు. మెరుగైన ప్రతిభ కనబరిచిన వారిని జిల్లా జట్టుకు ఎంపిక చేశారు. ఈనెల 16 నుంచి 18 వరకు మెదక్ జిల్లా చేగుంటలో జరగనున్న రాష్ట్ర స్థాయి అండర్ 14 పోటీలలో పాల్గొననున్నాడు. ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా జట్టులో స్థానం పొందిన న్యూ విజన్ విద్యార్థి ఎం.సాయి అక్షయ్‌కుమార్‌ను పాఠశాల అకడమిక్ డైరెక్టర్ సిహెచ్ కార్తీక్, ప్రిన్సిపల్ అబాద్ అలీ, ఉపాధ్యాయ బృందం అభినందించారు.



# పూల మొక్కలు నాటిన అధికారి

*ఖమ్మం కార్పొరేషన్, నవంబర్ 12, ప్రభాత వార్త:-*

ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని జూబ్లీ క్లబ్ నుండి కాల్వొడ్డుకి వెళ్లే దారిలో డివైడర్‌లో మొక్కలు సరిగా లేకపోవడం గమనించిన ఉద్యానవన అధికారి రాధిక అట్టి మొక్కలను తొలగించి వేరొక పూల మొక్కలను నాటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# రియల్ ఎస్టేట్ వ్యాపారి ఐపీ దాఖలు

*ఖమ్మం లీగల్, నవంబర్ 12, ప్రభాతవార్త:*

ఖమ్మం పట్టణం శుక్రవార పేటకు చెందిన దొడ్డ వెంకటేశ్వరరావు రూ.72,00,000/- రూపాయలకు దివాళా పిటిషన్ దాఖలు చేశాడు. పిర్యాది దారుడు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసేవాడు. ఈ వ్యాపారాన్ని అభివృద్ధి చేయడానికి అధిక వడ్డీలకు అప్పులు చేశాడు. బంధువుల దగ్గర, ప్రైవేట్ వ్యక్తులు, అధిక మొత్తంలో అప్పులు చేశాడు. వ్యాపారంలో తీవ్రంగా నష్టం రావడంతో, రుణదాతల నుంచి ఒత్తిడి తీవ్రం అయింది. దీంతో 9 మంది రుణదాతలను ప్రతివాదులుగా చేరుస్తూ తన న్యాయవాదులు అయిన చుంచుల మల్లిఖార్జున్, ఆర్.నారాయణ స్వామిల ద్వారా సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో దివాళా పిటిషన్ దాఖలు చేశారు. తనను దివాళా దారుగా ప్రకటించమని పిటిషన్‌లో కోర్టును అభ్యర్థించారు.




# కలెక్టర్ పై దాడిని ఖండిస్తున్నాం

## తహశీల్దార్ కార్యాలయ అధికారులు

*ప్రభాతవార్త పినపాక, నవంబర్ 12*



జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పై దాడిని తాము ఖండిస్తున్నట్లు మండల తాసిల్దార్ అద్దంకి నరేష్, కార్యాలయ సిబ్బంది మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. వికారాబాద్ జిల్లా, దుద్యాల మండలం, లగచర్ల గ్రామంలో ఔషధ పరిశ్రమల ఏర్పాటుకు స్థలసేకరణ నిమిత్తం వెళ్ళిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పై లగచర్ల గ్రామస్తులు దాడి చేయడం బాధాకరమని, ప్రజల సేవల నిమిత్తం విధులు నిర్వహించే ప్రభుత్వ అధికారులపై ఇటువంటి దాడులను ప్రభుత్వ ఉద్యోగులమైన తాము తీవ్రంగా ఖండిస్తున్నామని తెలుపుతూ తహశీల్దార్ అద్దంకి నరేష్, కార్యాలయం అధికారులు, సిబ్బంది నల్లబ్యాడ్జీలు ధరించి విధులలో పాల్గొన్నారు. తహశీల్దార్ నరేష్, డిప్యూటీ తహశీల్దార్ సమ్మయ్య, రెవిన్యూ ఇన్స్పెక్టర్ రమేష్, సీనియర్ అసిస్టెంట్ రమేష్, సర్వేయర్ నరేష్, జూనియర్ అసిస్టెంట్ సురేష్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కలెక్టర్‌పై దాడి పట్ల రెవెన్యూ ఉద్యోగుల నిరసన



*అశ్వాపురం, నవంబర్12, ప్రభాతవార్త.*

వికారాబాద్ జిల్లా కలెక్టర్ పై సోమవారం రైతులు చేసిన దాడికి నిరసనగా తహసిల్దార్ బి స్వర్ణ ఆధ్వర్యంలో మంగళవారం రెవెన్యూ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలపై నిరంతరం స్పందిస్తూ ప్రజలతో మమేకమయ్యే రెవె న్యూ ఉద్యుగులకు అభ ద్రత బావం ఏర్పడటం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమం లో ఆర్ ఐ లు కాంతయ్య, లావణ్య, యుడిసిలు రాజేశ్వరరావు, నర్సింహారావు, సిబ్బంది అను, వెంగల రా సైవు, సర్వేష్, మురళి, మల్లేష్, రాజేష్, రవి, ముత్యం, కన్నమ్మ, సతీష్, సత్యనారాయణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# టేకు కలప స్వాధీనం

*కరకగూడెం, ప్రభాతవార్త*



అక్రమంగా ఓ ఇంట్లో దాచిపెట్టిన టేకు కలపను మంగళవారం స్వాధీనం చేసుకున్నట్టు అటవీ శాఖ సెక్షన్ ఆఫీసర్ గోవింద్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని తుమ్మలగూడెం గ్రామంలో ఓ ఇంట్లో ఎటువంటి అనుమతులు లేకుండా టీ కు కలపను దాచిపెట్టారు. సాధారణ తనిఖీల్లో భాగంగా అటవీ శాఖ అధికారులు తనిఖీలు నిర్వహిస్తుండగా ఓ ఇంట్లో టేకు కలప వారి కంటపడింది దీంతో వాటిని అధికారులు పరిశీలించారు. దీనికి సంబంధించిన పత్రాలను ఇంటి యజమాని అడగగా వారి వద్ద ఎలాంటి పత్రాలు లేకపోవడంతో కలపను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి బయ్యారం రేంజ్ ఆఫీకు కు తరలించారు. దాని విలు వ లక్ష రూపాయలు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ బి ఓ రోజా. సిబ్బంది పాల్గొన్నారు.




## నల్ల బ్యాడ్జీలతో రెవెన్యూ ఉద్యోగుల నిరసన

చెన్నారావుపేట, నవంబర్ 12, ప్రభాతవార్త

ఉన్నతాధికారుల పై జరిగిన దాడిని నిరసిస్తూ రెవెన్యూ ఉద్యోగులు మంగళవారం నిరసన వ్యక్తం చేశారు.కొడంగల్‌లో వికారాబాద్ జిల్లా లగచెర్ల గ్రామంలో కలెక్టర్ ప్రతీక జైన్, స్పెషల్ ఆఫీసర్, వెంకట్ రెడ్డి, తాసీల్దార్ పై దాడి జరిగిన విషయం తెలిసిందే ఈ దాడిని తీవ్రంగా



ఖండిస్తూ రెవిన్యూ కార్యాలయము ఆవరణలో తాహశీల్దార్ పి.ఎస్.ఫణి కుమార్ ఆధ్వర్యంలో భోజన విరామ సమయములో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు.ఇట్టి సంఘటనలు పునరావృతం కాకుండా బాధ్యులపై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు.ఒక జిల్లా కలెక్టర్ స్థాయి అధికారికే భద్రత లేని పరిస్థితి నెలకొంది అంటే చిన్న స్థాయి ఉద్యోగుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో డిటి గూడూరు రజిని, సీనియర్ సహాయకులు కొండమల్ల రవి, మండల గిర్దావర్ మహమ్మద్ రషీద్, అదనపు గిర్దావర్ భూక్య మమత, జూనియర్ సహాయకులు మహమ్మద్ అంజద్ ఖాన్, డ్యాగల రాజు, కోరే శోభారాణి, రికార్డు సహాయకులు చాగంటి శివకోటి, పడిదం శ్రీనివాప్, చైర్మెన్ మెర్గు మొగిలి, ఆఫీసు సబ్ ఆర్డినేట్ డ్యాగల నర్సయ్య, టైపిస్టులు స్వామాట్, క్రాంతి తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషిచేయాలి

### -కలెక్టర్‌ను కలసిన టీజీవో జిల్లా అధ్యక్షుడు రఫి

మహబూబాబాద్,నవంబర్12,ప్రభాతవార్త:

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని టీజీవో జిల్లా అధ్యక్షుడు మహ్మద్ రఫి కోరారు. ఇటీవల నూతనంగా టీజీవో నూతన కార్యవర్గం ఎన్నికైందన జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఉద్యోగ సంఘం నాయకులతో కలసి మంగళవారం జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు పూలమొక్కను అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మహ్మద్ రఫి మాట్లాడుతూ తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం భవన నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని జిల్లాలోని అన్ని విభాగాల ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.



## ఇన్ఫార్మర్ నెపంతో గిరిజనుడిని హత్యచేసిన మావోయిస్టులు

### బీజాపూర్ జిల్లాలో ఘటన



చర్ల ప్రభాతవార్త

ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో మావోయిస్టులు ప్రజాకోర్టు నిర్వహించి ఓ గ్రామస్థుడిని హత్య చేశారు. పోలీసు ఇన్‌ఫార్మర్‌గా ఆరోపిస్తూ వందలాది మంది గ్రామస్తుల సమక్షంలో పదునైన ఆయుధంతో హత్య చేసారు. ఈ ఘటన జంగ్లా పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది.మత్వారా గ్రామానికి చెందిన మద్వి దూలారును మావోయిస్టులు కిడ్నాప్ చేసారు. ఒకరోజు ముందు పోతేనార్ గ్రామంలో ప్రజా దర్బారు నిర్వహించారు. ప్రజాకోర్టులో పోలీసు ఇన్‌ఫార్మర్ అని ఆరోపించారు. తప్పును ఒప్పించి అతనికి మరణశిక్ష విదిస్తూ పదునైన ఆయుధంతో దాడి చేసి హత్య చేశాడు.కాగా ఈ విషయంపై మంగళవారం పోలీసులకు సమాచారం అందింది. ఘటనా స్థలానికి భద్రతా బలగాలను పంపినట్లు ఏఎస్పీ చంద్రకాంత్ గవర్ణ తెలిపారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## జిల్లా ఎంపీడీవోల సంఘం అధ్యక్షుడిగా జమల రెడ్డి

బూర్గంపహాడ్ నంబర్ 12,ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎంపీడీవోల సంఘం జిల్లా అధ్యక్షుడిగా జమలారెడ్డిని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా బూర్గంపాడు మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఎంపీఓ సునీల్ శర్మతో పాటు సూపరిండెంట్ రవీందర్ యు డి సి రఘు, ఐకెపి ఎపిఎం నాగార్జున లతోపాటు సిబ్బంది ,కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లు ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈజిఎస్ ఏపీవో ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## 16న ఉద్యోగం మేళ రిజిస్ట్రేషన్

భీమదేవరపల్లి నవంబర్ 12 ప్రభాతవార్త:

మండల పరిధిలోని నిరుద్యోగులు ఈనెల 16న ఉద్యోగం మేళాలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఎంపిడిఓ వీరేశం తెలిపారు. మంగళవారం రోజున ఎంపీడీవో వీరేశం తెలిపిన వివరాల ప్రకారం తెలంగాణ ప్రభుత్వంలో అనుసంధానమైన దుబాయ్ లోని టాంకాం, ఒయాసిస్ మాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ లోని ఉద్యోగాలకు ఈ నెల 16న ముల్కనూర్ రైతు వేదికలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు మొదటి సారి కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన పోలీస్ అధికారులు సంతోషం వ్యక్తం చేసిన రైతులు...ప్రభాత వార్త ఎల్కతుర్తి ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఐకెపి సీసీఐ సొసైటీ ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలను పోలీస్ అధికారి సీఐ పులి రమేష్, ఎస్సై గోదారి రాజ్ కుమార్ మంగళవారం రోజున ప్రత్యక్షంగా రైతుల వద్ద కొనుగోలు కేంద్రాలను పరిశీలించి మండల కేంద్రం లోనే కాకుండా దండేపల్లి, సూరారం ఇతర గ్రామాలలో నీ కొనుగోలు కేంద్రాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు దళారులు మాటనమ్మొద్దని కోతలు తూకం .మిల్లర్లు మోసం చేస్తే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. వారి వెంట సిబ్బంది బక్కయ్య, రాజు, సెంటర్ల నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన బల్దియా అడిషనల్ కమిషనర్

ప్రభాత వార్త పోచమ్మ మైదాన్

కార్పొరేషన్ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ అడిషనల్ కమిషనర్ గా ఇటీవల నియమితులైన ఈసంపల్లి జోన్హా మంగళవారం అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ ను ఓ సిటీలోని క్యాంప్ ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా అడిషనల్ కమిషనర్ కు మంత్రి సురేఖ శుభాకాంక్షలు తెలిపారు.

## గిరిజనేతరుడిపై చర్యలేవి

### గిరిజన హక్కులను కాలరాసిన గిరిజనేతరుడు

### దొడ్డిదారిలో ఎస్టీ సర్టిఫికెట్ పొంది దర్జాగా పదవులు..

### ఇరవై ఐదు సంవత్సరాలు దర్జాగా ప్రజా ప్రతినిధి

చర్ల,ప్రభాతవార్త :



గత 25 సంవత్సరాలుగా ఎస్టీ బోగస్ కుల ధృవీకరణ పత్రంతో లబ్ధి పొందిన గీదా కోదండ రామయ్య పై ప్రభుత్వం చట్టపరమైన క్రిమినల్ చర్యలు తీసుకోవాల్సిందే. (ర్జి) చైర్మన్ పాయం సత్యనారాయణ డిమాండ్ చేసారు. మంగళవారం నాడు చర్ల మండల కేంద్రం భద్రాద్రి డిగ్రీ కళాశాలలో ఆదివాసి సంఘాల సమన్వయ కమిటీ జేఏసీ సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చర్ల మండల కేంద్రానికి చెందిన గీద కోదండ రామయ్య 1988 సంవత్సరంలో స్కూల్ రికార్డును టాపరింగ్ చేసి ఎస్ టి గా నమోదు చేయించి మూడుసార్లు సర్పంచ్ గా పోటీ చేసి గెలిచి మరియు రెండుసార్లు ఎంపీపీగా ఎన్నికై ప్రభుత్వాలను మోసం చేస్తూ పదవిని అడ్డుపెట్టుకొని అనేక రాజకీయ పదవులు ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధి పొందుతూ రాజా లాగా రాజభోగాలు అనుభవించిన సదరు వ్యక్తిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు షెడ్యూల్ ప్రాంతాలలో విచ్చలవిడిగా రెవెన్యూ అధికారులు కొంతమంది గిరిజ నేతరులకు ఎస్టీ బోగస్ సర్టిఫికెట్లు మంజూరు చేస్తున్నారని అన్నారు హెల్త్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్లో కూడా బోగస్ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు అనుభవిస్తున్న వారు పై కూడా చర్యలు తీసుకోవాలని ఈ యొక్క కార్యక్రమంలో నాయక పోడు సేవా సమితి సంఘం రాష్ట్ర కార్యదర్శి పున్నం రామకృష్ణ సీనియర్ ఆదివాసి నాయకులు మాజీ ఎంపీపీ గొంది ముయ్యన్న. సీనియర్ ఆదివాసి కుల పెద్ద సున్నం సుబ్బయ్య తుడుందెబ్బ డివిజన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ తాటి లక్ష్మణరావు. ఆదివాసి గిరిజన విద్యార్థి జేఏసీ రాష్ట్ర నాయకులు ఈర్ప ప్రకాష్ నీలం రమణయ్య పూజారి ఆదినారాయణ కుల పెద్ద పూజారి కొండబాబు జిఎస్ పి వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వరప్రసాద్ గొంది లీలా ప్రసాద్ యాక న బ్రోరసింహారావు పాయం సన్యాసి తోలం రామకృష్ణ. ఇ ఇర్ప శరత్,కోరం. బిట్టు, కణితి. భానుప్రకష్, తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## అధికారులపై దాడికి దిగిన వారిపై చర్యలు తీసుకోవాలి

ఐనవోలు,నవంబర్12,ప్రభాతవార్త

వికారాబాద్ జిల్లా లంగచెర్ల గ్రామం లో కలెక్టర్ ప్రతీక జైన్,ప్రత్యే క అధి కారి వెంకట్ రెడ్డిల వాహనాలను ధ్వంసం చేసి దాడికి దిగిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నిర సిస్తూ మంగళవారం మండల కేం ద్రంలోని తాసిల్దార్ కార్యాలయ ఆ వరణంలో తాసిల్దార్ విక్రమ్ కుమా ర్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.సందర్భం గా టీజీటీఏ రాష్ట్ర నాయకులు వి క్రమ్ కుమార్ మాట్లాడుతూ ఇలాం టి సంఘటనలు పునరావృత్తం కా కుండా బాధ్యులపై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరా రు.అనంతరం తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ నాన్ గెజిటెడ్ అసోసి యేషన్ హనుమకొండ జిల్లా అధ్య క్షులు మరుపట్ల మల్లయ్య మాట్లా డారు.జిల్లాస్థాయి అధికారులకే భ ద్రత లేనప్పుడు కిందిస్థాయి ఉద్యో గుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఈ సంఘటనపై తక్షణమే ఉన్నతా ధికారులు ప్రభుత్వ స్పందించి బా దులపై చర్యలు తీసుకొనుటకు పోలీస్ శాఖ అధికారులకు ఆదే శాలు జారీచేయాలని కోరారు. కార్యక్రమంలో నాయబ్ తాసిల్దార్ అనిల్ కుమార్,మండల గిర్దవర్ రాణి, అదనపు గిర్దవర్ మల్లయ్య, జూనియర్ సహాయకులు రమేష్, మొహినుద్దీన్,విజయ,జయ శ్రీ సాంబరాజు, ధరణి ఆపరేటర్ సత్య,ఐలయ్య, గ్రామ రెవెన్యూ సహాయకులు పాల్గొన్నారు.



# అసలేం జరుగుతోంది...!!

*- అనధికారికంగా సబ్‌స్టేషన్ భవనం కూల్చివేత*

*- బయటపడనున్న అసలు సూత్రధారులు*

*- విచారణకు వచ్చిన ఎన్‌పీడీసీఎల్ సీఎండీ.?*

*- వివరాలు బయటికి రానీయకుండా గోప్యంగా ఉంచుతున్న అధికారులు*

*- 'వార్తా' కథనంతో కదులుతున్న డొంక...*

*పాల్వంచ, నవంబర్ 12 - ప్రభాతవార్త:*

"పాల్వంచలోని జెన్కో కాలనీ వద్ద ఉన్న ట్రాన్స్‌కోకు సంబంధించిన సబ్‌స్టేషన్ భవనాలుకూల్చివేతతో పాటు లక్షలు విలువ చేసే స్క్రాబ్ మొత్తం తరలించారన్న విషయాన్ని బట్టబయలు చేస్తూ 'వార్తా' పత్రికలో గత రెండు రోజులుగా వస్తున్న వరుస కథనాలతో ఉన్నతాధికారులు అప్రమత్తమయ్యారు. అసలు భవనం కూల్చివేతకు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని ఉన్నతాధికారులు స్పష్టం చేసిన నేపద్యంలో ఉన్నతస్థాయి అధికార యంత్రాంగం కదిలింది. అసలు ఇందుకు ఎవరు ప్రోత్సహించారు..? కేవలం ఒక్క కాంట్రాక్టర్ ఇలా ఎలా చేస్తాడు... అధికారుల అండదండలతోనే ఇదంతా చేసి ఉంటాడు.. అయితే అసలు ఆ అధికారి ఎవరు.. ఇందులో ఎవరెవరి హస్తం ఉంది.? ఇంకా ఏమేం దారుణాలకు ఒడిగట్టారు.. అనే విషయాలు బట్టబయలు కానున్నాయి. అయితే ఇందుకు సంబంధించి పూర్తి విచారణ చేపట్టిన ఉన్నతస్థాయి అధికారులు ఒక్కో విషయాన్ని బయటికి తీస్తుంటే అది విన్న వారంతా నోరెళ్లబెడుతున్నారు.

– విచారణకు వచ్చిన ఎన్‌పీడీసీఎల్ సీఎండీ.?

'వార్తా' పత్రికలో వచ్చిన వరుస కథనాలను చూసి ఎన్‌పీడీసీఎల్ సీఎండీ స్పందించి మంగళవారం విచారణకు వచ్చినట్లు సమాచారం. అయితే సీఎండీ వచ్చి ఇల్లెందు అతిథి గృహంలో బస చేయడం, ఆ తర్వాత ఇందుకు సంబంధించిన అధికారులతో విచారణ చేపట్టినట్లు తెలుస్తోంది. అయితే ఈ విషయాన్ని అధికారులు ఎవరూ బయటికి రానీయకుండా గోప్యంగా ఉంచుతున్నారు. అదే విధంగా బుధవారం నాడు ట్రాన్స్‌కో సీఎండీ లేదా డైరెక్టర్ కూడా రానున్నట్లు తెలుస్తోంది. సీఎండీ స్థాయి అధికారి వచ్చి విచారణ చేస్తున్నారంటే ఏ మేరకు అవినీతి అక్రమాలు జరిగి ఉంటాయో అర్థమవుతోందని ప్రజలు ఆరోపిస్తున్నారు.

## ప్రజాపోరాటాలతోనే జనాదరణ

### - 2025 సభ్యత్వ లక్ష్యాన్ని పరిపూర్తి చేయాలి

### - సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా



*పాల్వంచ, నవంబర్ 12 - ప్రభాతవార్త:*

మండలంలో మరింతగా సీపీఐ నీ విస్తరించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా అన్నారు. మంగళవారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ లో సీపీఐ మండల కౌన్సిల్ సమావేశం గుండాల నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం కు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రజాపోరాటాలతోనే మండలంలో రోజు రోజుకు సీపీఐ కి జనాదరణ వస్తుందిని అన్నారు. డిసెంబర్ 26 నాటికి పార్టీ వందేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంలో గ్రామ గ్రామాన వందేళ్ల ఉత్సవాలను ఘనంగా నిర్వహించి పార్టీ చరిత్రను, త్యాగాలను ప్రజలకు వివరించాలని, ప్రతి గ్రామం, బస్తీలో ఉత్సవాలు ఘనంగా జరిగేలా ప్రణాళిక రూపొందించుకోవాలని పిలుపునిచ్చారు. 2025 సభ్యత్వ చేర్పింపు, పునరుద్ధరణ లక్ష్యాలను పూర్తిచేసి గ్రామ స్థాయి, మండల స్థాయి మహాసభలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని కోరారు. పాల్వంచ ప్రాంత సమగ్ర అభివృద్ధిపై సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రత్యేక దృష్టి సారించారని, ఇప్పటికే వివిధ పథకాలతో రోడ్లు, డ్రైన్లు, నీటి పథకాలు శరవేగంగా పనులు పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన పనులు త్వరలో ప్రారంభం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీను, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, వీ పద్మజ, ఏఐటీయూసీ మండల అధ్యక్షకార్యదర్శులు అన్నరపు వెంకటేశ్వర్లు, ఇట్టి వెంకట్రావు, మన్నెం వెంకన్న, కొత్త సురేష్, వేములపల్లి శ్రీను, జకరయ్య, కొంగర అప్పారావు, జక్కుల లింగేశ్వర్, ఎల్లంకి శివరావు, మాజీ ఎంపీటీసీ ఉండ్రతి శ్రీను, గురుమూర్తి, ఖాసీం, గురవయ్య, వెంకట ముత్యం, మాజీ సర్పంచులు భూక్య విజయ్, మాలోత్ హరి, సపవట్ వెంకటరమణ, జర్పుల మోహన్, బాదావత్ శ్రీను, శెట్టి ప్రసాద్, అమృత రావు, వజ్జా వాసు, మేరమ్మ, రంజిత్, సిహెచ్ శ్రీను, ఎర్రగడ్డ ప్రభాకర్, కృష్ణ, రమేష్, లచ్చిరాం, బాలు తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా క్వార్టర్ల కౌన్సెలింగ్



*ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:*

సింగరేణి ఇల్లెందు ఏరియాలో పారదర్శంగా ఎటువంటి సిఫారసులకు తావులేకుండా క్వార్టర్ల కౌన్సిలింగ్ చేపడుతూ కేటాయిస్తున్నట్లు ఎస్వోటూ జీఎం బొల్లం వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం జీఎం కార్యాలయంలో అధికారులకు క్వాటర్ల కేటాయింపు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కౌన్సిలింగ్‌లో ఫ్రెష్ అలాట్‌మెంట్ , చేంజ్‌ఆఫ్ క్వార్టర్స్‌కై దరఖాస్తు చేసుకున్న వారికి కౌన్సిలింగ్ నిర్వహించి కేటాయించామన్నారు. నిబంధనలకు అనుగునంగా క్వార్టర్ల కేటాయింపులు జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ జీవి మోహన్‌రావు, జూనియర్ అసిస్టెంట్ జీ.విరన్న, ఉద్యోగులు పాల్గొన్నారు.

## పేదింటి మహిళలకు పర్రె దంపతుల చేయూత

*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*



పట్టణంలోని 7వ వార్డుకు చెందిన పేదింటి మహిళ అనారోగ్యంతో వైద్యశాలలో చికిత్స చేయించుకుంటున్న తరుణంలో మాజీ కౌన్సిలర్ పర్రె స్వర్ణలతశ్రీనివాస్ దంపతులు ఆర్థిక సహాయాన్ని అందించడమే కాకుండా ఆ మహిళలో ధైర్యాన్ని నింపారు. 7వ వార్డులో నివాసముంటున్న బానోత్ ఝూన్సీ కడుపులో గడ్డ కావడం వల్ల ఖమ్మంలోని ఓ ప్రయివేటు వైద్యశాలలో శస్త్ర చికిత్స చేసి కనతను తొలగించారు. ఝూన్సీ ఆరోగ్య విషయ తెలుసుకున్న పర్రె శ్రీనివాస్ దంపతులు వెంటనే ఆ మహిళకు ఆర్థిక సహాయాన్ని అందించి పాలు, పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న వారికి ఆర్థిక సహాయం చేయడం వల్ల ఆ కుటుంబానికి ఎంతోకొంత సాయం చేసినవాల్లం అవుతామన్నారు. ఈ కార్యక్రమంలో సీఎచ్ ఉషా, వెంకటేశ్వర్లు, సాయి, హాని, క్రాంతి, లక్ష్మి పాల్గొన్నారు.

## ఎంపీడీవో ధన్‌సింగ్‌కు ఘనంగా సన్మానం



*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెలంగాణ పంచాయితీరాజ్ సర్వీసెస్ అసోసియోషన్ ఛైర్మెన్‌గా ఏకగ్రీవంగా ఇల్లెందు ఎంపీడీవో ధన్‌సింగ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీడీవో ధన్‌సింగ్‌ను ఎంపీవో చిరంజీవి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఎంపీడీవోను శాలువా, పుష్పగుచ్ఛంతో సన్మానించి శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌ఏఈ రాజు, అసెస్టెంట్ జానీపాషా, కార్యాలయ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితురాలికి సెల్‌ఫోన్ అందిస్తున్న ఎస్సై

*కూసుమంచి, నవంబర్ 12 (ప్రభాతవార్త) :*

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ బాధితురాలికి అప్పగించినట్లు కూసుమంచి ఎస్సై నాగరాజు తెలిపారు. మంగళవారం ఆయన వివరాలు వెల్లడించారు. కూసుమంచి గ్రామానికి చెందిన లలితారాణి తన రూ.15వేల విలువైన స్యాంసంగ్ మోడల్ ఆండ్రాయిడ్ ఫోన్ ది.ఆగస్టు 12న పోగొట్టుకున్నట్లు అదేరోజు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారన్నారు. ఈ విషయంపై సీఈఐఆర్ పోర్టల్ నందు అప్లైచేసి, సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి టెక్ టీం సభ్యులు ఇక దొరకదు అనుకున్న సెల్‌ఫోన్ కనిపెట్టి సేకరించి బాధితురాలికి అందజేశామని తెలిపారు. ఈ సందర్భంగా కూసుమంచి ఎస్సైకు బాధితురాలు, కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.






## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## తెదేపా బలమైన శక్తిగా ఎదుగుతుంది: ముద్రగడ



*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలో రాభోయే ఐదేళ్లలో బలమైన శక్తిగా ఎదుగుతుందని పార్టీ పాల్లమెంటరీ అడహక్ కమిటీ సభ్యులు ముద్రగడ వంశీ అన్నారు. మంగళవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా సభ్యత్వాలను పార్టీ సీనియర్ నాయకులు శ్యామ్‌తివారీ, చెలిమల బాబులకు సభ్యత్వాలను అందజేశారు. ఈ సందర్భంగా ముద్రగడ వంశీ మాట్లాడుతూ పార్టీ సభ్యత్వాలను గ్రామగ్రామాన తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం రానుందని అన్నారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో తెలంగాణలో పార్టీ ముందుకెళ్తుందన్నారు. పార్టీ సభ్యత్వం తీసుకున్న వారికి రూ.5లక్షల ప్రమాద భీమాను కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర నాయకుడు చాందావత్ రమేశ్‌బాబు, నాయకులు శ్యామ్‌తివారీ, బాబు, అయ్యోరి నాగరాజు, జేకే జానీ, కొత్తూరు రాంబాబు, టీఎన్‌ఎస్‌ఎఫ్ మాటేలా రత్నాకర్, దాసరి గోపాలకృష్ణ, దేవరకొండ నవీన్, వాసం వినీత్, కామ ప్రణయ్, సన్నీ పాల్గొన్నారు.

## కార్మికుడి కుటుంబానికి రూ.25లక్షలు చెల్లించాలి: టీయూసీఐ

*ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:*



కరెంట్ షాక్‌తో మృతి చెందిన పాంచాయతీ కార్మికుడు తరుణ్ కుటుంబానికి రూ.25లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని టీయూసీఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ మధుసూదన్‌రెడ్డి, షేక్ యాకూబ్‌షావళి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం వారు మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యం వల్లే మల్టీపర్పస్ వర్కర్లుకు ఇష్టం వచ్చిన విధంగా పనులు చెప్పటం వల్ల కరెంటు స్తంబానికి బల్బు అమర్చే క్రమంలో చెట్టు కొమ్మను నరుకుతూ కరెంట్ షాక్ తగలటంతో ప్రమాదవాశాత్తు తరుణ్ చనిపోయాడని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదంలో చనిపోయిన తరుణ్ కుటుంబానికి గ్రామపంచాయతీ వర్కర్స్‌కి చెల్లిస్తున్న పదిలోల ఇన్సురెన్స్‌తోపాటు రూ. 25 లక్షల రాష్ట్ర ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం పంచాయతీ కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందని నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు మేలు చేసేందుకు కృషి చేకుండా నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. తక్షణమే చనిపోయిన కార్మికుడు తరుణ్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని లేని పక్షంలో ఆందోళడుతామని అన్నారు.

## చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

*మరిపెడ,నవంబర్12,ప్రభాతవార్త:*

ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని షీ టీం ఎస్సై సునంద అన్నారు. మంగళవారం ఎల్లంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతూ రక్షణతో కూడిన ఒక ఆరోగ్యవంతమైన సమాజాన్ని మహిళలకు, బాలికలకు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని వేళలా కృషిచేస్తుందన్నారు. ఇందుకోసం ఎవరైతే బాధితులు ఉన్నారో వారు తమ యొక్క వివరాలు తెలుపకుండానే సత్వర న్యాయం పొందేలా షీ టీం వ్యవహరిస్తుందన్నారు. ఎవరు కూడా చెడు వ్యసనాలకు బానిస కాకుండా మంచి నడవడికతో క్రమశిక్షణతో మెలుగుతూ గురువులకు, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకరావాలన్నారు. పిల్లలు గుడ్‌టచ్, బాడ్‌టచ్‌పై అవగాహన కలిగి ఉండాలన్నారు.

## గాయత్రీ ఆశ్రమంలో తహశీల్దార్‌కు సత్కారం



*దమ్మపేట రూరల్, నవంబర్ 12, ప్రభాతవార్త :*
గాయత్రీ ఆశ్రమ వ్యవస్థాపకులు, (నాన్నగారు) ప్రేమసుస్థిర మూర్తీజీ మంగళవారం స్థానిక గాయత్రీ ఆశ్రమంలో తహశీల్దార్ చందా నరేష్ ను శాలువాతో సత్కరించారు. శ్రీమద్ భాగవత సంగ్రాహము గ్రంధాన్ని అందించారు. మూర్తీజీ ప్రత్యేక ఆహ్వానం మేరకు ఆశ్రమంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్బంగా మూర్తీజీ ఈ నెల 15 వతేదీన జరిగే అరుణాచలేశ్వర స్వామి అఖండ దీప మహాజ్యోతి ప్రజ్వలన కార్యక్రమానికి హాజరు కావాలని తహశీల్దార్ ను ప్రత్యేకంగా ఆహ్వానించారు. కోటి వత్తులతో, 108 కెజిల నందీశ్వర ఆవునెయ్యితో పరమపవిత్రంగా చేస్తున్న మహాత్కర కార్యక్రమానికి తప్పనిసరిగా రావాలని కోరారు. ఆశ్రమంలోని మహాశివాలయము,ధ్యానమందిరము, ఔషదాది వృక్షముల గురించి మూర్తిజీ వివరించారు. ఎంతో మహిమాన్వితమైన ఆశ్రమంలో భక్తుల కోర్కెలు తీర్చే మహిమాన్విత శక్తులు ఉన్నాయని, ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్దలతో కార్తీకమాసంలో గాయత్రీ అమ్మవారిని, అరుణాచల శైవ క్షేత్రమును దర్శించే మహద్భాగ్యము పొందాలని ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఆర్ ఐ వెంకటేశ్వరరరావు ఉన్నారు.

## రెజిలిన్ లో గోల్డ్‌మెడల్, ర్రాష్ట్రస్థాయి వాలీబాల్ లో ఎంపికైన అంకంపాలెం

*దమ్మపేట రూరల్, నవంబర్ 12, ప్రభాతవార్త :*





మండల పరిదిలోని అంకంపాలెం గిరిజన బాలికల ఆశ్రమపాఠశాల విద్యార్థిని గీతార్షిణి రాష్ట్రస్థాయి ఎస్.జి.ఎఫ్ రెజిలిన్ పోటీలలో గోల్డ్‌మెడల్ సాధించి మొదటి స్థానంలో నిలిచింది. పదవతరగతి చదువుచున్న గీతార్షిణి మహబూబ్ నగర్ ,నారాయణపేట జిల్లా,ధవాడలో జరిగినరాష్ట్రస్థాయి ఎస్.జి.ఎఫ్ రెజిలిన్ పోటీలలో అండర్ 17 బాలికల విభాగంలో పాల్గొంది. మొదటి స్థానంలో రెజిలిన్ క్రీడలో ప్రతిభకనబరచి, పాఠశాలకు గోల్డ్‌మెడల్ సాధించడంపట్ల పలువురు ఉపాధ్యాయులు, ప్రధాన ఉపాధ్యాయురాలు శారద అభినందనలు తెలిపారు. అదే విధంగా తొమ్మిదవ తరగతి చదువుచున్న అక్షయ రాష్ట్ర స్థాయి వాలిబాల్ పోటీలకు ఎంపికైనారు. సోమవారం ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం లో జరిగిన అండర్ 14 బాలికల విభాగంలో వాలీబాల్ ఆటల పోటీలలో అక్షయ పాల్గొన్నారు. పోటీలలో అత్యంత క్రీడా ప్రతిభ కనబరచి పలువురిని ఆకట్టుకున్నారు. ఏకంగా రాష్ట్ర స్థాయిలో జరిగే అండర్ 14 బాలికల విభాగంలో వాలీబాల్ ఆడటానికి ఎంపిక అయ్యారు. ఈ నెల 17 ,18,19 తేదీలలో మెదక్ జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ లో పాల్గొనవలసి ఉంది.ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తో పాటుగా ఫిజికల్ డైరెక్టర్ స్పోర్ట్స్ ఆపీసర్ బి.గోపాలరావు,పిడి వెంకన్న, పిఇటి నాగమణి , ఉపాధ్యాయులు ,సిబ్బంధి తదితరులు అభినందనలు తెలిపారు.

## రాష్ట్ర స్థాయి వాలీబాట్ టోర్నమెంట్‌కు కుర్నవల్లి విద్యార్థి ఎంపిక



*తల్లాడ, నవంబర్ 12, ప్రభాతవార్త*
ఖమ్మం సర్దార్ పటేల్ స్డేడియంలో అండర్-14 విభాగంలో జరిగిన వాలీబాల్ క్రీడల్లో కుర్నవల్లి విద్యార్థి బి. నవీన్‌రెడ్డి ఎంపికయ్యాడు. మెదక్ జిల్లా, చేగుంటాలలో జరిగే రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీల్లో నవీన్‌రెడ్డి ఖమ్మం జిల్లా నుండి ప్రాతినిధ్యం వహించనున్నట్లు హెచ్‌ఎం జే. ఝాన్సీ రాణి, ఫిజికల్ డైరెక్టర్ శివ, ఉపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా నవీన్‌రెడ్డిని అభినందించారు.

## ఉపాధ్యాయులను విచారించిన ఆర్‌జెడి



*దమ్మపేట, నవంబర్ 12 ప్రభాతవార్త:*
దమ్మపేట మండలంలో గతంలో ఎంఇఓగా పనిచేసిన వనమా వెంకటేశ్వరావుపై విచారణ నిమిత్తం వచ్చిన ఆర్‌జెడి పి సత్యనారాయణ పలువురు ఉపాధ్యాయులను మంగళవారం విచారించారు. స్థానిక ఎంఆర్‌సిలో ఫిర్యాదులు చేసిన ఉపాధ్యాయులను పిలిపించిన ఆయన విచారణ చేసి వివరాలు నమోదు చేసుకున్నారు. అనంతరం మండలంలోని మల్కారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి 10వ తరగతి విద్యార్థుల ప్రగతిని పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశమై పదిలో ఉత్తమ ఫలితాలు సాధించడం, విద్యార్థుల నైపుణ్యాల పెంపుదలపై విద్యాబోధనకు సంబందించి పలు సూచనలు చేశారు. అదే విధంగా మండల విద్యాశాఖ కార్యాలయంలో ప్రతీ మంగళవారం జరిగే ప్రత్యేక అవసరాలు గల చిన్నారులకు జరిగే ఫిజియోథెరపీ శిబిరాన్ని పరిశీలించారు. దివ్యాంగులు ఈ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులకు తెఇపారు. ఈ కార్యక్రమాల్లో సిసి మాధవరావు, ఎంఇఓ లక్ష్మి, ఉపాద్యాయులు, ఫిజియోథెరపిస్ట్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు కార్తీక అన్నసమారాధన



*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 12 ప్రభాతవార్త:*
పట్టణ సమీప జంగారెడ్డిగూడెం రోడ్‌లోని నందమూరినగర్‌లో వేంచేసి ఉన్న వీరాంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం ఘనంగా కార్తీక అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి పురోహితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అభిషేకాలు నిర్వహించారు. పలు రకాల పండ్లతో స్వామివారికి అభిషేకం చేశారు. సహస్రనామార్చనలు జరిపారు. మద్యాహ్నం స్వామివారి సన్నిధిలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించగా అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. అనేక మంది భక్తులు ఈ కార్తీక అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

## వాసవి దేవాలయంలో సత్యనారాయణ స్వామి వ్రతాలు



*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 12 ప్రభాతవార్త:*
కార్తీకమాస శుద్ధ ఏకాదశి పర్వదినాన్ని పురష్కరించుకొని స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో మంగళవారం సామూహిక శ్రీ రమా సత్యనారాయణ స్వామి వ్రతాలను ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో పలువురు దంపతులు సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొనగా పురోహితులు వ్రతాన్ని భక్తిప్రపక్తులతో నిర్వహింపచేశారు.

**నేడు కార్తీక అన్నసమారాధన:**కార్తీక మాస పర్వదినాలను పురష్కరించుకొని స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో బుధవారం కార్తీక అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించనున్నట్లు దేవస్థాన కమిటి అధ్యక్షులు ముత్తా సుమాకర్ తెలిపారు. దేవాలయ ప్రాంగణంలో జరుగు అన్నసమారాధన కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## హైస్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆర్‌జెడి





*దమ్మపేట, నవంబర్ 12 ప్రభాతవార్త:*
స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను వరంగల్ ఆర్‌జెడి సత్యనారాయణ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ నేపధ్యంలో పాఠశాలలో రికార్డులను పరిశీలించి పలు అంశాలపై ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. అనంతరం 10వ తరగతి విద్యార్థులకు తరగతి గదిలో ఉపాధ్యాయుడిగా మారి పాఠాలు బోధించి అవగాహన కల్పించారు. టెన్త్‌లో మార్కులే ప్రామాణికంగా చేసుకొని చదవడమే కాకుండా ప్రతిభా సామర్థ్య పరీక్షలలో ఎలా విజయం సాధించాలో వివరించారు. పాఠ్యాంశాలలో ఉన్న ప్రతీ విషయాన్ని అర్థం చేసుకొని జీవితానికి అన్వయించుకునే విధంగ చదవాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాలను పరిశీలించిన ఆయన సంతృప్తి వ్యక్తం చేశ్వారు. ఈ కార్యక్రమంలో డిఇఓ సిసి మాధవరావు, ఎంఇఓ కీసరి లక్ష్మి, హెచ్‌ఎం టి ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

## రెజ్లింగ్, వాలీబాల్‌లో అంకంపాలెం విద్యార్థినిల ప్రతిభ జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

*దమ్మపేట, నవంబర్ 12 ప్రభాతవార్త:*







మండలంలోని అంకంపాలెం గిరిజన గురుకుల ఆశ్రమ పాఠశాలకు చెందిన విద్యార్థినిలు రెజ్లింగ్, వాలీబాల్ పోటీల్లో ప్రతిభ కనబర్చి జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కాబడ్డారు. పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న ఆర్ గీతి హర్షిణి నారాయణపేట జిల్లాలో ఇటీవల జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి అండర్-17 విభాగం రెజ్లింగ్ పోటీల్లో పాల్గొంది. ఈ పోటీల్లో హర్షిణి మొదటి స్థానంలో విజయం సాధించి గోల్డ్‌మెడల్ సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. అదే విధంగా 9వ తరగతి చదువుతున్న జి అక్షయ ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో జరిగిన అండర్-14 విభాగం బాలికల వాలీబాల్ పోటీల్లో పాల్గొని మంచి ప్రతిభ కనబర్చి అందరిని ఆకట్టుకుంది. దీంతో అక్షయ ఈనెల 17,18,19 తేదీల్లో మెదక్ జిల్లాలో రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొనేందుకు నిర్వాహకులు ఎంపిక చేశారు. పాఠశాల విద్యార్థినిలు జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల ప్రధానోపాధ్యాయురాలు బి శారద, పిడి వి వెంకన్న, పిఇటి కె నాగమణి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు వారికి అభినందనలు తెలిపారు.

## విశ్వేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

*దమ్మపేట, నవంబర్ 12 ప్రభాతవార్త:*



మండల కేంద్రం దమ్మపేటలో గల శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక మాసం ఏకాదశి పురష్కరించుకొని స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పురోహితుల ఆధ్వర్యంలో స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకంను భక్తిశ్రద్ధలతో జరిపారు. కాగా పలువురు భక్తులు స్వామివారిని దర్శించుకొని పూజలు చేస తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఇదిలా ఉండగా భక్తులు కంభంపాటి యశోద కృష్ణ-వైష్ణవి దంపతులు అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామివారికి వెండి తీర్థం గిన్నును వితరణగా అందజేశారు.

# రహదారి మధ్యలో విద్యుత్ స్తంభం సీసీ రోడ్డుకు అడ్డంకి

*కారేపల్లి నవంబర్ 12 ప్రభాతవార్త*

ఇటీవల విద్యుత్ శాఖ సిబ్బంది రహదారి మార్గాన్ని పరిశీలించకుండా మార్గమధ్యంలో విద్యుత్ స్తంభం ఏర్పాటు చేయడంతో స్థానిక ప్రజలకు ఇబ్బందికరంగా మారిన క్రమంలో విద్యుత్ స్తంభాన్ని తొలగించి పక్కకు మార్చాలని విద్యుత్ శాఖ ను కోరుతున్న వైనమిది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి సింగరేణి మండలం మాదారం గ్రామంలో మూడవ వార్డు యందు మైనింగ్ కి వెళ్లె ప్రధాన రహదారి మార్గం ప్రక్కన రహదారి గలదు .రహదారి మార్గం ఇరుకుగా ఉండడంతో గతంలో విద్యుత్ స్తంభం ఏర్పాటు చేయవద్దని స్థానిక కుటుంబాలు నిరాకరించిన విద్యుత్ శాఖ సిబ్బంది విద్యుత్ స్తంభం ఏర్పాటు చేసి వెళ్లిపోయారు. కాగా డి ఎం ఎఫ్ టి నిధుల కింద సిసి రహదారి మార్గం ఐదు లక్షల వ్యయంతో మంజూర కావడంతో సంబంధిత కాంట్రాక్టర్ సీసీ రహదారి నిర్మాణం గత డిసెంబర్లో పూర్తి చేశారు .రోడ్డు వెడల్పు తక్కువగా ఉండటంతో ప్రస్తుతం రహదారి మార్గం మధ్యలో రెండు విద్యుత్ స్తంభాలు ఉన్నాయి. వాటిని ప్రక్కకు మార్చాలని గతంలో విద్యుత్ శాఖ ఏఈ నీ సంప్రదించిన ఎలాంటి చర్యలు తీసుకోలేదు .ఇటీవల ఈ మార్గంలో తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ రహదారి మార్గంలో ఏదైనా పెద్ద ప్రమాదాలు జరిగితే విద్యుత్ శాఖ సిబ్బంది బాధ్యత వహించాల్సి ఉంటుంది .ఇప్పటికైనా విద్యుత్ శాఖ తక్షణమే రహదారి మార్గంలో ఉన్న రెండు స్తంభాలను తొలగించి పక్కకు మార్చాల్సిందిగా స్థానికులు కోరుతున్నారు సంప్రదించగా స్తంభం మార్చడానికి డిడి చెల్లించాలని తెలుపడం విశ్వయం కలిగిస్తుంది గ్రామపంచాయతీకి వచ్చే ఆదాయమే అంతంత మాత్రం కావడంతో డిడి చెల్లించే పరిస్థితిలో గ్రామపంచాయతీ లేదు వాస్తవానికి విద్యుత్ శాఖ సీసీ ఏర్పాటు చేయకముందే విద్యుత్ స్తంభాన్ని తొలగిస్తే ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉంటుంది ఈ విషయమై విద్యుత్ అధికారులు జోక్యం చేసుకొని సీసీ రహదారి వెయ్యక ముందే స్తంభాన్ని పక్కకు మార్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది

# వైరాలో హోరాహోరీగా ఆటల పోటీలు

*వైరా, నవంబర్12,ప్రభాతవార్త:*

తెలంగాణ వైరా సాంఘిక సంక్షేమ బాలికల గురుకులంలో పదోజోనల్ స్థాయి జోనల్ స్పోర్ట్స్ మీట్ పోటీలు హోరాహోరీగా జరిగాయి. రెండో రోజు జరిగిన జోనల్ స్పోర్ట్స్ మీట్ 2024 రెండో రోజు అథ్లెటిక్స్ పోటీ విజేతలు వీరే అండర్ 14 విభాగంలో షాట్‌పుట్‌లో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు వి . కీర్తి ( నేలకొండపల్లి ), టి.ఉమారాణి(అడవిమల్లెల), పి.సిపుర(ఇల్లందు), లాంగ్‌జంప్ ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు వరుసగా జి.మంజుని(కల్లూరు), వి.వైష్ణవి(ఇల్లందు), జి.శ్రీహర్షిని(ఇల్లందు), అండర్ 17 విభాగంలో షాట్‌పుట్‌లో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ఎం.నిహర్షిత(భద్రాచలం), లాంగ్‌జంప్ ప్రథమ,



ద్వితీయ, తృతీయ బహుమతులు వరుసగా సిహెచ్.వినీల(ఇల్లందు), కె.స్రవంతి(భద్రాచలం), డి.సాగరిక(టేకులపల్లి), అండర్ 19 విభాగంలో షాట్‌పుట్‌లో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు వరుసగా టి.అన్విత(కల్లూరు), పి.నేహా(పాల్వంచ), వి.పవిత్ర(కూసుమంచి) లాంగ్‌జంప్‌లో ఎన్.సరిత(ఇల్లందు), ఎస్.గ్లోరి(టేకులపల్లి), డి.పూజశ్రీ(ముల్కలపల్లి) విద్యార్థులు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో



నిలిచారు. అండర్ 17 విభాగంలో 3000 మీటర్ల పరుగు పందెం ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు వరుసగా టి . వనజ ( ఇల్లందు ), అశ్విలసాంబశ్రీ(ములకలపల్లి), కె.స్రవంతి(భద్రాచలం), అండర్ 19 విభాగంలో 3000 మీటర్ల పరుగు పందెం ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు వరుసగా ఎన్. బి.నావన (ములకలపల్లి), జి.పూజితశ్రీ(అంబేద్కర్ కాలేజ్, ఖమ్మం), పి.సంధ్య(ఎర్రుపాలెం), వీరికి ముఖ్య అతిధిగా విచ్చేసిన సీనియర్ ప్రిన్సిపాల్స్ బహుమతులు ప్రధానం చేశారు.

# భవిష్యత్తు కమ్యూనిస్టులదే...పోరాటాలకు సిద్ధంగా ఉండండి

*వైరా, నవంబర్12,ప్రభాతవార్త:*

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాల వలన పేదరికం పెరుగుతుందని, మోడీ ప్రభుత్వ హయాంలో దేశంలోని సంపద కొద్దిమంది చేతుల్లోనే కేంద్రీకృతం అవుతుందని అన్నారు. మానవాభివృద్ధి సూచీలో భారతదేశం స్థానం నానాటికి పడిపోతుందని, భవిష్యత్తు కాలం కమ్యూనిస్టులదేనని, పోరాటాలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం సిపిఎం వైరా పట్టణ 15వ మహాసభను స్థానిక



కామిశెట్టి కళ్యాణ మండపం నందు బందెల పాల్ నగర్, చిత్తారు నాగమ్మ ప్రాంగణంలో చింతనిప్పు చలపతిరావు, బొంతు సమత, గుడిమెట్ల మోహన్‌రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక బోడేపూడి వెంకటేశ్వరరావు భవనం వద్ద నుంచి కామిశెట్టి కళ్యాణ మండపం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. పార్టీ సీనియర్ నాయకులు కొత్తా



సీతారామయ్య జెండా ఆవిష్కరణ చేశారు. అమరవీరులకు పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ప్రారంభ ఉపన్యాసం చేసూనత అమెరికా ప్రయోజనం కోసం చైనఅ వ్యతిరేక వైఖరిని మోడీ ప్రభుత్వం అనుసరిస్తుందని అన్నారు. మోడీ చెబుతున్నట్లుగా అభివృద్ధి రేటు బాగా ఉంటే మానవాభివృద్ధి ఎందుకు జరగట్లేదని ప్రశ్నించారు. మోడీకి ముందు ఆకలి సూచీలో ప్రపంచంలోనే 127 దేశాల్లో 55 స్థానాల్లో ఉన్న దేశం ఇప్పుడు 105వ స్థానానికి ఎందుకు పడిపోయిందని ప్రశ్నించారు. భారతదేశంలో సంపదతో పాటు పేదరికం కూడా పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సంపదనంతా ప్రధాని నరేంద్రమోడీ కొద్దిమంది చేతుల్లో పెడుతున్నారని చెప్పారు. సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు మాచర్ల భారతి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మినహా మరే పథకం సక్రమంగా అమలు కావడం లేదని చెప్పారు. అనంతరం 16మంది కమిటీ సభ్యులతో వైరా పట్టణ కమిటీని ఎన్నుకున్నారు. వైరా పట్టణ కార్యదర్శిగా చింతనిప్పు చలపతిరావు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మాదినేని రమేష్, మెరుగు సత్యనారాయణ, తాళ్ళపల్లి కృష్ణ, పారుపల్లి ఝాన్సి, కొండబోయిన నాగేశ్వరరావు, వైరా రూరల్, కొణిజర్ల, కారేపల్లి మండలాల కార్యదర్శులు తోట నాగేశ్వరరావు, చెరుకుమల్లి కుటుంబరావు, కె.నరేంద్ర, సీనియర్ నాయకులు



పారుపల్లి చంద్రశేఖర్‌బాబు, మల్లెంపాటి వీరభద్రరావు, మాజీ వైరా పట్టణ కార్యదర్శులు బోడేపూడి వీరభద్రం, వడ్లమూడి వెంకటరావు, మచ్చా మణి, మల్లెంపాటి రామారావు, బోడపట్ల రవీంద్ర, కురుగుంట్ల శ్రీనివాసరావు, మందడపు రామారావు, వాసిరెడ్డి విద్యాసాగర్, కొంగర సుధాకర్, పైడిపల్లి సాంబశివరావు, మైకెల్ తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం ఢీకొని మహిళకు తీవ్ర గాయాలు

*తల్లాడ, నవంబర్ 12, ప్రభాతవార్త*

స్థానిక యూనియన్ బ్యాంక్‌కు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తల్లాడకు చెందిన ఓ మహిళకు తీవ్ర గాయాలు అయ్యాయి. తల్లాడకు చెందిన తడికమళ్ళ కృష్ణవేణి రోడ్డుపై వెళుతుండగా కల్లూరు నుండి ఖమ్మం



వైపు వెళుతున్న ద్విచక్ర వాహనం ఢీకొని తీవ్రగాయాలు కాగా కృష్ణవేణిని చికిత్స నిమిత్తం 108లో ఖమ్మం తరలించారు.





కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## ఎట్టకేలకు పబ్లిక్ టాయిలెట్స్ కు మోక్షం

*కారేపల్లి నవంబర్ 12 ప్రభాతవార్త*



మండల కేంద్రమైన కారేపల్లి బస్టాండ్ సెంటర్ సమీపంలో వైజాగ్ స్టీల్ ప్లాంట్ అనుబంధ సంస్థ డోలమైట్ మైన్ సిఎస్ఆర్ నిధులనుండి నిర్మాణం పూర్తి చేసుకున్న పబ్లిక్ టాయిలెట్స్ ఎట్టి కేలకు వైరా ఎమ్మెల్యే చే బుధవారం ప్రారంభానికి నోచుకోనున్నాయి.ఇటీవల కారేపల్లి పర్యటనకు విచ్చేసిన వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయకు పబ్లిక్ టాయిలెట్స్ ప్రారంభ విషయమై పలువురు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో మండల అధికారులతో ఎమ్మెల్యే ఫోన్లో మాట్లాడి ప్రజలకు అందుబాటులో ప్రజా మరుగుదొడ్లు ఉండాలని ఆదేశించారు .ఈ క్రమంలో పైప్ లైన్లు వేసి నీటి సౌకర్యం గ్రామపంచాయతీ కల్పించారు కాగా మంగళవారం మైన్స్ అధికారులు చిట్టి రాజు ఎంపీడీవో జి సురేందర్ ఎం పి ఓ రవీంద్ర ప్రసాద్ పరిశీలించి ప్రారంభ ఏర్పాట్లు చేశారు .అయితే టాయిలెట్స్ నిర్వహణ పర్యవేక్షణ ప్రధాన సమస్యగా మారనుంది.మండల కేంద్రానికి వచ్చే ప్రజావసరాలు నిమిత్తం టాయిలెట్ నిర్మాణం అవసరమని అప్పటి ఎంపీడీవో చంద్రశేఖర్ మాజీ సింగరేణి సర్పంచ్ ఏ స్రవంతి చొరవతో డోలమైట్ మైన్ అధికారులతో సంప్రదించి పబ్లిక్ టాయిలెట్స్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు అయితే 15 నెలల క్రితమే సుమారు 6 లక్షలకు పైగా నిధులతో నిర్మాణం పూర్తయిన కొన్ని స్వల్ప పనులు పూర్తికావకపోవడంతో పాటు ఆ సమయంలో ఎన్నికల కోడ్ కూడా అమలులో ఉన్నందున ప్రారంభానికి నోచుకోలేదు ప్రధానంగా టాయిలెట్స్ చుట్టూ కాంపౌండ్ వాల్ ఏర్పాటుతోపాటు ముందు భాగం రేకుల షెడ్డు నిర్మాణం జరిగితే ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఉంటాయి.

## యువత అప్రమత్తంగా ఉండాలి :ఎస్సై



*కారేపల్లి, నవంబర్ 12 ప్రభాతవార్త*

సమాజానికి మాదకద్రవ్యాల వినియోగం ప్రమాదకరంగా మారిందని యువత మాదకద్రవ్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కారేపల్లి ఎస్సై రాజారాం అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ సందర్భంగా మంగళవారం కారేపల్లి లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉందని తెలిసి తెలియని వయసులో సరదాగా ప్రారంభమైన మాదకద్రవ్యాల వినియోగం చివరకు జీవితాలను నాశనం చేసేవరకు తీసుకెళుతుందన్నారు. స్నేహ పూర్వకంగా మొదలైన మాదక ద్రవ్యాల వ్యసనం అనేది కుటుంబానికి, సమాజానికి ప్రమాదకరంగా మారుతుంది అన్నారు. నేడు అనేక నేరాలకు పాల్పడుతున్న సంఘటనలు మాదకద్రవ్యాలు అధికంగా వినియోగించడం వల్ల జరుగుతుందన్నారు. తల్లిదండ్రుల ఆశయాల కనుగొణంగా నడుచుకుంటూ గురువులు చెప్పే అంశాలను స్వీకరిస్తూ విద్యార్థులకు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు పెరుగుతున్న సాంకేతిక ఆధునిక సమాజంలో సాంకేతికతను వినియోగించుకొని విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు ప్రధానంగా యువకులు నేటి సమాజంలో ఉన్నత స్థానంలో ఉన్న వ్యక్తుల వ్యక్తిగత జీవితాలు వారు సమాజానికి చేసిన సేవలు పరిగణలోకి తీసుకొని తమ భవిష్యత్తు ప్రణాళికను ఏర్పాటు చేసుకోవాలన్నారు. మాదకద్రవ్యాలు, వాటి పట్ల కలిగే పర్యవసనాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సుధారాణి, తమ్మిశెట్టి శ్రీనివాస్, కొండపల్లి శేషు ప్రసాద్, అధ్యాపక అధ్యాపకేతర బృందం తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతు లకు సౌకర్యాలు కల్పించాలి

సత్తుపల్లి నవంబర్ 12 ప్రభాతవా ర్త

కాంగ్రెస్ ప్రభుత్వం ఎ న్నికల వాగ్దానం లో రైతులకు వరి ధాన్యం కింటాకు 500 బోనస్ లు ఇస్తామని వాగ్దానం చేశారని కానీ ఆచరణలో మాత్రం అమలు కావటం లేదని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం సత్తుపల్లి మండలం కాకరపల్లి సొసైటీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం కొనుగోలు సరిగా లేకపోవడంతో రైతుల ప్రవేట్ వ్యాపారస్తులకు అయిన కాడికి తగనముకుంటున్నారు రైతుల పండించిన పంట క్వింటాకు 2000 రూపాయలు రావడం లేదు. రైతుల ఒత్తిడి మేరకు ఎట్టకేలకు ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను తెరవడం



జరిగిందని యాడ్ లో కనీసం రైతులకు మౌలిక సౌకర్యాలు కల్పించడం లేదని వర్షం వస్తే ధాన్యంపై కప్పడానికి టార్ప్ లీన్ ఇవ్వటం లేదని రైతుల ప్రైవేటుగా తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఉన్నదని వారు అన్నారు యార్డులో పనిచేస్తున్న హమాలీల చార్జీలు కూడా రైతుల దగ్గర వసూలు చేస్తున్నారని, తేమ పేరుతో సరిగా ధాన్యం కొనుగోలు చేయడం లేదని తారం పేరుతో చక్వింటాకు 2కేజీ లు ధాన్యం తీస్తున్నారని, ఈ ప్రయాసలన్నీ పడలేక ప్రభుత్వంపై నమ్మకం లేక ప్రవేట్ వ్యాపారస్తులను ఆశ్రయిస్తున్నారని హమాలీ కార్మికులు కు బయట రేట్ల కంటే తక్కువగా చెల్లిస్తున్నారని వారు అన్నారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లో రైతు ధాన్యాన్ని ఎలాంటి కొర్రీలు లేకుండా కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ధాన్యం కప్పటానికి పట్టాలు ప్రభుత్వం ఇవ్వాలని, యాడ్ లో పనిచేస్తున్న హమాలీల కూలీనీ రైతుల దగ్గర నుండి కాకుండా ప్రభుత్వమే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు అమర్లపూడి శరత్, కాకర్ల పల్లి గ్రామ కమిటీ నాయకులు బొజ్జ వెంకటేశ్వర్లు, కృష్ణ, ప్రగతిశీ ల హమాలీ కార్మిక సంఘం నాయకులు వాసం శ్రీనివాస్, బట్ట వెంకన్న, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు

# జనరల్ మేనేజర్ కార్యాలయం నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలి

సత్తుపల్లి నవంబర్ 12 ప్రభాత వా ర్త

సత్తుపల్లిలో జనరల్ మేనేజర్ కార్యాలయం నిర్మాణాలను త్వరగా పూర్తిచేసి కార్మికులకు ఉద్యోగులకు అందుబాటు లోకి తేవాలని కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆదేశాల మేరకు సింగరేణి సంస్థ జనరల్ మేనేజర్ కార్యాలయం భవన నిర్మాణాలను స్థానిక ఐఎన్టీయూసీ నాయకులు మంగళవారం పరిశీలించారుసుమారు మూడు సంవత్సరాల క్రితం భూమి పూజ చేసి శంకుస్థాపన చేయడం జరిగింది. అయినప్పటికీ ఇప్పటివరకు కూడా పూర్తి కావడం లేదని యూనియన్ ప్రతినిధులు ఆరోపిస్తున్నారు సత్తుపల్లిలో జి.ఎం కార్యాలయం ప్రారంభించడం వల్ల ఉద్యోగుల అనేక సమస్యలు పరిష్కారం అవుతాయని తెలియజేశారు. ఉద్యోగులు ప్రతి చిన్న సమస్యకు సుమారు 80 కిలోమీటర్లు కొత్తగూడెం వెళ్ళవలసి వస్తుందని తెలియజేశారు. సత్తుపల్లి నుండి సింగరేణి సంస్థ నిర్దేశించినటువంటి బొగ్గు ఉత్పత్తి లక్ష్యంలో సుమారు 14 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా జరుగుతుందని వారన్నారు అయినప్పటికీ ఉద్యోగుల సంక్షేమం , మౌలిక సదుపాయాల లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని



తెలియజేశారు. సుమారు మూడు సంవత్సరాల క్రితం సత్తుపల్లిలో పి.వి.ఎన్ కాలనీ ఉద్యోగులు నివసించుటకు యాజమాన్యం నిర్మించడం జరిగింది. ఇప్పటివరకు కూడా మౌలిక సదుపాయా లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని వారన్నారు కాలనీలో కమ్యూనిటీ హాల్ , పార్క్ , ఓపెన్ జిమ్ , సెంట్రల్ లైటింగ్ , సెక్యూరిటీ చెక్ పోస్ట్ , స్విమ్మింగ్ పూల్ , సీ.ఆర్.క్లబ్ , వాకింగ్ ట్రాక్ లాంటి ఎలాంటి సదుపాయాలు కూడా లేక ఉద్యోగుల అనేక ఇబ్బందులు పడుతున్నారని అని తెలియజేశారు. సత్తుపల్లిని ఏరియాగా గుర్తించి జిఎం కార్యాలయం ప్రారంభించడం వల్ల ఇలాంటి ఎన్నో సమస్యలు సాధ్యమైనంత తొందరగా పరిష్కరించబడ తాయని కార్మిక వర్గం పేర్కొంటున్నారుజిఎం కార్యాలయం ప్రారంభించడం వల్ల సత్తుపల్లిలో సుమారు 3000 మంది ఉద్యోగులకు అనేక సమస్యలు పరిష్కారం జరుగుతాయని , కాలనీ మౌలిక సదుపాయాలు సమకూర్తాయని తెలియజేశారు. సింగరేణి సంస్థ మరియు అనుబంధంగా ఉండే ఓబీ రిమూవల్ కంపెనీలో పని చేసే ఉద్యోగులు , భూ నిర్వాసితుల ఆరోగ్య సమస్యల పరిష్కారానికి అన్ని వసతులతో కూడిన ఏరియా హాస్పిటల్ నిర్మించబడుతున్నారు. అదేవిధంగా జి.ఎం కార్యాలయం ఏర్పడడం వల్ల సింగరేణి ప్రభావిత భూనిర్వాసిత నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కలుగుతాయని తెలియజే శారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సింగరేణి సంస్థకు ఉత్పత్తి మరియు రవాణాలో తలమాణికంగా ఉన్నటువంటి సత్తుపల్లిని ఏరియాగా గుర్తించి జి.ఎం కార్యాల యం ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమం లో బ్రాంచ్ నాయకులు బట్టి విక్రమార్క , తీగల క్రాంతికుమార్ , సీనియర్ నాయకులు చెన్నకేశవరావు , ఫిట్ సెక్రటరీలు రామారావు , బాలాజీ , నాగేశ్వరరావు , నాయకులు రఘువీర్ , సందీప్ , రఫీ దావూద్ , రమేష్ , నజీర్ , శ్రీనాథ్ , అఫ్రోజ్ , ఉపేందర్ , సతీష్ రెడ్డి , గుడిపల్లి శ్రీకాంత్ , మహేష్ ఇతర ముఖ్యనాయకులు , ఉద్యోగులు పాల్గొన్నారు...

# ప్రభుత్వ వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే

సత్తుపల్లి నవంబర్ 12 ప్రభాత వా ర్త

సత్తుపల్లి ప్రభుత్వ వైద్యశాలను ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానందులు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు ప్రతిరోజు 100కు పైగా రోగులు నిత్యం వస్తుంటారు, వివిధ రకాల వ్యాధులతో వచ్చే రోగుల పట్ల వైద్య సిబ్బంది మర్యాదగా పలకరిస్తూ రిసీవ్ చేసుకోవాల్సింది పోయి సిబ్బంది రోగురు పట్ల దురుసుగా వ్యవహరిస్తుంటారని ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి దృష్టికి రోగులు తీసుకువచ్చారు. హాస్పటల్లో రోగుల కు ఆహార పదార్థాలు సకాలంలో అందించాల్సిన కాంట్రాక్టర్ ఎమ్మెల్యే దంపతులు హాస్పిటల్లో ఆకస్మిక తనిఖీ చేసినరోజుమధ్యాహ్నం ఒంటిగంట పది నిమిషాలు దాకా కాంట్రాక్టర్ రోగులకు ఆహారం తేకపోవటాన్ని ఎమ్మెల్యే దంపతు లు కాంట్రాక్టర్ అశ్రద్ధ పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు ప్రతిరోజు రోగులకు హాస్పటల్లో ఉదయం టిఫిన్ ఇడ్లీ ఉప్మా కిచిడి రెండు పూటలా కోడిగుడ్డు చొప్పున కాంట్రాక్టర్ అందించాల్సి ఉంది సకాలంలో కాంట్రాక్టర్ రోగులకు ఇదే తరహాలో అశ్రద్ధ చేస్తూ రోగులను ఇబ్బంది పెడుతున్నారని రోగులు ఎమ్మెల్యే



దృష్టికి తీసుకొచ్చారు అదే విధంగా ఆసుపత్రిలో అతి తక్కువ వేతనంతో విధులు నిర్వహిస్తున్న శానిటేషన్ వర్కర్లకు గత నాలుగు నెలల నుంచి ఇవ్వాల్సిన జీతాలు కాం ట్రాక్టర్ ఇవ్వట్లేదని శానిటేషన్ వర్కర్లు ఎమ్మెల్యే దంపతుల దృష్టికి తీసుకొచ్చారు. వచ్చే రోగులను మర్యాదగా పలకరిస్తూ వారికి పరీక్షలు నిర్వహించి కావలసిన మందులను ఇచ్చి వారిని సంతృప్తి పరచాలని సిబ్బందికి ఎమ్మెల్యే దంపతులు సూచించారు, ఆస్పత్రి మొత్తం గదులన్నీ శుభ్రంగా ఉండే విధంగా చూడాలని , సకాలంలో రోగులకు ఆహారం అందించాలని ,శానిటేషన్ వర్కర్లకు సకాలంలో జీతాలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆస్పటల్ సూపర్డెంట్ వెంకటేశ్వర్లను ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి దయానంద సూచించడం జరిగింది తాము మరలా హాస్పిటల్ కి వచ్చే సరికి ఏమి సమస్యలు లేకుండా చూడాలని హాస్పటల్ సూపర్డెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లుకు ఎమ్మెల్యే దంపతులు సూచించడం జరిగింది హాస్పటల్లో విధులు నిర్వహించే సెక్యూరిటీ సిబ్బంది తప్పనిసరిగా డ్రెస్ కోడ్ వేసుకొని విధులు నిర్వహించాలని వారికి ఎమ్మెల్యే డాక్టర్ రాఘమయ్ దయానంద సూచించారు అలాగే ఆరోగ్య మిత్ర సిబ్బంది సక్రమంగా విధులకు హాజరు కాక ప్రతిరోజు గైరాహారవుతున్నారని హాజరు కాకపోయినప్పటికీ వారు వచ్చినట్టుగా ఇతరులు ఫోర్జరీ సంతకాలు రిజిస్టర్ లో పెడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి రావడంతో ఈ విషయమై ఎమ్మెల్యే సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు ఎలాంటి ఆరోపణలు మరల రాకుండా చూసుకోవాలని లేని పక్షంలో అట్టి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాకమయి దయానంద్ హెచ్చరించారు అనంతరం హాస్పిటల్ లో నిర్వహించే వివిధ రకాల రికార్డ్లను సూపర్డెంట్ వెంకటేశ్వర్లు ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాఘమయ్ దయానందుకు చూపించ గ ఎమ్మెల్యే సంతృప్తి రక్తం చేశారు ఆమె వెంట సొసైటీ ఉపాధ్యక్షుడు గాదె చెన్నారావు కాంగ్రెస్ నాయకులుమొరిశెట్టి సాంబశివరావు కమల్ పాషా ఐ శ్రీనివాసరావు చిన్న భుట్టో తదితరులు హాజరైన వారిలో ఉన్నారు




## సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బాగం నీరజ





కల్లూరు, నవంబర్ 11, ప్రభాతవార్త

మండల పరిధిలోని పుల్లయ్య బంజర్ రోడ్డులో గల శివాలయంలో కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటి మహిళా ఛైర్మన్ బాగం నీరజా చౌదరి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ప్రాంగణంలో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె పరిశీలించారు. అనంతరం ఆమె రైతులతో కాసేపు మాట్లాడారు. రైతులు కాటా వేయడంలో గాని, ధాన్యం కొనుగోళ్ళు ముమ్మరంగా జరుగుతున్నట్లు రైతులు వివరించారు. తుఫాన్ కారణంగా పట్టాలు కూడా అందుబాటులో ఉన్నాయని, మీకు ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా నేను అందుబాటులో ఉంటానని రైతులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సురేష్ శర్మ స్వామి, ఏపిఎం వెంకట రామారావు, బుక్ కీపర్ పెద్దబోయిన రామలక్ష్మి, వాసిని భద్రమ్మ, నున్నా రజని, బుర్రి లక్ష్మి, రంగు నాగమణి, జక్కు కృష్ణయ్య స్వామి, దుగ్గిదేవర శ్రీనివాసరావు, రాష్ట్ర ఎస్టీ సెల్ నాయకులు భూక్యా శివకుమార్ నాయక్, మట్టా రామకృష్ణ, ఎన్ఎస్‌యు ఐ. మురళి, మాడిశెట్టి శ్రీనివాసరావు, వాసిని నారాయణరావు, దామాల సురేష్, రైతులు పాల్గొన్నారు.

## రామచంద్రాపురంలో నిరుపేదలకు దుప్పట్లు పంపిణి



తల్లాడ, నవంబర్ 12, ప్రభాతవార్త

మండల పరిధిలోని రామచంద్రాపురం గ్రామంలో బహుజన సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సమితి అధ్యక్షులు మోదుగు బాలకృష్ణ మాట్లాడుతూ రానున్న క్రిస్మస్, నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగల నేపథ్యంలో చీరల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేస్తామని, తన స్వంత ఖర్చులతో పేదలకు సేవా కార్యక్రమాలు చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైరా మార్కెట్ కమిటీ మాజీ వైస్ ఛైర్మన్ లచ్చిరెడ్డి, సేవా సమితి సభ్యులు బోనాసి శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు రేగళ్ళ రామారావు, పలువురు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులను సన్మానించడం అదృష్టంగా భావిస్తున్నా...

తల్లాడ, నవంబర్ 12, ప్రభాతవార్త



ఉద్యమకారులను సన్మానించడం అదృష్టంగా భావిస్తున్నానని హ్యూమన్ రైట్స్ తెలుగు రాష్ట్రాల ఇంఛార్జి చిన్న ఏసు అన్నారు. మండల కేంద్రమైన తల్లాడలో నూతనంగా నిర్మించబడిన అంబేద్కర్ భవనంలో తెలంగాణ ఉద్యమకారులను హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను పట్టించుకుని వారి డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీత మోదుగు ఆశీర్వాదం, బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు తేళ్ళపుట్ట నారాయణ, పద్మ, మండల అధ్యక్షులు మేడి బసవయ్య, గొల్లమందల పద్మ, నారపోగు ప్రసాద్, ఎక్కిరాల బాబూరావు, తేళ్ళపుట్ట ఆదాం, మేడి యాకోబు, అద్దంకి సురేష్, అద్దంకి ప్రసాద్, గొడ్ల నరసింహారావు, శ్రీనివాసరావు, తెలంగాణ ఉద్యమకారులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

# మిల్లర్లతో కుమ్మక్కైన కాంగ్రెస్ ప్రభుత్వం

*కూసుమంచి, నవంబర్ 12 (ప్రభాతవార్త) :*

వడ్ల కొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం మిల్లర్లతో కుమ్మక్కై రైతులను అరిగోస పెడుతుందని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి అన్నారు. బీజేపీ నాయకులతో కలిసి మంగళవారం ఆయన కూసుమంచి మండలంలోని పాలేరు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కాటాలు అయినతరువాత కూడా రోజుల తరబడి కళ్లాల్లోనే ఉంచడం దారుణమన్నారు. ఈ సందర్భంగా రైతులు తమ ధాన్యం కాంటా పూర్తయినా ట్రక్ షీట్ ఇవ్వడం లేదని శ్రీధర్‌రెడ్డి దృష్టికి తీసుకు వచ్చారు. ఈ విషయమై ఆయన ఐకేపీ అధికారులను ఆయన నిలదీశారు. ఐకేపీ సిబ్బంది మేము ట్రక్ షీట్ మిల్లర్లకు ఇస్తున్నామని రైతులకు ఇవ్వడంలేదని చెప్పగా ఆయన ఆగ్రహం



వ్యక్తం చేశారు. రాష్ట్రం అంతా ఇదే పరిస్థితి నెలకొందని, కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం వడ్లకు రూ.2320 మద్దతుధర ఇచ్చి,గోనెసంచులు, స్తుతినిపోస, ట్రాన్స్‌పోర్టు కొనుగోలు కేంద్రం ఏజెన్సీకి కమిషన్ ఇస్తున్నప్పటికీ ఈ రాష్ట్రంలో పాలన దున్నపోతుమీద వానకురిసినట్లు ఉందని, సాక్షాత్తు మంత్రి నేతృత్వం వహిస్తున్న నియోజకవర్గంలోనే ఇలా ఉంటే ఎలా అని నిలదీశారు. ట్రక్ షీట్ ఇవ్వకపోవడంపట్ల మంత్రి శ్రీనివాసరెడ్డి సమాధానం చెప్పాలని కోరారు. రైతులకు అన్యాయం చేసే చర్యలకు ఉపక్రమిస్తే బీజేపీ ఆధ్వర్యంలో ఉద్యమబాట పడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నున్న రవికుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తక్కళ్లపల్లి నరేందర్‌రావు, బీజేపీ పాలేరు అసెంబ్లీ కన్వీనర్ మేక సంతోష్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి నకిరికంటి వీరభద్రం, హట్యా నాయక్, బీజేపీ మండల అధ్యక్షుడు బజ్జూరి మల్లారెడ్డి, పాగర్తి సుధాకర్, బొడ్డుపల్లి ప్రసాద్,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గడ్డం వెంకటేశ్వర్లు, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు సుదర్శన్, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు రవిరాథోడ్, దాసరి వెంకటేశ్వర్లు, పొన్నం ఉపేందర్‌నాయుడు, నలమాస శ్రీనివాస్, వీ నరేష్, మట్టి రాములు, గుండా ఉపేందర్‌రెడ్డి, చెరుకుపల్లి వెంకటేశ్, దారిమల్ల ఉపేందర్, లంకపెల్లి సాగర్, కోరుట్ల వీరన్న, రైతులు పాల్గొన్నారు.

# విద్యార్ధులలో దాగి ఉన్న ప్రతిభను వెలుగులోకి తేవాలి

**- ఎంఇవో బి.చలపతిరావు వెల్లడి**

*నేలకొండపల్లి, నవంబర్ 12 ప్రభాతవార్త:*

విద్యార్ధులలో దాగి ఉన్న ప్రతిభను వెలుగులోకి తీసుకు రావాల్సి బాధ్యత ఉపాధ్యాయులదేనని నేలకొండపల్లి మండల విద్యాశాఖ అధికారి బి.చలపతిరావు వెల్లడించారు. ప్రతివార ం పాఠశాలల నందు విద్యార్ధులకు వివిద అంశాలలో పోటీలను నిర్వహించాలని ఆయన చెప్పారు. మంగళవారం నేలకొండపల్లి లోని వాసవి భవన్ నందు భక్తరామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం విజయవంతంగా నిర్వహించారు. విద్యార్ధులకు పాటలు, డాన్స్, డిబేట్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన



విద్యార్ధులకు బహుమతులను అందచేసారు. విద్యార్ధులు ప్రదర్శించిన పాటలు, డాన్స్‌లు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో భక్తరామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు పొన్నగాని శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి తెలగోర్ల చినలింగస్వామి, కోశాధికారి దండా రవీంద్రబాబు, సభ్యులు పాలడుగు పూర్ణచంద్రప్రసాదు, నెల్లూరి వీరబాబు, వెల్లంపల్లి



శ్రీనివాసరావు, వల్లంచెట్ల భాస్కరరావు, యలమద్ది లెనిన్, మచ్చా రఘుపతిరావు, ఏటుకూరి వెంకటరామారావు, కేవి చారి, పచ్చ తిరపతయ్య, చిట్ల భాస్కరరెడ్డి, దేవరశెట్టి లక్ష్మణరావు, భవనాసి దుర్గారావు, మచ్చ రేణుక, మానుకొండ రామారావు, కట్టెకోల కృష్ణ, ఖాసీంసాహెబ్, వివిద పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్ధులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ప్రారంభమైన ఒంగోలు జాతి ఎద్దుల బలప్రదర్శన పోటీలు

*నేలకొండపల్లి, నవంబర్ 12 ప్రభాతవార్త:*

కార్తీక పౌర్ణమి పర్వదినోత్సవంను పురస్కరించుకుని ఈ నెల 12వ తేదీ నుంచి 15వ తేదీ వరకు రెండు తెలుగు రాష్ట్రాల స్దాయిలో జరుగనున్న ఒంగోలు జాతి ఎద్దుల బలప్రదర్శన పోటీలు మంగళవారం రాజేశ్వరపురం గ్రామం నందు అట్టహాసంగా ప్రారంభమైనాయి. స్దానిక పాలేరు శాసనసభ్యుడు, రాష్ట్రరెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ ఒంగోలు జాతి ఎద్దుల బలప్రదర్శన పోటీలకు ముఖ్యఅతిధిగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ తుంబూరి దయాకర్‌రెడ్డి హాజరై లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా తుంబూరి దయాకర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏడాది లాగానే ఈ సంవత్సరం కూడా రాజేశ్వరపురం గ్రామం నందు ఒంగోలు జాతి ఎద్దుల బలప్రదర్శన పోటీలను నిర్వాహకులు నిర్వహిస్తుండటం అభినందనీయమని అన్నారు. కార్తీక పౌర్ణమి



అంటేనే రాజేశ్వరపురం ఎద్దుల బలప్రదర్శన పోటీలు అనే విధంగా ప్రజలకు ఎల్లప్పుడు గుర్తుంటాయని ఆయన చెప్పారు. ఎద్దుల బలప్రదర్శన పోటీలు, ఇతర సాంస్కృతిక క్రీడా పోటీలు ప్రతి ఒక్కరిలో మానసిక ఉల్లాసాన్ని కల్గిస్తాయని ఆయన చెప్పారు. ఈ ఎద్దుల బలప్రదర్శన పోటీలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని గుంటూరు, పల్నాడు, ఎన్‌టిఆర్ కృష్ణా జిల్లాలకు చెందిన నాలుగు జతల ఒంగోలు ఎడ్లతో పాటు తెలంగాణ రాష్ట్రం లోని సూర్యాపేట జిల్లా మటంపల్లికి చెందిన ఒక జత ఒంగోలు జాతి ఎద్దులు బలప్రదర్శన పోటీలలో పాల్గొన్నాయి. ఈ ఎద్దుల బలప్రదర్శన పోటీలను తిలకించేందుకు అధిక సంఖ్యలో ప్రజలు తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, ఏఎంసి మాజీ చైర్మన్‌లు శాఖమూరి రమేష్, యెనికె జానకిరామయ్య, కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, మండల కాంగ్రెస్ నాయకులు కొడాలి గోవిందరావు, చెరువు స్వర్ణ, కొర్లకుంట నాగేశ్వరరావు, ఈ ఎద్దుల పోటీల నిర్వాహకులు రాజేశ్వరపురం పిఏసిఎస్ అధ్యక్షుడు తన్నీరు కృష్ణమూర్తి, దండా సత్యనారాయణ, ఎర్రబోయిన నర్సయ్య, దండా ప్రవీణ్‌కుమార్, పుసులూరి వెంకయ్య, రాసాల కనకయ్య, జటంగి వెంకన్న, చంద్రమ్మ, దండా రంగయ్య, వడ్లమూడి ఏసు, ఇస్లావత్ బాలాజీ, పోలంపల్లి ఉపేందర్, రెడ్డిబోయిన నవీన్, ఆకుల రామారావు, సుధీర్, పిటి రాధాకృష్ణ, కూసుమంచి సిఐ సంజీవ్, నేలకొండపల్లి ఎస్సైపి.సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఆర్కేపురంలో రామనామ ఏకాహం

*కామేపల్లి, నవంబర్ 12, ప్రభాతవార్త :*

కామేపల్లి మండలం రామకృష్ణాపురం ఆభయాంజనేయస్వామి వారి దేవాలయంలో కార్తీకమాసాన్ని పురస్కరించుకుని అవధూతేంద్ర భక్త మండలి కన్వీనర్ గొట్టుపర్తి శివాజి బృందంచే బుధవారం రామనామ ఏకాహంను నిర్వహిస్తున్నట్లు భక్త మండలి కన్వీనర్ భైరోజు శ్రీనివాస్ చారి మంగళవారం తెలిపారు. అదే విధ:గా కార్తీక ఫౌర్ణమిని పురస్కరించుకుని ఈ నెల 15న సాయంత్రం 6గంటలకు సహస్రదీపాలంకరణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆయూ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఆయూ కార్యక్రమాలను పురస్కరించుకొని దేవాలయాన్ని ఇప్పటికే ముస్తాబు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమాల విజయవంతానికై ఏర్పాట్లును కూడా పూర్తి చేసినట్టు వెల్లడించారు.

## కొనసాగుతున్న ఇంటింటి సర్వే..

*కూసుమంచి, నవంబర్ 12 (ప్రభాతవార్త) :*

మండల వ్యాప్తంగా ముమ్మరంగా సమగ్ర కుటుంబ సర్వే జరుగుతున్నట్లు ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు మండలవ్యాప్తంగా 20836 గృహాలకు గాను 4763 ఇండ్లు సర్వే చేయడం జరిగిందని తెలిపారు. మంగళవారం 1386 ఇండ్లు సర్వే చేసినట్లు తెలిపారు. ఎన్యూమరేటర్లు తప్పులు దొర్లకుండా వివరాలు నమోదు చేయాలని సూచించారు. ప్రజలుకూడా సిబ్బందికి సహకరించి తమ వివరాలు తెలియజేయాలని కోరారు.

## పంట అవశేషాలు కాల్చొద్దు : ఏవో

*కూసుమంచి, నవంబర్ 12 (ప్రభాతవార్త) :*



రైతులు పంటల అవశేషాలు కాల్చవద్దని ఏవో రామడుగు వాణి అన్నారు. మంగళవారం కూసుమంచి మండలం మల్లాయిగూడెంలో రైతులు వరిపంట అవశేషాలు తగులబెట్టిన క్షేత్రాలను ఆమె రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరికోతలు పూర్తవగానే మిగిలిన అవశేషాలను తగలబెట్టవద్దని సూచించారు. అందువల్ల భూమిలో ఉన్న ఉపయోగకరమైన సూక్ష్మజీవులు చనిపోవడమే కాక సేంద్రియ కర్బనం కూడా దెబ్బతింటుందని తెలపారు. అవశేషాలు తగులబెట్టడం వల్ల వాతావరణం కాలుష్యం పెరగడంతో పాటు భూమి భౌతిక స్థితికూడా నాశనం అవుతుంన్నారు. ఒక ఎకరం వరిపంట అవశేషాలు కలియదున్నడం వల్ల నేలలో 36.8శాతం కార్బన్, నత్రజని1శాతం, భాస్వరం 0.06శాతం భూమిలో కలుస్తుందన్నారు. అదే తగులబెట్టడం ద్వారా ఒక ఎకరంలో 920నుంచి 1380 సేంద్రీయ కర్బనం 25.3 7.5 కేజీల నత్రజని, 1.5 2.25కేజీల భాస్వరం, 62.5నుంచి 93.75కేజీల పొటాష్ గాలిలో కలుస్తుందని తెలిపారు. కావున రైతులు పంట అవశేషాలు తగలబెట్టకుండా భూమిలో కలియదున్నాలని కోరారు.

## ప్రదాన రహదారిలో సత్వరమే మరమ్మత్తు పనులు నిర్వహించాలి...





*కామేపల్లి, నవంబర్ 12, ప్రభాతవార్త :*

కామేపల్లి మండలం ముచ్చర్ల నుండి ఏన్కూరు వెళ్ళే ప్రధాన రహదారి గుంతలతో ప్రమాద భరితంగా ఉంది. సుమారు 3కిలోమీటర్ల పొడవునా ఇదే పరిస్దితి నెలకొంది. గుంతలతో ప్రధాన రహాదాంరి నిండి ఉండి ప్రమాద భరితంగా ఉన్న విషయాన్ని పలుమార్లు జిల్లా కలెక్టర్ దృష్టికి కూడా తీసుకెళ్ళడం జరిగిందని బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు జాలే శ్రీను యాదవ్ మంగళవారం తెలిపారు. ఇప్పటికైనా ఈ విషయాన్ని సంబంధిత అధికారులు, పాలకులు పరిశీలించి తక్షణమే ఆ రోడ్డుకు మరమ్మత్తు పనులు నిర్వహించాలని డిమాండ్ చేశారు. లేని ఎడల ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ రహదారి మీద ప్రయాణించేటువంటి సుమారు 30,40 గ్రామ పంచాయితీల ప్రజలు, ప్రయాణీకులు, రైతులు నిండు ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకొని ప్రయాణించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.

# మద్దతు ధర చెల్లింపులో మోసం చేస్తే కఠిన చర్యలు

**మోసం చేసినట్టు తేలితే ప్రైవేటు వ్యాపారుల లైసెన్స్ రద్దు చేస్తాం**

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ హెచ్చరిక**

**ఖమ్మం వ్యవసాయ మార్కెట్ యార్డును ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్**



ఖమ్మం,ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:-

రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తప్పవని, పత్తి పంటకు మద్దతు ధర కంటే తక్కువ చెల్లించే చర్యలను సహించేది లేదని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఖమ్మం వ్యవసాయ మార్కెట్ యార్డును ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా పత్తిని రైతుల వద్ద నుండి మద్దతు ధర కంటే తక్కువగా చెల్లించి కొనుగోలు చేసినట్లు తెలిసి సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయ మార్కెట్ యార్డులో పత్తి పంటకు లభిస్తున్న ధర మొదలగు వివరాలను కలెక్టర్ రైతుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూమార్కెట్ లో పత్తి పంట తేమ శాతం పరిశీలించకుండా కొనుగోలు చేయరాదని ఇది నిబంధనలకు విరుద్ధమని తెలిపారు. పత్తి పంట తేమ శాతం పరిశీలించి 12 శాతం వరకు ఉంటే మద్దతు ధర చెల్లించాలని తెలిపారు. తేమ శాతం పరిశీలించకుండా రైతుల వద్ద నుంచి తక్కువ ధరకు పత్తి పంట కొనుగోలు చేయడం దారుణమని దీనిని అరికట్టేందుకు మార్కెటింగ్ శాఖ అప్రమత్తంగా ఉండాలని మద్దతు ధర కంటే తక్కువకు పంట కొనుగోలు చేసేందుకు వీలులేదని కలెక్టర్ స్పష్టం చేశారు. నిబంధనలను పరిశీలించకుండా రైతులను మోసం చేస్తూ కొనుగోలు చేయడాన్ని కలెక్టర్ తీవ్రంగా తప్పుపట్టారు. రైతులకు మద్దతు ధరపై అవగాహన కల్పించాలని ఒక రెండు రోజులు ఆరబెట్టుకొని వస్తే మద్దతు ధర లభిస్తుందని తెలిపాలని లేదా పంట ఇప్పుడే అమ్మాలంటే నిబంధనల ప్రకారం ధర చెల్లించాలని, ఇష్టానుసారం తేమ శాతం పరిశీలించకుండా కొనుగోలు చేయడానికి వీలు లేదని కలెక్టర్ వ్యాపారులను హెచ్చరించారు. మార్కెట్ యార్డులో ప్రైవేట్ వ్యాపారులు కొనుగోలు చేసే ప్రతి పంట ప్రక్రియను మార్కెటింగ్ అధికారులు నిరంతరం పరిశీలించాలని, రైతులకు మద్దతు ధర లభించేలా చూడాలని, తేమ శాతం దానికి అనుగుణంగా ఉండే ధర వివరాలను రైతులకు తెలియజేయాలని కలెక్టర్ మార్కెటింగ్ అధికారులకు ఆదేశించారు. రైతులను మోసం చేస్తూ తక్కువ ధరకు పంట కొనుగోలు చేసిన ప్రైవేట్ వ్యాపారులకు నోటీసులు జారీ చేయాలని తేమ శాతం ప్రకారం రైతులకు ధర చెల్లించని పక్షంలో లైసెన్స్ రద్దు చేయాలని కలెక్టర్ మార్కెటింగ్ అధికారిని ఆదేశించారు. మార్కెట్ యార్డులో అవసరమైతే అదనంగా పది మంది సిబ్బందిని తేమ శాతం పరిశీలనకు విధులలో చేర్చుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ ఆకస్మిక తనిఖీలో జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీం, మార్కెట్ అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.**

పినపాక ప్రభాతవార్త



రాష్ట్ర వ్యాప్తంగా రైతులు పండించిన ధాన్యంను ప్రభుత్వమే మద్దతు ధరతో పాటు సన్న వరి ధాన్యానికి 500 బోనస్ ఇస్తూ స్థానిక ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలో మంగళవారం పర్యటించిన ఆయన భూపాలపట్నం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం అయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో తాము పండించిన వరి ధాన్యాన్ని అమ్ముకొని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతన్నలకు వరి ధాన్యం పండించిన రైతులకు మద్దతు ధరను ప్రకటిస్తూ క్వింటాకు 500 రూపాయల బోనస్ ప్రకటించిన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమన్నారు. గిట్టుబాటు ధర వచ్చేలా రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకోవాలన్నారు. ఏ గ్రేడ్ తేమశాతం వచ్చేలా చూసుకొవాలని సూచించారు. రైతులు దళారులను మమ్మీ మోసపోకుండా నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలన్నారు. క్వింటాలుకు ఏ గ్రేడ్ ధాన్యం రూ. 2320, సాధారణ ధాన్యం రూ. 2300 రేటును నిర్ణయించిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం, జిల్లా ఎడిషన్ వ్యవసాయ అధికారి తాతారావు, తహసీల్దార్ నరేష్, ఎంపీడీఓ రామకృష్ణ, ఎంపీవో వెంకటేశ్వర్లు, ఐకేపీ ఏపీవో జ్యోతి, సొసైటీ అధికారులు, ఐకేపీ అధికారులు, కాంగ్రెస్ నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారి

బూర్గంపహాడ్ ,నవంబర్ 12,ప్రభాతవార్త:



బూర్గం పహాడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్మీడియట్, విద్యా శాఖ అధికారి మంగళవారం కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం తరగతి గదులకు వెళ్లి. విద్యార్థుతో, మాట్లాడిన, తర్వాత. సమావేశం ఏర్పాటు చేసి, పలు అంశాలు యందు, సలహాలు సూచనలు, తెలిపారు. ఈ సందర్భముగా విద్యార్థులను ఉద్దేశించి వారి భవిష్యత్తుకు సంబందించిన, విద్య ప్రణాళికలను విద్యా అవసరాలు, విలువలను గురించి తెలియజేశారు. ప్రగతికి మార్కులు, సిలబస్, ఎంసెట్ తరగతుల నిర్వహణ గురించి అధ్యాపకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అధ్యాపకులను ఉద్దేశించి విద్యార్థులకు బోధించే విధానం, వెనుక బడిన విద్యార్థులకు , బోధన విధానం గురించి సలహాలు సూచనలు చేశారు. ప్రతి అధ్యాపకులు గడువులోగ సిలబస్ పూర్తి చేసి, మంచి పరీక్షా ఫలితాలను సాధించాలని ఆకాంక్షించారు. వచ్చే విద్యా సంవత్సరం అడ్మిషన్ సంఖ్య ను పెంచాలని, విద్యార్థులు యొక్క హాజరు శాతం పెంచాలని తెలిపారు, విద్యార్థులు చెడు మార్గాలకు దూరంగా ఉండాలని, పరీక్షలు దగ్గర పడుతున్నందున విద్యార్థులంతా చదువు మీద దృష్టి పెట్టాలని విద్యార్థులకు తెలిపారు. ఎం ఎల్ టి విద్యార్థులు, ఓజేటి వెళ్లి న వైద్యశాలను సందర్శించి విద్యార్థులు చేస్తున్న బ్లడ్ టెస్ట్ ను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు .కళాశాల లోని అధ్యాపకుల యొక్క రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసినారు. కళాశాల ప్రిన్సిపల్ చీన్యా మాట్లాడుతూ పరీక్షలకు ఇంకా నాలుగు నాలుగు నెలల సమయం ఉన్నందున, ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా కళాశాల కు, హాజరు కావాలని కష్టపడి చదివితేమంచి ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు నాగేశ్వర రావు, వి వి ఎస్ ఎన్ మూర్తి. కొండా ముకుంవీద సాహితి, జరీనా భాను, నరేష్, శివ, రేష్మ లక్ష్మిదీపిక, రమేష్, దివ్య, నాన్ టీచింగ్ స్టాఫ్ విద్యార్థులు పాల్గొన్నారు

## ఇంటింటి కుటుంబ సర్వేను పగడ్బందీగా నిర్వహించాలి

**-ఏ ఒక్కరూ కూడా మిస్ కావద్దు**

**-ఏమైనా ఇబ్బందులు ఉంటే తెలియజేయండి**

**-కుటుంబసర్వేను పరిశీలించిన ఐటిడిఏ పీవో బీ.రాహుల్**



భద్రాచలం, ప్రభాతవార్త :

ఏ ఒక్కరు కూడా మిస్ కాకుండా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పగడ్బందీగా నిర్వహించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ సర్వే ఎన్యూమరేటర్లను ఆదేశించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభమైన నేపథ్యంలో మంగళవారం భద్రాచలంలోని గొల్ల బజార్‌లో పర్యటించి సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేను పర్యవేక్షించి వివరాల సేకరణలో ఏమైనా ఇబ్బందులు కలుగుతున్నాయా అని ఎన్యూమరేటార్లను అడిగి తెలుసుకుని ఇబ్బందులు ఉంటే సూపర్వైజర్లకు, ప్రత్యేక అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా పిఓ మాట్లాడుతూ సర్వేలో భాగంగా ఈ నెల 6 నుంచి 8వ తేదీ వరకు ఇంటింటికి స్టిక్కరింగ్ వేయడం జరిగిందని శనివారం నుండి ప్రభుత్వం నిర్దేశించిన ఫారం లో సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ కుల వివరాలను ప్రతి కుటుంబం నుంచి సేకరించి నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. సర్వే ఎన్యుమరేటర్లు ఎలాంటి పొరపాట్లు చేయకుండా జాగ్రత్తగా వివరాలను పొందుపరచాలని అన్నారు. దాదాపు 57కు పైగా అంశాలలో వివరాలను నమోదు చేయవలసి ఉన్నందున కుటుంబ సభ్యులను ప్రతి అంశం గురించి క్షుణ్ణంగా అడిగి తెలుసుకుని పొందుపరచాలని అన్నారు. అన్ని స్థాయిల స్పెషల్ ఆఫీసర్లు క్షేత్రస్థాయిలో తిరుగుతూ సర్వేలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. నమోదు చేసిన వివరాలను గోప్యంగా ఉంచాలన్నారు. నమోదు చేసిన వివరాలను ప్రతి ఎన్యుమరేటర్ వారికి కేటాయించిన కేంద్రాలలో డేటా ఎంట్రీ సిబ్బంది ద్వారా ఎటువంటి పొరపాటు లేకుండా ఆన్లైన్లో నిర్దిష్ట సమయంలో నమోదు చేయించాలన్నారు. ఈ సర్వే వలన ప్రభుత్వ పథకాలను మరింత సమర్థవంతంగా రూపొందించడానికి అవకాశం మెరుగవుద్ది కాబట్టి ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డు, రేషన్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం తదితర వివరాలను తమ వద్ద ఉంచుకొని సర్వే కోసం వచ్చే ఎన్యూమరేటర్లకు అందించి వివరాలను నమోదు చేయించుకోవాలనీ ప్రజలకు సూచించారు. అనంతరం రాజుపేట లోని జిపిఎస్ పాఠశాలను సందర్శించి పాఠశాల నిర్వహణ సక్రమంగా ఉండాలని, పిల్లలందరూ పాఠశాలకు వచ్చేలా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు. పిల్లల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా పిల్లలకు గుణకారాలు, బాగాహారాలు చిన్న చిన్న లెక్కలు తప్పనిసరిగా వచ్చే విధంగా ఉపాధ్యాయులు నేర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈవో శ్రీనివాస్, రెవెన్యూకు సంబంధించిన సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ కి ఘన స్వాగతం పలికిన తహసీల్దార్

బూర్గం పహాడ్ ,నవంబర్ 12,ప్రభాతవార్త:

జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను సారపాక ఐటీసీ గెస్ట్ హౌస్ వద్ద మంగళవారం తాసిల్దార్ ఘనంగా స్వాగతం పలికారు. ఆయనకి పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు డిప్యూటీ తాసిల్దార్ రామ్ నరేష్ సిబ్బంది తదితరులు ఉన్నారు

